
ANDHRA SACHIT
VARA PATRIKA
దమ్మైన జీవితం



"నూతి వద్ద"

చిత్రకారుడు : కల్యాణప్రసాదశర్మ.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 30

6-4-60
బుధవారం

శార్వరి చైత్ర శుద్ధ దశమి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి
మదరాసు-1.

విషయానుక్రమణిక

ఉత్తరాలు

'తెన్నేటి వెలుగులు'

ఆచార్య రంగా గారిని గురించి "తెలుగు వెలుగులు" శీర్షికలో వ్రాసి ఆ శీర్షికనే ఉరికంబానికి ఎక్కించారు. అంతటితో ఆగక తెన్నేటి వారినిగుఱించి క్రితంవారం ప్రచురించి ఆ శీర్షికను ఉరితీసివేసినారు.

పార్టీ మనుగులో ఉండే వారికన్నాలు కూడా మనుగులోకి ఉంటనగా మీ ఉద్దేశ్యం!

ఎ. సుబ్బారావు
సికింద్రాబాదు.

* * *

శ్రీ తెన్నేటి విశ్వనాథం గార్ని గూర్చి వ్రాసిన "తెలుగువెలుగు" అను శీర్షిక ప్రమాణజనము కంటె అసమంజసముగ ఎక్కువ నిరాశ కలిగించింది. చదువుతున్న ప్రతి వాక్యంలో వెలుగుకంటె చీకటి ఎక్కువగా కనిపిస్తూ వుంది. ప్రతి మనిషిలో మంచి, చెడ్డ రెండూ వుంటాయి. ఇక్కడ మంచి అనువిషయం మృగ్యమైంది.

స్వామి, బొబ్బిలి.

* * *

శ్రీ విశ్వనాథంగార్ని గూర్చి వ్రాసినది ఏమీ బాగాలేదు. వారిపై ఏదో ద్వేషమున్నట్లు వ్రాసినట్లుంది. ఆంధ్రుడయిన వాడెవడూ వారిని గూర్చి అట్లా తలంచరు.

వి. సత్యనారాయణ
అనంతపురం.

* * *

శ్రీ తెన్నేటివార్ని గురించి చాలా వ్యంగ్యంగా వివరించారు. పైగా వారిని పూర్తిగా అహంకార పూరితమనిగాను, లేని సత్య జ్ఞానం ఉన్నట్లుగాను, అందుకే వారు ప్రజలకు దూరమైనట్లు చిత్రించారు. ఇలాంటి పాఠకులమర్య "తెలుగు వెలుగులు" శీర్షిక క్రింద రాసినా టను మరవ్వకం కాని నకటమాత్రం నిజం. శ్రీ విశ్వనాథం యొక్కు రాజకీయాలలోకి వచ్చినా సరే, ప్రజలు వారికి జేజేలు పట్టిస్వాగతం చెబుతారు. అది ప్రజాభిప్రాయం. ఆంధ్రకేసరి ప్రకాశం తెలు గారి సరియైన వారసుడు శ్రీ విశ్వనాథం.

యం. యస్. రామమూర్తి
దొర్నకల్లు.

ఎ. సి. సుబ్బారెడ్డిగారిని తెన్నేటి విశ్వనాథంగారిని "తెలుగు వెలుగులు" శీర్షికలో ప్రవేశపెడుటకన్నా చిత్రించారనుటలో అతిశయోక్తి లేదు. ప్రత్యేకముగా ఎ.సి. గారిని చిత్రించుటలో రచయిత తన ప్రత్యేక రచనా నైపుణ్యమును వినియోగించారు.

ఎం. నరసింహులు నాయుడు
మద్రిపాడు.

* * *

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో "తెలుగు వెలుగులు" అన్న శీర్షికతో ప్రతివారం ఆంధ్ర మహాపురుషుల జీవిత చరిత్రను పాఠకుల కందజేయుచున్నందుకు ధన్యవాదాలు. ఈ శీర్షికను మరికొంచెం విపులంగా, కనీసం రెండు పేజీలలోనైనా ప్రచురిస్తే మరీ ఉప

(62-వ పేజీ చూడండి)

రాజధాని కబుర్లు
ప్రవీణ్

దోమాయణంలో మత్కుణకాండ....

దోమ బాధ పడలేక నారాయణుడు నాగుబాము నొకదానిని పక్కేసుకున్నాడు; ముక్కంటి మహారణరంగం నుండి 'వీరశైలానం' వేరాడు పరమశివుడు. హరిశ్చంద్రుడు శ్మశానందగ్గరకు పోయి గుడిసె కట్టుకున్నాడు. రాముడు అరణ్యానికి పోయి, అడీపాలక, సముద్రానికి సేతువు కట్టి అద్దరి చేరుకున్నాడు.—

[illegible] దోమ [illegible] దోమని [illegible] అదొరకం రాదు: అదొరకం [illegible] రెండూ [illegible] గొప్పగానం [illegible] గొప్పగానంలా, [illegible] ఇవంతా ఎందుకు! [illegible] అంతకయ్యాకె [illegible] దోమల సంగీతం [illegible] రామాయణం [illegible] ప్రఖ్యాతులు. [illegible] అప్పుల్లో [illegible] పాండవులు, అక్కడ దోమ [illegible] అజ్ఞాతవాసానికి పూనుకున్నారు —

రాజధానిలో నల్లుల, దోమల బాధలకు [illegible] ఈ విధంగా [illegible] [illegible] అన్నీ [illegible] సినిమా హాళ్ళలోను, [illegible] తప్ప, [illegible] నల్లుల్ని [illegible] దోమలు ముఖ్యంగా [illegible] ఇప్పుడు రాజధాని అంతటా [illegible] అందుకని అక్కడ [illegible] అంటున్నారు జనం.

శాసనసభ సమావేశాల్లో కూడా ఈ నల్లుల ప్రశ్న [illegible] ఇప్పుడు. శాసన సభ్యుల వసతిగృహాల్లో ఈ నల్లి [illegible] [illegible] శాసనసభ్యులు కూడా [illegible] [illegible] ఎగి నల్లి [illegible] [illegible] అంటూ [illegible] ఉన్నారు. [illegible] శాసనసభ్యుల వసతిగృహాల [illegible] ఒక చిన్న [illegible] ఉంటుంది. [illegible] అందుకని [illegible] ఎంతలో [illegible] కూడా [illegible]

ఒక శాసన సభ్యురాలు ఇటీవల సభాపతికి మనవి చేసుకున్నారు.

ఈ నల్లుల [illegible] [illegible] విముంటున్నారట! [illegible] [illegible] నల్లుల్ని [illegible] శాస్త్రం ప్రకారం కూడా! సభ్యులే [illegible] నుంచి నల్లుల్ని [illegible] పిల్లల్ని [illegible] అని.

[illegible] నాటికి [illegible] [illegible] అర్థికమంత్రి వచ్చే సమావేశం నాటికి ఇవన్నీ [illegible] ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రకటించారు. ఇక ఈ కల్లలు— '[illegible], [illegible] [illegible] ప్రతినిధుల [illegible]."

* * *

దోమాయణంలో పివిజి వేట

ఈ వారం, క్రిందటి వారం వెండి పాన్ను చేత పట్టుకొని, మలేరియా దోమలరెక్కలు విరక్కొట్టడానికి బయలుదేరారు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు. గణపతియూధంబు దోమ [illegible] వచ్చింది.

[illegible] శ్రీ పి.వి.జి. రాజు దోమలకు [illegible] తలపెట్టారు. [illegible] శాస్త్రం ప్రకారం [illegible] [illegible] ఉంటుంది. [illegible]



[illegible] నిర్మూలనకు సికిందరాబాదు కార్పొరేషన్ ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నది. గత 17వ సీతాఫలమండిలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఉపన్యసించారు.

రాజధాని కబుర్లు

రాజధానినగరంలో దోమలు ఎన్నో సంవత్సరాల నుంచి అధికసంఖ్యలో విహారం చేస్తున్నాయి. దోమల బాధ్యతలను గురించిన [illegible] సంఘం కూడా, ఆ తర్వాత ఎన్నో ప్రయత్నాలు [illegible] చేస్తూ వస్తోంది. [illegible] దోమల [illegible] — [illegible] నారాయణగూడా, [illegible] దోమలకి [illegible] కల్పించింది. [illegible] సంగీత [illegible] దోమలన్నీ [illegible] ఆసుపత్రి వ్యాపింప చేసింది.

ఈ [illegible] దోమలు [illegible] ఈ నగరానికి ఈ దోమల [illegible] తగ్గుతుంది?

శ్రీ [illegible] మంత్రి [illegible] స్వీకరించిన [illegible] కార్యక్రమంలో [illegible] ప్రారంభించారు. [illegible] కార్యక్రమం [illegible] శాసనసభ్యు [illegible] నగరంలో [illegible] ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్ర [illegible] కార్యక్రమానికి నాందిదు.

కోరమ్ కోసమ్....

శాసనసభలో సభ్యుల సంఖ్య 302. [illegible] కార్యక్రమం నిరాటంకంగా సాగిపోవచ్చు. కాని అంతమంది కూడా లేకపోవడంవల్ల శాసనసభ కార్యక్రమం కొద్దిగా ఆగిపోతూ వచ్చింది ఇటీవల.

రెండు [illegible] సభాపతి సభ్యుల్ని [illegible] కోరమ్ లేని పరిస్థితి మళ్ళీ ఏర్పడితే శాసనసభా కార్యక్రమం [illegible] వాయిదా వేసేస్తామన్నారు. [illegible] శాసనసభ [illegible] సభ్యులు [illegible] కోరం [illegible] సభాపతి [illegible] గంట [illegible] సభ్యులు [illegible] కోరం [illegible] కార్యక్రమం [illegible] శాసనసభా [illegible] సభ్యు [illegible].

గంట [illegible] వాయిదా [illegible] సభాపతి.


సభ్యులు [illegible] శాసనసభ్యులు [illegible] సభ్యుల [illegible] ఉపన్యాసాలు [illegible] సభ్యులు [illegible] సభలో [illegible].

ఈ విషయం [illegible] సభ్యుడూ ప్రతి [illegible] ప్రసంగించ [illegible] సభ్యులు [illegible] ప్రసంగించడానికి [illegible] కనబరుస్తారు.

శాసనసభ్యులు చాలమంది ఉపన్యాసాలు [illegible] చాలా [illegible] అభిప్రాయ [illegible] సభ్యులు [illegible] చాలమంది సభ్యులు [illegible] సభ్యు [illegible] అంటూనా [illegible] చాలమంది [illegible] అంతరంలో [illegible].

[illegible] ప్రసంగాల్లో [illegible] శ్రీ [illegible] ప్రసంగాలు [illegible] (తెలుగు), శ్రీ [illegible] (ఇంగ్లీషు) ప్రసంగాలు [illegible] మంత్రులలో [illegible] చేయవలసిన మంత్రి [illegible].

(64-వ పేజీ చూడండి)



ఆంధ్ర నాటకకళా పరిషత్తు 22 వ వార్షికోత్సవం(తెనాలి)లో నాటక ప్రదర్శనకు ప్రథమ బహుమతి పొందిన శ్రీ [illegible] కళానికేతన్ (విజయవాడ శాఖ) [illegible] సభ్యులు. [illegible] అనే ఆ నాటకం [illegible] ప్రసాద్, [illegible] బహుమతి పొందిన [illegible] ఈ ఫోటోలో ఉన్నారు.

న్యూఢిల్లీలేఖ

శ్రీకృష్ణ

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంపై చర్చ

అణుశక్తి అభివృద్ధికి కేటాయింపు

ఎప్పుడు చైనా ప్రధాని చౌ ఎన్ లై భారతదేశం వస్తున్నారు. ఒకసారి కాదు, రెండుసార్లు వస్తుంటారు. విదేశీ వ్యవహారాల మీద లోక్ సభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ 'భారత ప్రభుత్వం ఇంతకు [illegible] డించారు. భారతదేశంలో దలైలామాకు ఆశ్రయమివ్వటం పొరపాటులలో ఒకటి. ఆయనకు ధర్మశాలలో ఒక మకాం ఏర్పాట్లు భారత ప్రభుత్వం చేసింది. అంటే దలైలామా భారతదేశంలో ఉండదలిస్తే కేవలం మతనాయకుడుగా మాత్రమే ఉండిపోవాలన్నమాట. ఆయన్ని మరొక చాంగ్ కై షేక్ గా పరిగణించటానికి భారతదేశం నిరాకరించింది. దీనివల్ల చైనా సరిహద్దు వివాదం సరిగా పరిష్కారం అవుతుందని ఆశించవచ్చును.

* * *

ఢిల్లీలో జరిగిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం గూర్చి పార్లమెంటులో చర్చ జరిగింది. ఈ ప్రదర్శనం గూర్చిన ఖర్చు వివరాలు సభకు నివేదించటానికి ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అంగీకరించారు.

భారత కర్షక సమాజ్ కు వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావ్ దేశ్ ముఖ్ అధ్యక్షుడు. ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనం ఏర్పాటు చేసింది ఈ సమాజమే. దీనికోసం ఆహార, వ్యవసాయశాఖ సమాజ్ కు రూ. 8 లక్షలు మంజూరు చేసింది. దీని విషయమై సభ్యులు చాలా ప్రశ్నలు అడిగారు.

శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ లేవదీసిన ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ కు సమాధానంగా స్పీకరు శ్రీ అనంతశయనం అయ్యంగారి వ్యవసాయ ప్రదర్శనంవలన సమాజ్ కు ఎంత ఆదాయం వచ్చింది, ఎంత లోటు వచ్చింది అనేది తెలుసుకునే హక్కు సభ్యులకున్నదని అంటూ శ్రీ పాటిల్ కలగజేసుకున్నారు: ప్రభుత్వం ఖర్చుమీద ఏ సంస్థా లాభాలు తీయటానికి వీలు లేదు. దానికి సంబంధించిన మంత్రి ఆ విషయం పరిశీలించాలి.

ప్రభుత్వం రూ. 8 లక్షలదాకా పెట్టుబడి పెట్టినప్పటికీ, మంత్రి సమాధానాలనుబట్టి చూస్తే సమాజ్ వ్యవహారాలలో ప్రభుత్వానికేమీ పలుకుబడి లేనట్లు కనిపిస్తోందని శ్రీ బ్రజ్ రాజ్ సింగ్ అన్నారు.

దీనికి శ్రీ పాటిల్ ఇలా సమాధానమిచ్చారు: సమాజ్ అనధికార సంస్థ అయినప్పటికీ మంత్రి డా॥ దేశ్ ముఖ్ దానికి అధ్యక్షుడు. వ్యవసాయశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప కూడా సమాజ్ తో సంబంధం ఉన్నది. జమా ఖర్చుల పద్దుమీద ఒక కన్ను వేసి ఉంచేందుకు సమాజ్ పాలనా బోర్డులో కొందరు అధికారులు సభ్యులుగా ఉన్నారు. వ్యవసాయ ప్రదర్శనం ముగిసి ఒక పదిహేను రోజులే అయింది. అందుచేత ప్రభుత్వానికి పద్దు చేరటానికి మరికొంతకాలం పడుతుంది.

"జమా ఖర్చుల లెక్కలు సభవారికి నివేదించే శ్రద్ధ తీసుకుంటాము నేను."

మధుర రోడ్డులో వ్యవసాయ ప్రదర్శనం ఏర్పాటు చేసిన స్థలానికి, కట్టడాలకు అద్దెను రద్దు చేయవలసిందిగా భారత కర్షక సమాజ్ కోరిందని, ఈ కోరికను నిరాకరించామని శ్రీ పి. జి. దేవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా వర్క్స్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. కె. చందా చెప్పారు.

ప్రదర్శనంమీద సమాజ్ కు రూ. 80 లక్షలదాకా వచ్చిందట నిజమేనా అని అడగగా, డిప్యూటీ మంత్రి తనుకింకా సరియైన సమాచారం అందలేదని తెలిపారు.

వర్క్స్ మంత్రి శ్రీ కె. సి. రెడ్డి చెప్పిన దానినిబట్టి, సమాజ్ కు ఆహార, వ్యవసాయ శాఖ రూ. 8 లక్షలు ఇచ్చింది. ప్రదర్శనం జయప్రదంగానే జరిగింది. సమాజ్ ప్రభుత్వానికి ఇవ్వవలసిన అద్దె రూ. 80 లక్షలో, రూ. 25 [illegible] రద్దు చేయమని సమాజ్ అడిగిందికాని ప్రభుత్వం ఒప్పుకోలేదు. ప్రదర్శనం విజయవంతమైనది కనుక డబ్బంతా ఇచ్చివేయవలసినదని కూడా ప్రభుత్వం అడిగింది. సమాజ్ కెంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చయింది సరిగ్గా ప్రభుత్వానికి తెలియదు. ఈ వివరాలు వచ్చిన తరువాత, ఆర్థికశాఖతో కూడా సంప్రదించి సమాజ్ అద్దె రద్దు చేయడమో మానటమో అనేది నిర్ణయం తీసుకుంటుంది ప్రభుత్వం.

ప్రదర్శనానికి 21 084 మంది వ్యవసాయదారులు హాజరయ్యారు. బొంబాయినుంచి 8,773 మంది, ఉత్తరప్రదేశ్ నుంచి 8245 మంది, బీహారునుంచి 8189 మంది. ఆంధ్ర నుంచి 1908 మంది, మధ్యప్రదేశ్ నుంచి 1591 మంది, రాజస్థాన్ నుంచి 1145 మంది, మైసూరునుంచి 1067 మంది వచ్చారు. అండమాన్, నికోబార్ లనుంచి 51 మంది, ప్రదర్శనం జరిగిన ఢిల్లీ నుంచి 400 మంది వచ్చారు.

* * *

ప్రభుత్వోద్యోగంలో ఉన్న ఒక వ్యక్తి తనవాదం సాగించుకోటానికి ఒత్తిడిపద్ధతులు ఉపయోగించటం సమంజసమేనా అని ఇక్కడ కొందరు తర్జనభర్జన పడుతున్నారు. అణుశక్తి సంఘాధ్యక్షుడు డా॥ హెచ్. జె. భాభా మూడవ ప్రణాళికాకాలంలో అణు


"ఇంద్రజాలపు అద్దమా
అందరిలో అందగత్తె ఎవరో చెప్పు?"
"నీవు, నీవే
బిన్నీవారి
అచ్చమైన శిల్కు చీరలో కులికేవు"
జార్జెట్లు, క్రేపులు ఇంకా మెత్తని సిల్కు రకరకాల చీరలు లభిస్తాయి
బిన్నీవారి శిల్కు చీర కట్టుకుంటే ఎంత అందంగా ఉంటుందో మీకు చెప్పడానికి వేరే ఇంద్రజాలపు అద్దము అవసరంలేదు. ఇవి మీ లావణ్యాన్ని పొగడ్తను పొందించడమే గాక కాలభావానుగుణ్యంగా ఉంటాయి.
ది బెంగుళూర్ ఉలెన్, కాటన్ & శిల్కు మిల్స్ కంపెనీ లిమిటెడ్
అగ్రహారం రోడ్డు, బెంగుళూరు-2
మేనేజింగ్ ఏజంట్లు:
బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్

★ న్యూఢిల్లీ లేఖ ★

క్తి అభివృద్ధికి గాను రూ. 200 కోట్లు కేటాయించాలని తాము ప్లానింగ్ సంఘాన్ని కోరామని పార్లమెంటులోని సభ్యులతో మండలితో చెప్పుతున్నట్లు పత్రికా వార్తలవల్ల తెలుస్తోంది.

ఇటీవల భారతదేశానికి వచ్చిన సోవియట్ అణుశక్తి సంఘ ప్రతినిధులు భారతదేశంలో ఒక అణుశక్తి కేంద్రం నిర్మించటానికి తాము సహాయం చేస్తామని, అయితే ఇతర దేశాల నుంచి ఎటువంటి టెండర్లు తెప్పించకూడదని చెప్పినట్లు డా॥ భాభా తెలియజేశారట. మనదేశం వచ్చిన అమెరికన్ ప్రతినిధి వర్గం కూడా అంతకంటె చిన్న అణుశక్తి కేంద్రాన్ని తాము నిర్మించి పెడతామని, దానికి అమెరికా సహాయం చేస్తుందని చెప్పినట్లు కూడా డా॥ భాభా తెలిపారు.

ఫ్రెంచి అణుశక్తి నిపుణులు కొందరు రాబోతున్నారని కూడా డా॥ భాభా వెల్లడించారు. మార్చి అంతంలో జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ వారి అణుశక్తి శాఖ మేనేజింగ్ డైరెక్టర్ భారతదేశం వస్తున్నారని, 250 లేక 800 మెగావాట్ల అణుశక్తి కేంద్రాన్ని స్థాపించే అవకాశాలను పరిశీలిస్తారని లండన్ 'ఎకానమిస్టు' వ్రాసింది.

ఒకసారి సింహావలోకనం చేద్దాం. మూడవ ప్రణాళిక వ్యవహారాన్ని గూర్చి తుది నిర్ణయాలు చేయటానికి మార్చి ప్రారంభంనుంచి కేంద్ర మంత్రివర్గం సమావేశాలు జరుపుతోంది. మూడవ ప్రణాళికలో ప్రభుత్వ రంగంమీద ఖర్చు పెట్టటానికి రూ. 7000 కోట్లకంటె ఎక్కువ సేకరించటం కష్టమని ప్లానింగ్ సంఘం చాలా చర్చ జరిపిన తరువాత నిర్ణయించింది.

నూనె ఉత్పత్తికి రూ. 115 కోట్లు, బొగ్గుకి, ముడి ఇనుముతో సహా ఇతర ఖనిజాలకు రూ. 285 కోట్లు, మొత్తం రూ. 400 కోట్లు కేటాయిస్తున్నారు. ఉక్కు ఉత్పత్తికి రూ. 800 కోట్లతో కలిపి, పరిశ్రమలకు రూ. 900 కోట్లు కేటాయించారు. ఉక్కు, గనులు, ఇంధనాల శాఖ ఉక్కు, బొగ్గు, నూనె ఉత్పత్తికి ఇంకా ఎక్కువ కేటాయించాలని కోరింది. కాని పరిశ్రమలకు, గనులు, ఇంధన ద్రవ్యాలకు మొత్తం రూ. 1800 కోట్లు కేటాయించాము గదా అని ప్లానింగ్ సంఘం సమాధానమిచ్చింది. ఇంతకంటె ఎక్కువ కేటాయించలేమని కూడా ప్లానింగ్ సంఘం చెప్పింది. కావలిస్తే అంతకు మించకుండా విభజన సర్దుబాట్లు చేసుకుంటే చేస్తామని చెప్పింది. అప్పుడు ఆ శాఖలు ఈ విషయం కేంద్ర మంత్రివర్గానికి విన్నవించుకున్నాయి. మంత్రివర్గం ఒక ఉపసంఘాన్ని నియమించి ప్లానింగ్ సంఘానికి నచ్చచెప్పవలసిందని ఆదేశించింది.


దీన్నిబట్టి ప్రభుత్వరంగంలోని ప్రాజెక్టులకు రూ. 7000 కోట్ల గరిష్ఠ పరిమితిని కేంద్ర ప్రభుత్వం ఆమోదించినట్లు స్పష్టమవుతోంది. రెండు రోజులపాటు ఇటీవల సమావేశమైన జాతీయాభివృద్ధి మండలి కూడా దీన్ని ఆమోదించింది. అంటే ఈ గరిష్ఠ పరిమితికి కేంద్రమూ, రాష్ట్రాలు కూడా కట్టుబడి ఉన్నాయన్నమాట.

అణుశక్తి అభివృద్ధికి రూ. 200 కోట్లు కేటాయింపు సంగతి అలా ఉంచి, ఒక్క అణుశక్తి కేంద్రాన్ని స్థాపించటం విషయమై కూడా ప్లానింగ్ సంఘం ఇంతవరకూ ఏమీ నిర్ధారణ చెయ్యలేదు.


డా॥ భాభా పార్లమెంటరీ సభ్యుల మండలికి మరో మూడు విషయాలు వెల్లడించారు. ఒకటి: ఇతర దేశాలనుంచి కూడా టెండర్లు తెప్పించే పక్షంలో రష్యను తమ సహాయ ప్రతిపాదన ఉపసంహరించుకుంటారు. రెండు: అణుశక్తి కేంద్రం తాలూకు సామగ్రిని సరఫరాచేసే దేశాలు పాటించవలసిన షరతులను ఇతర దేశాలలాగా రష్యా పాటించలేదు. మూడు: రష్యనులతో ఒడంబడిక కుదుర్చుకోటానికి ఒక భారతీయ ప్రతినిధివర్గం ఈ నెలలో మాస్కో వెళ్ళబోతోంది.

విదేశీ సహాయం లభించిందనే అనుకుందాము. అణుశక్తి లాభదాయకమా, ఇతర రకాలుగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చెయ్యటం లాభదాయకమా అనేది ఇంకా లెక్క వేసి చూడవలసివుంది. అదీ గాక ఇతర దేశాలు చేసిన సహాయాన్ని తిరిగి చెల్లించవలసి వుంటుంది. ఇంకొక విషయం వుంది. అణుశక్తి కేంద్రం నిర్వహించటానికి నిత్యమూ అయ్యే ఖర్చు కోటేసు వుంటుంది. ఈ ఖర్చు భరించేది డా॥ భాభా కాదు. భారత ప్రజలు.

కీ॥ శే॥ డా॥ శాంతిస్వరూప్ భట్నాగర్ 13 జాతీయ పరిశోధనాలయాలు స్థాపించారు. వాటికి ఉదారమైన భారతీయ ప్రముఖులు విరాళాలు ఇచ్చారని అప్పట్లో అన్నారు. ఇప్పుడు వాటికి ఏడాదికి అయ్యే ఖర్చు రూ. 8 కోట్లు. ★



భద్రాచలరామాలయం:



శ్రీరామనవమి (6-4-60) యాత్రిక సమూహం

ఆంధ్రహృదయేశ్వరుడు శ్రీరాముడు

తెలుగువారి జీవితమంతా రామమయం

శ్రీరాముడు ఆంధ్రుల ఇష్టదైవం—ఇహం, పరం. జగన్నాటక రంగంలో తెలుగుజీవితం ఒక రామనాటకం! తెలుగువారికీ, శ్రీరామచంద్రుడికీగల అనుబంధ ప్రబంధం మరో రామాయణం. కాదు రామలీల.

“అయోధ్యరామయ్య అన్నయ్యనూ కు
బాలగన్నుల చీర చదివమ్మ మాకు,
రాములంటటి వాని కట్టుపడ్డాను
మా నవ్వుల కొలమ్మ మాట వినకుండా,
సీతమ్మ రామయ్య పారిగదిలో
పారిజాతపు పువ్వుల పలకరించినది.

....

....

దండమ్మ దండమ్మ దశరథ రామ
జయాతో డ మముగా వు బాతింగ్వధాను.”

ఇలాటి పాటలు పనిపాటలు చేసుకుంటూ ఇల్లాళ్ళు పాడుకుంటారు.

“దశరథుడకు పేరు తెమ్మెరా
ఒక
భరతీకుడున్నాడు తెమ్మెరా.”

ఇటువంటి తెమ్మెర పదాలు “రామన్న రామ కోయి రామభజనా” వంటి...భజనలు, కోలాటపదాలు, చందమామ పదాలు, జాజరలు, ఎలలు ఎన్నో తెలుగువారి ప్రతినోట వినవస్తాయి.

“ఎంచిచూసను లేని కూలదికి దినదిన
కొంసి కులవధూటి చూసి చెప్ప
నీకు పుట్టింట ప్రాయబడియున్న రాముని
కన్నులార చూచి తమ్ము మంచివరల.”

అని తెలుగింటి ఆంధ్రుల తోంగ్యం అన ఉగేన పాలుగ గరభా పడతిలో (క్రీ. శ్రీ శేషగిరి ప్రభాకరశాస్త్రిగారి అనువాదం). ఒక నాథ, ఆధ్యాత్మ రామాయణమంత ప్రచారం పొందిన గానకథ మరొకటి తెలుగునాట లేదు.

నాటక రంగంలోను, చలనచిత్రాలు ఇచ్చువచ్చు పాటలలోను, రామునిగూర్చిన పాటలెన్నో వెలువడ్డాయి. పోతన, త్యాగ చిత్రాలలో వెలువడిన రామకీర్తనలు మాపు రానివి. బలిజేపల్లి, సముద్రాల, దైవ గోపాలం వంటి వారు వ్రాసిన గీతాలు ఊరూర మారుమ్రోగినవి.

శ్రీరాముడు ఆంధ్రుల ఇష్టదైవం. ఇలవేల్పు. ఆయన మానవీయుడైన పూర్ణ మానవుడు కాబట్టే అందుకు కారణం. ఒకమాట, ఒక బాణం, ఒక భార్య - ఇది ఆయన ప్రతిజ్ఞ. ఆయన సత్యపరాక్రముడు. జగమంతా నాటకరంగం. అందులో తెలుగు జీవితం ఒక రామలీల.

జగన్నాటక సూత్రధారి అయిన శ్రీ మహావిష్ణువు జగత్కల్యాణార్థం రాముడై... శ్రీరాముడై... భరతఖండంలో అవతరించి, పూర్ణపురుషుడుగా జీవించి మార్గదర్శకుడైనాడని ఇతిహాసం. సర్వ సంసారసాగరం ఈదిన ఆ అవతారం సంధివారి యుగయుగాల నిరంతరం తరంతరం సంబంధిస్తూనే ఉంది.

శ్రీరామచంద్రుడు అభిమానం రామాయణగాథామృతమనీ, పతితపావనుడనీ విక్రముడనీ, ... ప్రేమమయుడనీ పురుషోత్తముడనీ తారకనామి ప్రభావి ఎరుగని ఆనాటినుండీ కీర్తిస్తూనే ఉన్నది. అలాగే కృష్ణా, గోదావరి తెలంగాణ రాయలసీమ ప్రజలు కూడా చిరకాలంగా రామభక్తులు! శ్రీరాముడు గుణములచేత ఆంధ్రుడని అభ్యాసించుకుని ఆంధ్రహృదయం అనతిదంతో స్పందిస్తుంది.

అంతేకాదు. ఆంధ్రుల ఆనంతాటి కొంత గర్వకారణం కూడా ఉంది. ప్రియావియోగ దుఃఖంతో రోగులువారి యున్న దండకారణ్య ప్రాంతాలకు వచ్చినప్పుడు ఆయనకు అనవరతం కల్పించి, ... అనేకథను ... ఆంధ్రులే! నాటికిప్పటికి మన బళ్ళారి ప్రాంతముకే విశ్వాసం చాలా ఉండకే ఉంది. దక్షిణ ... దండకారణ్యమని చెబుతారు. నాడు శ్రీరాముడు గోదావరీతీరంలో భ్రాతలక్ష్మణునితో పర్ణశాల నిర్మించి, నేటి భద్రాచల ప్రాంతంలో 'పంచవటి' అనే ఆశ్రమంలో విశ్రమించాడని

జన్మభూమి. శ్రీరాముడు ఆ విధంగా ఆంధ్ర దేశంలో విశ్రాంతి తీసుకున్నాడు. రావణ సంహారానికి ఆయన చేసిన జైత్రయాత్రలో అసలు మజిలీ ఆంధ్రదేశమే. కిష్కింధా మండలేశ్వరుడుగా సుగ్రీవుడు రామ చంద్రునివల్లనే పట్టాభిషిక్తుడయినాడు, రావణ సంహారానికి తను సేకరించిన వానరులను సంపుతానని-మాట చెల్లించుకున్నాడు. ఆ విధంగా సీతారాముల పునస్సమాగమానికి ఆంధ్రులు సంధానకర్తలైనారు. ఈ వానర సేనలో అంజనేయుడూ శ్రీరాముని సమిష్టి బంటుగా ఉండి ఆంధ్రుల కీర్తిని నిలబెట్టిన వానరియుడు. ఆంధ్రుల భక్తితత్పరతకు సంకేతం అంజనేయుడని మనం చెప్పుకోవచ్చు. శ్రీరామభక్తి పరమశివమే అంజనేయునిలో సత్యం. అది మనకు వారసత్వంగా మిగిలిపోయింది.

ఆనాటినుంచీ ఆంధ్రులకు శ్రీరామ చంద్రుడు ఇష్టదైవతమయినాడు. శ్రీరామ పాద పవిత్ర చిహ్నాలతో ఆంధ్రదేశం తరించింది. ఆయన విశ్రమించిన పంచవటీ కుటీరం భద్రాచలమై ఆంధ్రులకు పుణ్య క్షేత్రమైనది. సీతారామ పునస్సమాగమ కర్తలైనందుకు ఆంధ్రులు తరించినట్లు భావించారు. భావిస్తారు.

గీత రామాయణం

తెలుగుదేశాన మహాభక్తులెందరో ఉద్భవించి రామనామాన్ని కీర్తనంగా మనికి సంసారంగా జీవించారు. వారికి అంతరంగంలో ఆత్మారాముడు, బాహ్యంలో అనంతరాముడు. వారికి అంతా రామమయం.

గోవిందా, కృష్ణ, పినాకినీతరంగిణీత్రయం వలె త్యాగరాజు, గోపరాజు, పోతరాజు, అనే భక్తిరస తరంగిణీ త్రయం' కూడా ఆంధ్ర దేశాన్ని పండించింది. రామభక్తి సంకీర్తనా వాఙ్మయం ఆంధ్ర వాఙ్మయానికి జీవం. ఎన్నెన్నో భక్తి కవితలు, మధుర కవితలు, జానపద కవితలు కూడా రామభక్తి నిర్భరమైనవి ఆంధ్రులకు ఉన్నాయి.

రామకథామృత రసంలో సుఖ మిమున్నాదని త్యాగరాజు ఆత్మవిచారం. రాముని సన్నిధి సేవ సన్నిధి ఏది కావాలని ఆయన ప్రశ్న. 'శ్రీరామ నామామృత పానమును సోపానము' ముక్తికి బాటలంచు కోడా కైవల్యమని ఆయన హృదయం. ఒకమాట, ఒక బాణం, ఒకసతి — ఇదే శ్రీ రామావతారమని - మానవతా పరిపూర్ణమైన ఏకైక వ్యక్తియని ఆయన నిశ్చయం. శ్రీ రామ పాదమా నీ దయచాలునే అనే గంగా మృత వాహినిలో అఖండ సంతృప్తితో ఆయన జీవితం సఫలార్థ సాధకం అయింది.

తెలుగువారి పుణ్యపుత్రపు శ్రీ బమ్మెర పోతరాజు మహాభక్తుడు. ఆయన కోరిన జన్మమడు. పునరావృత్తి రహితమైన మహా కార్యమే ఆయన భాగవత మహాకావ్యం.

'పలికెడిది భాగవతమట
పలికించెడి వాడు రామభద్రుండట నే
పలికిన భవహర మగునట
పలికెద వేరొండు గాథ పలుకగ నేలా'

శ్రీరామ ప్రేరితమే భాగవతం. శ్రీ రాముడు తన స్వీయగాథాలాపన ఒనర్చు కొనడానికి పోతన్నగారు ఒక సాధనా మాత్రుడే అయినా అనిపిస్తుంది ఇక కంచెర్ల గోపరాజు 'రామదాసు'గా చిరంజీవి. ఆయన చిన్ననాటలో నే 'తారక మంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని' అని ఆనంద కీర్తన చేసినాడు. 'ఏతీరుగ నను దయచూచె దవో ఇనవంశోత్తమ రామా — నాతర మా భవ సాగరమీదను నళినదళేక్షణ రామా' అనే ఉత్కంఠ ఆయన కంఠమై ప్రౌఢ మయన్ను ఆర్ద్రతపన్ను అయింది. ఆయన పరిపాకంలో రామదాసు త్రికాల సత్యమైన అనేక సూక్తులను ఉచ్చరించాడు:

'అంతా రామమయం ఈ జగ
మంతా రామమయం.
అంతరంగమున ఆత్మారాముడ
నంత రూపుడై' ఉన్నాడని రామదాసు నాడు అనుభవం భావం కాగా కీర్తనలోకి అనువదించాడు.

"అకలంక గుణ పూర్ణుడూ, ఆర్యమునో ధుడూ సకల లోక రాజాదుడూ, మునిమనో జలజాలి సంచారుడూ" అయిన శ్రీ రామ



భద్రగిరిపై వెలసిన సీతారామ మూర్తులు



అహల్యాశాపవిమోచనము

చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ.

ఆంధ్రహృదయేశ్వరుడు శ్రీరాముడు

సంగ్రహుని బాలునిగా చేసి రామదాసు—

“బూచివాని బిలుతనంపజా—
రామశైల భద్రగిరి రామదాసు నేలు
 స్వామి
కామితార్థ ఫలములొసగి కైవల్యము
 నొసగువాడ.”

అని ఉజ్జగిస్తూ మంచలించాడు కూడా.

త్యాగరాజు

ఆంధ్రుల రామభక్తి చరిత్రలో అనేక మధురఘట్టాలున్నాయి. అందులో భక్తి రసగంగా ప్రవాహానికి త్యాగరాజు జీవిత ఘట్టం మణికర్ణిక. రామభక్తి పరవశుడై ఆ మహనీయుడు అనేక సత్యాలు దర్శించాడు. స్వప్రయోజనమయిన వాఙ్మయం వాగ్గేయరూపంలో త్యాగరాజు నోటివెంట వెలసింది. కడప మండలంలో కాకర్లగ్రామ నివాసి అయిన కాకర్ల పంచనద బ్రహ్మం అనే శిష్టాచార సంపన్నుడు దక్షిణాపథానికి తరలిపోయి తిరువాయూరు (తిరువడి) అనే గ్రామంలో స్థిరనివాసి అయినాడు. అతని పౌత్రుడై అక్కడి పంచనదీశ్వర ఆలయ ప్రాంగణంలో త్యాగరాజు వాగ్గేయాలు అనేకం రచించాడు. త్యాగరాజు భావావేశ పరవశమూర్తమే అయిన కవి కాడు. అనుభూతి విశేషాలలోని సత్యాసత్యాలు గ్రహించిన మహానుభావుడు. తాను మహనీయమని తలచిన ధర్మం ప్రకటించిన ప్రవక్త, భక్తిపారవశ్యంలో శరణాగతి, ప్రపత్తి, కరుణ, పరవశం, ఇలా నవరస భరితంగా కృతులు చెప్పిన మహావాగ్గేయకారుడు ఈయన పుణ్యాయుష్కుడై 184?లో పరమపదించాడు.

“ఏ నామమున పతితుల పేరు
కామాదుల పోరు వారు వీరు
రామాయణ బ్రహ్మమునకు పేరు
అమానవ జనతారులు దీరు”

కను: ‘తెలిసి రామచింతనతో నామము సేయవె ఓ మనసా’-అని రామనామోపాస్యులకు జ్ఞానపూర్ణచంద్రికను ప్రసాదించిన శశాంకుడు త్యాగయ్య. సుందరరాముని మోహనాకారం త్యాగయ్య దర్శించి పరవశించాడు.

“చెలువు మీరగను మారిముని
 మదమణచే జోళి
అలకల్లలాడగ గని ఆ
 రాణ్ముని రెటుపొంగెనో”

అని ఆలపించాడు.

“రామభక్తి సామ్రాజ్య మే
 మానవుల కబ్బెనో
ఆమానవుల సందర్శన
 పరమానందమే మనసా”

అని రామభక్తిలో పరాకాష్ఠ నందినాడు. కాగా—

‘సంసారులైతే నేమయా శిఖి
పింఛావతంసు డెదుట నుండగ’ అనే సూతివతిత్వం—రాజయోగం ఆయన ఉపదేశించాడు.


‘రార సీతారమణీ మనోహర
నీరజనయన ఒకముద్దీర’ అని శ్రీరాముని తేరపిలచాడు. ‘నగుమోము గనలేని నాజాలి తెలుసుకో’ అని శిరము వృద్ధుడై గద్గదకంఠంతో వేడుకున్నాడు. ‘ఏల నీదయ రాదు పరాకు జేసే వేలా!’ అని బుజ్జగించి భగవంతుని ప్రశ్నించాడు. శ్రీరామభక్తి త్యాగరాజస్వామిని నిఖిలరసానందుని చేసింది. నవరసాలు కొలచిపోసిన వాగ్గేయాలతో రామపూజ నిర్వర్తించిన త్యాగరాజు, ఆంధ్రుల రామభక్తికి అమర సంకేతం! అలాగే ఎల్లరామదాసు, రామ సరసింహదాసు, మొదలైన మహాభక్తుల రామనామ కీర్తనలు మరపురానివి.

కావ్యరామాయణం.

వాగ్గేయాలు అటుంచి ఆంధ్ర కావ్య ప్రపంచంలోకి వచ్చినా అనంత రూపుడై

(43-వ పేజీ చూడండి)

తెలుగు వెలుగులు 28



నిగూఢవాత్సల్యం, రమణీప్రియదూతిక, ఆమె నెత్తికెసరువిడెం— లేకుండా తీర్చిన తేనెవంటి తీయని కవిత్వం చెప్పిన వారు శ్రీ గుర్రం జాషువా. ఆయనపద్యాల గమనం, వేగం చూస్తే ఆయన ఇంటిపేరు స్ఫురిస్తుంది.

మాటలో, చూపులో పల్నాటి పొగరు ఘాటు. కైతలో భావుకతలో బంగారం బండతనం; ఈ వ్యతిరేకతల ఏకత్వమే శ్రీ జాషువా.

ఆయన చతుర్విధ కవిత్వాలు చెప్పి ఉండక పోవచ్చు. కాని ఆ చెప్పినఒక్కటే కవిత్వ మనిపించుకుంది. ఆయన ప్రతి కావ్యానికీ 'వాక్యం రసాత్మకం కావ్యం' అనే తాత్పర్యం సరిపోయింది

భావంలో పరిణతి, వర్ణనలో వ్యక్తిత్వం, శైలిలో సాధుత్వం, శబ్దంలో సంస్కారం, అన్నీ ఆయనకు అబ్బినాయి. ఆయన పద్యాలు కావ్యాలు కావడంవల్ల రసజ్ఞుల గుండెల్లో అవి గూడుకట్టుకున్నాయి. అందుచేత 'నవకాలపువాండ్లు మెచ్చరేదా' అనే ఉత్కంఠ కూడా ఆయనకు లేకుండా పోయింది.

ముద్దులు మూటగట్టే నుడిపాకం చవులు పొంకరిపోయే జాతీయాలు, శ్రీ జాషువాలో ఉన్నట్లు చాలా కొద్దిమందిలో ఉంటాయి.

కోడిగొంతులో రాత్రల్లా గ్రుడించి తొలి పూతను వలికివచ్చే సూర్యుడు, తెల్లవారగానే కాకులై ఎగిరే చీకట్లు ఆయన భావనా కళావికి కొండగుర్తులు.

'మంజులాలంకార మకరంద మధుర్యాంశ కవితకు నా జన్మ కల్పతరువు' అనే ధీమా, 'నను ప్రేమించు కళాప్రియుల్ పలువురున్నా రాంధ్రదేశంబునందు' అనే నమ్మకం. అంగుళమెగిన బిరుదులభారం కూడా గల 'నవయుగ కవిచక్రవర్తి'! వీటితో పాటు.

“పాడుబాఫున నలసల్ల పదములిడుచు
గదలిచను జెంచు జన్మంపు పొందవునట్లు,
విపులరస భావభరిత గంభీరగమన
మధురి చూపట్టవలయు గబ్బములనడుగు”

అనే నిశ్చితాభిప్రాయం — కలం నడపగల కౌశలం — కూడా ఉన్నాయి.

ఆయన అంతఃకరణ 'ఫిరదౌసి'. జీవుని వేదన 'గబ్బిలం' భారతస్వాతంత్ర్య మహోద్యమంపట్ల ఆయనకు గల భక్తిశ్రద్ధలకు సాక్షి 'స్వయంవరం.' దేశభక్తులమీద ఆయనకు గల గౌరవమర్యాదలకు 'నేతాజీ'—'బాపూజీ' నిదర్శనాలు. ఆయన గుండెల్లో కలకలంచిన కొలతిపాత్రలు ఖండకావ్యాలు.

'ఫిరదౌసి'లో కరుణాత్మక కోకిలస్వరం పలికే ఈ 'కవికోకిల' భవభూతి కావ్యోద్యాన రసాల శాఖాలం బెంచి — ఆ అనుభూతిని పోషించుకున్నట్లు తేటతెల్ల మౌతుంది.

తాళ్లపాక తిమ్మక్క, ముద్దు పళని, ముక్కు తిమ్మనల 'పలుకుల పందిటం జిగురు పటిన' జిలిబిలి పలుకుల వారసత్వం శ్రీ జాషువా కవిత్వం. 'ఒక్కొక్క పద్యము వినకు నొక్కొక్క మెత్తగబోట్లు వీనిలో దక్కునట్లుగా' పదిమంది కావ్యకన్యకలను కన్న కవితాదీక్షితుడు ఆయన. కన్నకన్నెలందరికీ ఎగతాళి కాకుండా తాళికట్టించ చేర్చిన కన్యాదాత!

కావ్యకుసుమపరిమళం ఆఘ్రాణించ గోరే వారికి ఇవి ఒక తోడిమగా మాత్రం ఉపకరిస్తాడు. తొడిమలోంచి కుసుమం పుట్టినా, కుసుమ సుగంధం తొడిమకు లేదని జాషువా తత్త్వం ప్రతిపాదనం అవుతుంది.

ఆయన 'కలలను పైకెత్తు దైవగీష్మ రాజా.' విడాదిపాడుకునా సాహిత్యవనంలో కావ్యగానం చేయగల' మావిడి మొర్రిగొన్న కోకిల. లోలోపల చల్లదనం, స్వాదుత్వంగల నారికేళం. కవిగా ఆయనను గూర్చి రెండు అభిప్రాయాలు ఎప్పుడూ లేవు కవిగా ఆయన జాషువా కాదు శేషువా. నవకవితా మహారాష్ట్రికి కవ్యం. ★

మధ్యప్రాచ్య రాజకీయాలు

ఒక సమీక్ష

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్ భారతదేశం దర్శిస్తున్న ఈ సందర్భంలో, అశాంతికి, అలజడికి పేరుపడిన మధ్యప్రాచ్యపు రాజకీయాలను సంగ్రహంగా సమీక్షించే ఈ చిన్న వ్యాసం పాఠకులకు ఆసక్తి కలిగించగలదని ఆశిస్తున్నాము. —సం॥

మధ్యప్రాచ్యం అనబడే ప్రదేశాన్ని నైరుతి ఆసియా అని పిలవడంతో ఈ పేరే వాడుకలోకి వచ్చింది. పాశ్చాత్య దేశాలలో మాత్రం మొదటి పేరుతోనే వ్యవహరింపబడుతూ ఉన్నది. కాని ఈ పేరుకి తగిన దేశాలు రెండు ఖండాలలో ఉన్నాయని చెప్పవచ్చు: ఆసియాలో అరబ్బు దేశాలు, ఆఫ్రికాలో ఈజిప్టు లిబియా, సూడాన్‌లు. ఇవి గాక అల్జీరియా మొదలైన దేశాలకూ వాటికీ చాలా సంబంధం ఉన్నది.

స్థూలంగా ఈ దేశాలను మూడు తరగతులుగా విభజించవచ్చు. ఇజ్రాయెల్ ఇంచుమించు ఇక్కడి వాటిలో పాశ్చాత్య దేశమని చెప్పవచ్చు. రెండవ తరగతిలో రాజరికం నడిచే దేశాలు ఉన్నవి: సౌదీ అరేబియా, ఎమెన్, మస్కట్ మొదలైనవి. ఇక మిగిలిన దేశాలే అన్నిటికన్నా ముఖ్యమైనవి. వాటిలో కొన్ని ప్రజాస్వామికాలు అనబడుతున్నా మొత్తానికి నియంతృత్వ పరిపాలనే ఉందని చెప్పాలి.


ప్రపంచంలోకెల్లా అశాంతి ఈ ప్రదేశంలోనే ఎక్కువగా ఉంటూంటానికి ముఖ్య కారణాలు (1) ఈ దేశాలలోని ప్రజల నిరుపేద పరిస్థితి (2) ఇజ్రాయెల్ సృష్టి (3) పశ్చిమ దేశాల (రష్యాతో సహా) పెత్తనం. (4) వీరిలో ఒకరిపై ఒకరికి ఉన్న ద్వేషాలు.

పెట్రోలు ఉత్పత్తి ఇక్కడ చాలా ఎక్కువ అయినప్పటికీ ఒక లెబనాన్‌లో తప్పతక్కిన దేశాలన్నిటిలో ప్రజల పరిస్థితులు చాలా హీనంగా ఉంటున్నాయి. సౌదీ అరేబియా మొదలైన దేశాలు సాంఘికంగా కూడా 10 వ శతాబ్దాన్ని దాటినట్టు కనబడదు. ఈ దేశంలో సగానికి పైగా గుడ్డితనంతో గాని, క్షయతో గాని, సిఫిలిస్‌తో గాని బాధపడ్డారు. దొంగతనం చేసినవారికి శిక్ష చేయి గాని, కన్ను గాని తీసివేయడం; ఎటికల ఎమెన్ ఇమామ్ కొందరిని స్వయంగా బజారులో తలలు నరికేవాడు!

ఈజిప్టు మొదలైన దేశాలలో ఇంత ఘోరమైన పరిస్థితులు లేకపోయినా మొత్తానికి స్థిరమైన ప్రభుత్వాలు లేవు. దేశం కోసం పాటుపడే నాయకులూ లేరు. అయితే వీరందరిని ఏకం చేసినది "అరబ్ సమితి" ఈ సమితి 1945 మార్చి 22న ఏర్పడింది. దాని సభ్యదేశాలు ఈజిప్టు జోర్డాన్, ఇరాక్, సిరియా, లెబనాన్, సౌదీ అరేబియా, ఎమెన్‌లు. లిబియా 1953 లో సూడాన్ 1956 లో సభ్యులుగా చేరాయి.

ఇజ్రాయెల్ దేశపు సృష్టి ఈ సమితికి లేని ఐకమత్యాన్ని చేకూర్చింది. అనాదిగా యూదులు జెరూసలెమును తాము ఎప్పటికైనా తిరిగిపోవాలని ప్రార్థిస్తున్నారు. 19 వ శతాబ్దపు చివరి సంవత్సరాలలో "జియోనిజమ్" అనే ఉద్యమం బయలుదేరింది. దాని స్థాపకుడు థియొడోర్ హెర్జ్‌ల్. రష్యా, మధ్యయూరప్ దేశాలలో అప్పుడు యూదులను చాలా హింసపెట్టేవారు. వారికి ఒక స్వంత దేశం పాలెస్తీన్‌లో ఏర్పరచాలని ఈ ఉద్యమంయొక్క ఆశయం. 1897 లో మొదటి సమావేశం కూడా జరిగింది. 1917 నవంబరు 2 వ తారీఖున బాల్ఫర్ డిక్లరేషన్‌తో పాలెస్తీనాలో యూదులకు ఒక దేశం గాని, రాష్ట్రం గాని ఏర్పడాలని నిర్ణయింపబడింది.


రెండవ ప్రపంచయుద్ధం ముందు హిట్లర్ ఒక్క జర్మనీలోనే ఆరవై లక్షలమంది యూదులను హత్య చేయించాడు. (పోలండులో కనీసం ముప్పై లక్షలమందిని జర్మన్లు చంపివేశారు.) దానితో యూదుల పైన సానుభూతి పెరిగింది. పాలెస్తీన్ ప్రదేశాన్ని 1948 మే 14 వ తేదీన



పటం 1. మధ్యప్రాచ్యం

గమల్ అబ్దుల్ నాసర్

ఆ కాలంలో బ్రిటిష్ వారి పాలనను చూసి సహించలేక ఒక ఈజిప్టు యువ అబ్బాయి కోపంతో కావలిగా అరిచేవాడు, "యా అజీజ్, యా అజీజ్, దహియా తఖుద్ అల్ ఇంగ్లీజ్" (ఓ దేవా! ఓ దేవా! ఇంగ్లీషువారు నాశనమై పోవాలి!) ఆ అబ్బాయి పేరు గమల్ అబ్దుల్ నాసర్. చిన్నప్పటినుంచే అతను ఈజిప్టును ఆక్రమించిన బ్రిటిష్‌వారి పాలనకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశాడు. నాసర్ 1918 సంవత్సరంలో జనవరి 15వ తారీఖున జన్మించాడు. అతని తండ్రి ఒక తపాలా ఆఫీసు గుమాస్తా. మొదట న్యాయశాస్త్రం చదువుతూ ఉండి తర్వాత సైన్యంలో చేరాడు. 1938లో ఆఫీసర్ పదవి దొరికింది. ప్రపంచయుద్ధ సమయంలో ఈజిప్టు ప్రధాని అలీమహర్ నిర్బంధించబడినప్పుడు అతనిని విడిపించడానికి ప్రయత్నించిన కుట్రలో పాల్గొన్నాడు. "ముస్లిం బ్రదర్ హుడ్"లో చేరాడు కూడా. కాని అతన్ని బాగా కదిల్చివేసిన సంఘటన 1942లో ఫరూక్‌పైన బ్రిటిష్‌వారు తీసికొన్న చర్య. ఫరూక్ ఎటువంటివాడైనప్పటికీ, ఈజిప్టు రాజు కనుక ఇది దేశానికి జరిగిన అవమానంగా నాసర్ భావించాడు. కొందరు ఆఫీసర్లతో కలిసి ఒక రహస్య సంఘాన్ని ఏర్పరచాడు. 1952 జనవరిలో జరిగిన అల్లర్ల తర్వాత జూలైలో పరిస్థితి బాగా చెడిపోవటం గుర్తించి జూలై 23న జనరల్ నగీబ్ నాయకత్వాన సైన్యం అధికారాన్ని స్వీకరించింది. కాని నాసర్ తను బాగా ఎదురుగా నిలబడకుండా నగీబ్‌ను ఉపయోగించుకున్నాడు. 1954 వరకూ వారిద్దరూ కొన్ని సంస్కరణలను అమలుపరచగలిగారు. కాని "ముస్లిం బ్రదర్ హుడ్" వారి తీవ్ర విధానాలవల్ల తిరిగి అల్లర్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంలోనే నాసర్ నగీబ్‌లు విడిపోయారు. చివరకు నగీబ్ పదవినుంచి విరమించవలసి వచ్చింది. (నగీబ్‌ను ముందు నాసర్ తీసివేయగా కొంతకాలంలో దేశంలో అలజడి బయలుదేరింది. అందుచేత నాసర్ అతన్ని మళ్ళీ అధికారంలోకి తీసుకొని తర్వాత తొలగించి వేశాడు.) ఏప్రిల్ 17వ తేదీన నాసర్ ప్రధాన మంత్రి అయ్యాడు. 1956లో ఈజిప్టు ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యాడు (ఈ ఎన్నికలో అతనికి పోటీగా ఎవరూ పోటీ చెయ్యలేదు!) చివరకు సిరియా ఈజిప్టు లు కలిసిపోయి "సంయుక్త అరబ్ రిపబ్లిక్" ఏర్పడినప్పుడు 1958 ఫిబ్రవరిలో



మళ్ళీ నాసర్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకోబడ్డాడు.

నాసర్ నిరాడంబరజీవి అని ప్రతీతి. అతనికి అయిదుగురు పిల్లలు. ముస్లిం ఆచారాలను పాటించేవాడని కూడా ప్రతీతి.

'అఖర్ సా' అనే ఈజిప్షియన్ పత్రికలో నాసర్ వ్రాసిన కొన్ని వ్యాసాలు 1953లో వెలువడ్డాయి. అందులో ఒకదానిలో ఇలా వ్రాశాడు, "ప్రతిదేశపు ప్రజలూ రెండు విప్లవాలను ఎదుర్కొంటారు. ఒకటి రాజకీయమైనది, రెండవది సాంఘికమైనది. మొదటి విప్లవంలో నియంతాధికారంనుంచిగాని తమకిష్టంలేని విదేశీయుల ఆధిపత్యంనుంచిగాని విముక్తి పొంది స్వపరిపాలనను ఏర్పరచుకుంటారు. సాంఘికమైన విప్లవంలో అన్ని వర్గాలవారికీ న్యాయాన్ని చేకూర్చడానికి ప్రయత్నిస్తారు. ఇంతకుముందు ఇతర దేశాల ప్రజలు ఈ రెండింటినీ అనుభవించారు కాని రెండింటిని ఒకేసారి ఎదుర్కొనే అవసరం లేకపోయింది. మన ప్రజాస్వామ్యం ఈ రెండింటినీ ఒకేసారి ఎదుర్కొనే అవసరం కలుగుతూ ఉంది."

ఈజిప్టుదేశం పెనుబడిపైన ఆధారపడి ఉంది. దేశంలో 96.5% భూమి కేవలం ఎడారి. ప్రత్తి తప్ప ఈజిప్టు ఇంకేది పెద్దపెట్టున ఉత్పత్తి చేయలేదు. కాబట్టి అస్వాన్ ఆనకట్ట సమాధానమని నాసర్ దృఢ నిశ్చయం. దానివల్ల 20 లక్షల ఎకరాల భూమి అదనంగా సాగుబడి అవటమే కాక జలవిద్యుచ్ఛక్తి మూలాన రెండు వందల కోట్ల రూపాయలు లాభం వస్తుందని నాసర్ అభిప్రాయం. అతని తర్వాత ఎన్ని పరిస్థితులు మొదలుపెట్టినా యింకా అస్వాన్ ఆనకట్ట ఉండి తీరాలని ఈజిప్టు ప్రజలందరూ నమ్ముతున్నారు.

సూయజ్ పై బ్రిటన్, ఫ్రాన్సు ఇజ్రాయిల్‌లు దాడిచేసినప్పుడు నాసర్ పట్ల ప్రపంచమంతా సానుభూతి ప్రకటించింది. ఈ సందర్భంలో మరొక విషయం గమనించతగినది: నాసర్, అతని అనుచరులూ కూడా మొట్టమొదట తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఈజిప్టులోని కమ్యూనిస్టు నాయకులతో సంప్రదిస్తూనే ఉండేవారు.

విదేశవిధానంలో తాను ప్రపంచ తటస్థుడనని నాసర్ చెప్పుకున్నప్పటికీ అరబ్బు దేశాల విషయంలో మాత్రం జోక్యం కలిగించుకోకుండా ఎప్పుడూ ఉండలేదు. ☆

★ మధ్యప్రాచ్య రాజకీయాలు ★


బ్రిటిష్ వారు కలిసేవారు. దానితో ఇజ్రాయిల్ దేశమనేది సృష్టింపబడింది.

ఇజ్రాయిల్ అరబ్బు దేశాల మధ్య విరోధానికి ముఖ్య కారణం ఈ కలం అరబ్బు దేశాల జాతీయ ఆధునిక సంయుక్త ప్రజాస్వామ్య ఉద్యమాలలో పడటం.

పాశ్చాత్య దేశాలకూ వీటికీ మొదటి నుంచి ఒప్పందం కుదురలేదు. ఈజిప్టులోని బ్రిటిష్ సైన్యాలు [illegible] తొలగించవలసిందిగా ఆ దేశం మొదటినుంచి కోరుతూనే ఉన్నది. [సూడాన్ సమస్య [illegible] ఈజిప్టు కోరికా ఇది, సహజంగానే, ఉండనే ఉంది.] కాని 1952 లో నజీబ్-నాజర్‌ల అధికారంలోకి వచ్చేటంతవరకూ ఏమీ జరగలేదు. చివరకు 1954 జూలైలో సూయజ్ ప్రాంతాన్ని బ్రిటిష్ సేనలు క్రమంగా వదులుకో వేట్లు ఒప్పందం కుదిరింది.

ఇది ఇట్లా ఉండగా ఇరాన్‌లో ఆంగ్లో-ఇరానియన్ ఆయిల్ కంపెనీని జాతీయం చేస్తూ మొస్సాదిక్ ప్రభుత్వం శాసనం చేసింది (1951 మార్చిలో). కొంత కాలం సంక్షోభం [illegible] అంతా ఒప్పందం కుదుర్చుకున్నారు. షా తిరిగి వచ్చారు.

ప్రచ్ఛన్న యుద్ధం యూరప్‌లో ప్రారంభమయి దిన్నగా క్రమంగా మధ్యప్రాచ్యానికి కూడా [illegible] తో ఈ ప్రాంతంలో కూడా ఒక సైనిక ఏర్పాటు అవసరం పాశ్చాత్య దేశాలకు కలిగింది. టర్కీ, పాకిస్తాన్, ఇరాక్, ఇరాన్, బ్రిటన్‌లతో 1955 లో బాగ్దాద్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. కాని ఈ దేశాలలోని ప్రభుత్వాల స్థిరమయిన [illegible] ఈ కూటమి ఏర్పాటు



పటం 2. సూయజ్ ప్రాంతం

గట్టిగా నిలుస్తుందని ఎవరూ ఊహించలేరు.

ఈ ఒప్పందంతో ఈజిప్టు [illegible] మధ్య ఉన్న స్నేహాలు మరింత అధికమయ్యాయి. బ్రిటన్ పైన కోపంతో నాజర్ సోవియట్ రష్యాతో కలిసి ఆయుధాల ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాన్ని కూడా బ్రిటన్ లొంగదీసుకుంటూ, తన సైన్యంలో ఉన్న ఇంగ్లీషు సేనాని గ్లబ్‌ను పదవిలోనుంచి తొలగించి జోర్డాన్ స్వాతంత్ర్యం ఏర్పరుచుకున్నది.

1956 జూలైలో అమెరికన్ ప్రభుత్వం ఈజిప్టుకు ఇవ్వదలచిన అప్పును ఉపసంహరించుకోవడంతో నాజర్ సూయజ్ కాలువ కంపెనీని జాతీయం చేసివేశాడు. 1968 వరకూ ఈ కంపెనీ ఈజిప్టు వశమవుతుంది. కనుక ఈ సంఘటన అవసరం కాని, దానివల్ల బ్రిటిష్ ఫ్రాన్సులకు కలిగిన ఆగ్రహం కొని [illegible]. వెంటనే బ్రిటన్ ఫ్రాన్సు ఇజ్రాయిల్ లు ఈజిప్టు పైన అకారణ దురాక్రమణ చేశాయి. కాని అమెరికా స్పష్టంగా దానిని ఖండించడంచేత ఈ దాడి మధ్యలోనే ఆగిపోయింది.

క్రమంగా ఈ ప్రాంతంలో పశ్చిమ రాజ్యాల ప్రభావం తగ్గిపోయిందనడానికి తార్కాణం ఇరాక్‌లో జరిగిన విప్లవం. కాసిం నాయకత్వం క్రింద 1958 జూలైలో అంతకు ముందున్న ప్రభుత్వం పడిపోయింది. బాగ్దాద్ ఒప్పందానికి బాగ్దాద్ లేకుండాపోయింది.

చివరగా 1958 ఫిబ్రవరిలో ఈజిప్టు సిరియాలు కలిసి "సంయుక్త అరబ్ రిపబ్లిక్" ఏర్పడింది. (లెబనాన్‌లో కమిల్ చామున్ తిరిగి ప్రెసిడెంట్‌గా పోటీచేయాలనుకోగా అక్కడ పెద్ద అలజడి బయలుదేరి అతను తన ప్రభుత్వాన్ని [illegible] వచ్చింది. చివరకు అమెరికా సహాయంతో [illegible] వెళ్ళవలసి వచ్చింది.)

ఇరాన్ ఒక్కటే ఇంకా స్థిరంగా పాశ్చాత్య దేశాలవైపు ఉన్నది. కాని తక్కిన అరబ్ దేశాల మధ్య సంబంధాలు కూడా ఏమీ బాగాలేవు. కాసిం ఇరాక్‌లో నాజర్ అనుచరులు [illegible] నిష్ఠుల నిర్మూలనకు [illegible] విరోధం బలమయిన ప్రభుత్వం లేదు. [illegible] సుస్థిరంగా లేదు. [illegible] కాని ఇక్కడ శాంతి ఏర్పడవలసి ఉంది. ★



ఇరాక్ ప్రధాని

కాసిం

అబ్దుల్ కరీం కాసిం, నాజర్ కన్నా మూడు సంవత్సరాలే పెద్ద. నాజర్ లాగే సైనికాధికారి. అంతేకాక నాజర్ వలెనే సామాన్యమైన మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. బాగ్దాదులోని రాయల్ మిలిటరీ కాలేజీలో విద్యాభ్యాసం చేసి 1934 లో పట్టభద్రుడయ్యాడు. 1950 నుంచి కూడా విప్లవం తేవడానికి ఏర్పాట్లు గట్టిగా చేయసాగాడని ప్రతీతి. చివరకు 1958 జూలైలో విప్లవం జయప్రదంగా జరిగింది. ప్రధానమంత్రి నూరి ఎస్. సయిద్‌ను, రాజును విప్లవకారులు చంపివేశారు. అప్పటినుంచి ఇప్పటివరకూ కాసిం పదవిలో ఉన్నా కాలంలోని పరిస్థితులు [illegible] లేదు. ఇటీవల అతనిని హత్యచేయటానికి ఒక ప్రయత్నం కూడా జరిగింది.

కాసిం బ్రహ్మచారి. మద్యపానం నాస్తి. సిగరెట్లు కూడా కాని అతనికి అలవాటులేవు. ప్రతిరోజూ 8-30 నుంచి మర్నాడు తెల్లవారి 4, 5 గంటలవరకూ పని చేస్తాడు.

ఇరాక్ - ఈజిప్టుల మధ్య విరోధం కాసిం అధికారంలోకి వచ్చిన తర్వాత తగ్గకపోగా మరింత ఎక్కువ కూడా అయినట్లే కనిపిస్తున్నది. నాజర్ పట్ల [illegible] ఉన్న [illegible] క్రమంగా కాసిం [illegible] చేశాడు. ★

సామాన్యుడి చావుకథ

ది సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు

నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను. నా చావుకు ఎవరూ ఏ విధంగానూ బాధ్యులు కారు. కాజాలరు.

కమలాకరరావు.

* * *

ప్రియమిత్రులు నరసింహారావుకు


ఈ ఉత్తరం నీకు చేరేటప్పటికి నీ ప్రియమిత్రుడు ఈ లోకంనుంచి వేరే లోకంలోకి ప్రయాణిస్తూంటాడు. నా మరణానికి కారణం ఎవరూ కారు. అసలు ఏమీ లేదు. ఊరికే చచ్చిపోదా మనిపించింది పిచ్చెత్తిందేమోనని అనిపించిందా? పిచ్చీ గిచ్చీ అలాంటిదేమీ లేదు.

అసలు - మనిషి ఎందుకు పుడతాడు - ఏం చేస్తాడు - ఎందుకు చస్తాడు - అని నీ వెప్పుడైనా ఆలోచించేవా? నే నాలోచించిన విధానం, ఆ తరువాత కార్యక్రమం యిది. మనిషన్నవాడు ఏడుస్తూ పుడతాడు. పుట్టి - ఏడుస్తాడు, నవ్వుతాడు, నవ్విస్తాడు - చంటిపిల్లాడుగా ఉన్నప్పుడు. తల్లిదండ్రులకీ యింట్లో ఇంకా ఉన్న ముసలీ ముతకా అందరికీ ఆనందాన్ని, కాలక్షేపాన్ని కలుగజేస్తాడు. అప్పుడప్పుడూ జబ్బూ గిబ్బూ చేస్తే కొంచెం విచారాన్ని కూడా కలిగిస్తూ ఉంటాడు; వాడికి మందూ మాకూ తేవలసినవాళ్ళకి. ఆతరువాత వాడికి అన్నప్రాశనా అది జరగడం. మరి కొన్నాళ్ళకి బడి చదువూ ప్రారంభం. అది కాకపోతే చెట్లెక్కడం చెరువుల్లో దూకడం, డిగ్రీలు తీసుకోడమో, పొలాలగట్లా కాలికి తీసుకోడమో లేకయా రెంటికీ మధ్య వేలాడడంలోనో వాడి జీవితానికి నాందీ ప్రస్తావన జరుగుతుంది. తరవాత తరవాత ఉద్యోగపర్వం దొరికేవరకూ దొరకలేదని ఏడుపు. దొరికిం తరువాత పై పెక్కనో మా కేదిరు కిరాతకుడనో పక్కవాడి కేడు అనో ఏడుపు అలా ఏడ్చి ఏడ్చి [illegible] క్రొలు కిసీ మాలకో షికార్లకో పోవడం - డబ్బు చాలదనుకుంటూనే. ఈ లోపున వాడికి పెళ్ళి గిళ్ళి అన్నీ అయిపోవడం, దేవుడిని వాడికి పెళ్ళి చేసినవాళ్ళని తిడుతూ ఏడుస్తూ సంసారం యీదుస్తూ, కాలక్షేపం చెయ్యడం, ఇళ్ళు కట్టడాలూ, పిల్లలు పుట్టడాలూ, పిల్లల, ధరల, జీతాల పెరుగుదలలూ, పెళ్ళిళ్లూ పేరంటాలూ. యీ లోపున చచ్చిపెద్దల తద్దినాలూ వగైరాలతో వాడి ప్రాణం సగం కొరవడం, మిగతాది ఎప్పుడో ఏడుస్తూనో ఏడిపిస్తూనో, నవ్వుతూనో నవ్విస్తూనో పోవడం. ఈ రెండో రకం అరుదనకో.

జె. సత్యనారాయణ

నవ్వుతూ చనిపోయిన వాడంటే గుర్తుకొచ్చింది - ఎక్కడో చదివిన జ్ఞాపకం - వాల్ విజ్ నర్ అనే వాడొకడు చనువున్నప్పుడు వాడి మతి గురువును చూసి, "ఇప్పుడే నీ బాస్ తో మాటాడేను, నీతో అవసరం లే" దన్నాడుట. ఇది లా వదిలేద్దాం. అయితే యింతకూ మన కథానాయకుడన్నాడే - వాడు పుట్టి సాధించిన దేవిటి? ఏవో మహాత్ముల సంగతి కాదు నే చెప్పేది. సామాన్యుల సంగతి. వాడెందుకు పుట్టినట్టు. ఎందుకు చచ్చినట్టు. ఈ మధ్య సాధించే దేవిటి. పోనీ నీ నా సంగతే ఆలోచించు, ఎలాగో పుట్టేం. పెరిగేవు శ్రీజీవితాన్ని సామాన్యంగా నడిపేందుకు సరిపడేంత ఏదో యింత సంపాదిస్తున్నావ్. ఆఫీసుకు పోతావ్ ఏదో యింత పని చేసి సాయంత్రం షికారుకో సినీమాకో పోతావ్. అమ్మాయిలూ గిమ్మాయిలూ తిరిగితే కాలక్షేపం చేస్తావ్. తిరిగి తిరిగి

(63 వ పేజీ చూడండి)



"నేను ముసలివాణ్ణయిపోతున్నానని బాధకలిగినప్పుడల్లా, సినిమాకి వెడతాను. అందులో హీరో హీరోయినుల్ని చూసి ఫరవాలేదు మనం అని కాస్త ధైర్యం తెచ్చుకుంటాను......"

కన్నా విన్నా

మోసపోయిన మరచెంబు

(మొదటి బహుమతి రూ. 10)

సరిగ్గా యీ సంఘటన జరిగి రెండు సంవత్సరాలు కావస్తోంది. పండుగకు మా మేనత్తగారు రమ్మని బలవంతముచేయగా రాజమండ్రినుండి నేనూ, మా క్రిష్ణ కాకినాడకు బయలుదేరాము. బస్‌లో వెనక సీట్లో కూర్చొన్నాము. బస్ ప్రయాణంచే నాకసలే చిరాకు. దానికి తోడు ఒక ప్రక్క ఒక బామ్మగారి సొదకు రెండవ ప్రక్క మా క్రిష్ణ "దాహం బాబోయ్" అని గోల. నేను ఆగరా బాబూ సోడా త్రాగుదువుగాని. మరి ఆ మాట సామర్లకోటలో బస్సు ఆగినప్పుడు ఎందుకు చెప్పవు కాదు" అని విసుక్కోటం చూచి, నన్ను ఇంకా ఏడిపించటానికి, "అమ్మో దాహం! తలీ దాహం" అని ప్రకటించేడు.

బామ్మగారి సీటుక్రిందనున్న మరచెంబు తీసి "ఇది మీదా బామ్మగారూ?" అని మూత తెరచి "హాయ్! అమ్మబాబోయ్. చాలా చల్లంగా ఉందండి" అని అనటము, ఆ బామ్మగారు "అంతకంటేనా బాబూ! త్రాగు నాయనా" అని అనటము, మనవాడు త్రాగటము, ఒకేసారి జరిగేయి. తరవాత నాడు ఒక రూపాయి తీసి బామ్మగారికి యివ్వబోయాడు. దానికి ఆమె "అదేమిటి బాబూ! నీ దాహం ఒకటీ నా దాహం ఒకటీనా? నా మనుమని లాంటి వాడవు. తప్పు" అని ఆమె అనటము చూచి మనవాడు ఇంకా ప్రతిమ లాడుట మొదలు పెట్టేడు. కండక్టరు, "ఆమె అంతగా చెప్పుతుంటే ఎందుకు బలవంతం చేస్తారు అబ్బాయి గారూ?" అని అన్నాడు.

కాకినాడ సమీపిస్తోంది. ఒక పల్లెటూరిదగ్గర బామ్మగారు ఖాళీ మరచెంబుతో సహా దిగి వెళ్ళిపోయారు. స్టాండులో కారు ఆగింది. నేనూ, క్రిష్ణా దిగబోతుండగా డ్రయివర్ వచ్చి "ఆ సీటుక్రింద ఇన్‌స్పెక్టరుగారి మరచెంబు ఉండాలి ఇలా యియ్యి" అని కండక్టర్‌ని అడుగుతుంటే, నాకు ఆ బామ్మగారు ఎంతో పొందికగా ఇన్‌స్పెక్టరుగారి మరచెంబుతో సహా దిగిన ఘటము కండ్లకు కట్టినట్లయినది. ఆ తర్వాత, ఇన్‌స్పెక్టరుగారు, డ్రైవర్, కండక్టర్లు తాపీగా, తీరిగా ఎంతసేపు ఒకరి ముఖా లొకళ్లు చూచుకొన్నారో గాని, మరచెంబును తలచుకొంటూ జగన్నాథపురానికి రిక్షా ఎక్కాము.

పి. ఎస్ మూర్తి,
మద్రాసు.

* * *

సిగరెట్ తమాషా

(రెండవ బహుమతి రూ. 5)

ఆర్నెల్ల క్రితం సంగతి. ఆరోజు గుంటూరు మెయిన్‌రోడ్డులో వున్న మా కిళ్ళీకొట్టులో కూర్చొని బేరం అమ్ముతున్నాను. మా ఖాతాదారుడైన లాయరు ఒకాయన వచ్చి, నాదగ్గర ఒక గోల్డుఫ్లేకు సిగరెట్ కొని, కాలుస్తూ, గాలిలోకి పొగ వదుల్తూ షాపుముందర నిలబడ్డాడు. ఇంతలో మరో ఘరానా పెద్దమనిషి వచ్చి, ఒక చార్మినార్ సిగరెట్ కొని, నిప్పుకోసం లాయరుగార్ని నిప్పు అడిగాడు. ముందు కొంచెం సంకోచించి ఘరానా పెదమనిషి వేషభాషలు చూసి లాయరుగారు నిప్పు యిచ్చి దిక్కులు చూస్తూ నిలబడ్డారు. బేరం ఏమీ లేకపోవటంవల్ల నేను అంతా గమనిస్తూనే వున్నాను. లాయరుగారు అటు చూస్తూ వుండటము గమనించి లాయరుగారి గోల్డుఫ్లేకుతో తన చార్మినార్ ముట్టించి, ఆ గోల్డుఫ్లేకు తన నోట్లో పెట్టుకొని హాయిగా పొగ వదుల్తూ, తన చార్మినార్ లాయరు గారి కందించాడు. పరధ్యానములో వున్న లాయరుగారు గమనించలేదు. అంతా చూస్తున్న నాకు నవ్వు ఆగటంలేదు. ఇంతలో చార్మినార్ పీల్చిన లాయరుగారు ఆ ఘాటుకు ఉక్కిరిబిక్కిరై నాదగ్గరకు వచ్చి 'నీవిచ్చిందేమి సిగరెట్' అని అడిగారు. నేను జరిగిన విషయం చెప్పగా, లాయరుగారు అమాంతం త్రాగిన మొహం పెట్టి, సిగరెట్ నేలకేసి కొట్టి 'డామిట్' అంటూ చరచరా నడిచి వెళ్ళిపోయారు. ఘరానా పెద్దమనిషి మరి అంతులేదు.

బత్తుల నరసింహారావు, గుంటూరు.

మెస్మరిజం

(రెండవ బహుమతి రూ. 5)

ఒకరోజున మా పాలేరు భార్య సుబ్బికి తేలుకుట్టింది. అది 'అలో లక్ష్మణా' అని ఏడుస్తూ మాయింటికి పరుగెత్తుకొచ్చింది. ఏదైనా మందో మాకో వుంటే యిమ్మని మమ్మల్ని ప్రార్థించింది. కాలేజీ సెలవులకు మాయింట్లో గడుపుతున్న మా బావ ఈ విషయం విన్నాడు. మందూ మాకూ ఏమీ లేకుండా చిటికెలో నొప్పిని తగ్గిస్తానని అన్నాడు. నాకు అదెట్లా సాధ్యమో అర్థం కాకపోయినా చూద్దాంగదా అని ఊరుకొన్నాను.

మా బావ తన పేషెంటును ఓ కుర్చీలో కూర్చోబెట్టాడు. తను ఎదురుగా కూర్చొని తీవ్రమైన దృష్టితో రెప్పార్పకుండా ఆవిడ ముఖంవైపు చూడసాగాడు. ఐదు నిముషాలు గడిచాయి "నొప్పితగ్గిందా?" అని బావ ప్రశ్నించాడు. ఆమె లేదని తలఅడ్డంగా త్రిప్పింది. మా బావ పునఃప్రయత్నం చేశాడు. 'నొప్పి తగ్గిందా?' అని తిరిగి ప్రశ్నించాడు. ఆమె చటుక్కున కుర్చీలోంచి లేచి నొప్పి తగ్గిందని చెప్పి మా బావగారి సెలవుతీసుకొని వెళ్ళిపోయింది. నా ఆశ్చర్యానికి అంతులేదు. నొప్పిని ఎలా తగ్గించావని అడిగాను. అందుకు మా బావ తాను మెస్మరిజం ప్రాక్టీసు చేశానని, అదొక మానవాతీతమైన దివ్యశక్తి అనీ, తనింకా ఎన్నో అద్భుతాలు చేసి చూపెట్టగలననీ చాలా గర్వంగా చెప్పాడు, కాబోలనుకొన్నాను. మరునాటి రోజు పాలేరు మాయింటికివచ్చాడు. అతనికి ఈ విషయమంతా చెప్పి నొప్పి ఎలా వుందని అడిగాను అందుకతడు వెకిలిగానవ్వి "బాబూ! దానికి నొప్పితగ్గటమేంటండీ! మన బావగారు నొప్పితగ్గిస్తానని కళ్ళెర్ర చేసి దానివైపు చూచాడట. అది బెదురుకొని తగ్గలేదంటే యింకా ఏం చేస్తాడోనని భయంతో తగ్గిందని చెప్పిందట. ఇప్పటికీ యింకా బాధ పడుతోంది బాబూ." అన్నాడు. నేను నివ్వెరపోయాను. వరండాలో నిలబడి విషయం విన్న మా బావ మెల్లగా బయటకు జారుకున్నాడు.

ఆనందసాగర్, ప్రొద్దుటూరు.

* * *



జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గతసంచిక తరువాయి)

"ఇదిగో చూడు గంగాధరం, పెద్దవాణ్ణి చెబుతున్నాను నా అంతట నేను స్వయంగా ప్రతిపాదించి ఈ ఆలోచనకి రాలేదు. మీ మామగారితో. అత్తగారితో సంప్రదించాను తలిదండ్రులతో సంప్రదించాను ఆ విషయం నీకు తెలిసిందిగా. మీ అత్తగారు కూడా ఇందుకు సుముఖులే. ఇక పిల్ల సంగతంటావా చిన్నపిల్ల. దానికేం తెలుస్తుంది. మనం ఎలా అంటే అలా నడుచుకునేపిల్ల. ఇక్కడ మీ మామగారూ, అత్తగారూ ఇద్దరూ వున్నారు. కావలిస్తే వాళ్ళనే అడుగు"

'నా ఇద్దరికీ సమ్మతమే' అన్న ముక్క ఇద్దరినోటివెంటా విన్నతర్వాత గంగాధరం గారు కొద్దిగా కదిలాడు.

"ముక్క చెక్కలయిన సంసారాలు అనేకం నా చేతులమీదుగా తిరిగి నిలబెట్టాను. ఈ సంసారంకూడా అదే పరిస్థితిలో వుంది."

గంగాధరంగారు తలవంచుకుని మౌనంగా కూర్చున్నారు. మధ్యవర్తి రెట్టించసాగారు.

'మీరు పెద్దలు. అంతగా చెబుతున్నప్పుడు కాదనలేకుండా ఉన్నానుగాని నా మనసులో క్షోభ మీకు తెలియలేదు పంతులుగారూ. అది ఎలాంటి ఇల్లాలు! భూదేవిలాంటిది. అది నా హృదయంకదూ. ఎంత ప్రేమగా చూసుకొన్నాను! ఇలా అన్యాయంచేసి వెళ్ళిపోయింది. ఇప్పుడిక మళ్ళీ తగునమ్మ అంటూ పెళ్ళిపీటలమీద కూచోమంటే గుండెలు బద్దలయిపోవు పంతులుగారూ."

"కాదని నే ననగలనా, నేను మటుకు మనిషినిగానూ. ఇంతకీ ఈ వొచ్చినపిల్ల రక్తసంబంధం. వ్యయానా వరుసలు కాబట్టి ఉన్న అవకాశం ఒదులుకోవటం ఎందుకా అని అభిమానంకొద్దీ చెబుతున్నాను. మళ్ళీ కాసేపు ఆలోచించు. జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇక జరగవలసింది ఆలోచించు. ఆ పిల్లలు ముగ్గురున్నారు వాళ్ళ గతేంకావాలి. ఇవన్నీ మనం ఆలోచించాలి."

మధ్యవర్తి పంతులుగారి సౌంజ్ఞతో పార్వతమ్మగారు ఎత్తుకున్నారు: "మాకేమయినా అభ్యంతరం ఉందని అనుకుంటున్నావేమో నాయనా. నాకుగాని మీ మామగారికిగాని అలాంటి అభ్యంతరాలేవీ లేవు. అంతా సుఖంగా వుండటమే మాకు కావాల్సింది. ఆ పిల్లల గురించిన బెంగ మాకు వుండదు. అమ్మాయి ప్రేమగానే చూసుకుంటుంది."

"ఇదిగో విన్నారా, ఆవిడ స్వయంగా అడుగుతోంది. ఇక సందేహించకండి."

గంగాధరంగారు బరువుగా నిట్టూర్చారు. లేచి కిటికీగజాలు పట్టుకుని "మీయిష్టప్రకారమే కానీండి మీయిష్టం.." అంటూ ముఖంకప్పుకుని కిటికీమీదకు వాలిపోయారు.

పంతులుగారు పార్వతమ్మగార్ని సమీపించి "మీరిద్దరూ బయటికి వెళ్ళండి. మేమిద్దరం కాసేపు మాట్లాడుకుంటాం" అంటూ ఆయన వాళ్ళిద్దర్నీ బయటికి పంపించేసారు.

వెనకనించి తలుపులు మూసిన చప్పుడు వినబడగానే గంగాధరంగారు చప్పున వెనక్కి తిరిగి "పంతులుగారూ మీ నేర్పు, మీ చాకచక్యం మీ సమయస్ఫూర్తి నిజంగా మెచ్చుకోతగినవి సుమండీ. మీ ఋణం తీర్చుకుంటానుండండి." అంటూ గంగాధరంగారు బీరువా తెరిచి అందులోంచి పదిరూపాయల నోటు తీసుకొచ్చి పంతులుగారి చేతిలోపెట్టి "పెళ్ళి కూడా దగ్గరవుండి అయిందనిపించారా ఆ జన్మాంతం మీ ఋణాన పడివుంటాను. అప్పుడు ఇంకా డబ్బు ఇస్తాను" అన్నారు మీసాలు రాసుకుంటూను.

"వాళ్ళని ఒప్పించేసరికి నా తాతలు దిగొచ్చారంటే నమ్మండి. మీకున్న ఆస్తిపాస్తులేమిటి? మీ పరిస్థితి ఏమిటి? పిల్ల పెళ్ళి చెయ్యగలరా అని ప్రశ్నించాను. ఇప్పుడు కట్నాలు ఎలా పిండుతున్నారో ఆ కథలన్నీ వర్ణించి, పిల్లమీదపెట్టి, నీ మొగతనాన్ని, నీ బలాన్నిబట్టి నీ ఆయుష్షు లెక్కకట్టి నువ్వు తొంభై సంవత్సరాలు బ్రతుకుతావని చెప్పింతర్వాత అప్పుడు మెత్తపడ్డారు. మీరు నాకు ఇవ్వదల్చుకున్న దాంట్లో ఈ బహుమానం చాలా స్వల్పం అనుకుంటాను. "ఈ చివరి మాటలు నసుగుతూ అనేసరికి" అవును. నేను ఇవ్వదల్చుకున్నది చాలా వుంది. తప్పకుండా ఇస్తాను. ముందుఅనుకున్న పథకం పూర్తికానివ్వండి".

"కాక ఏమవుతుంది సార్! అంతా అనుకున్నట్టుగా దివ్యంగా జరిగిపోతుంది. నా మార్గానికి బ్రహ్మదేవుడు కూడా అడ్డుపడలేడంటే నమ్మండి."

జరిగినకథ

బడిపంతులు గంగాధరం గారికి పేకాట ఉంటేచాలు, నిద్రాహారాలక్కర్లేదు. ఇంట్లో గంపెడు పిల్లలు. ప్రతి కాన్పుకూ పరలోకద్వారం వరకు వెళ్ళి వచ్చేభార్య–వీరెవరూ ఆయన దృష్టిలోకిరారు. పెద్దకొడుకు మల్లిబాబు ఒక్కడే ఇంటికి దిక్కు. పిల్లలకీ, భార్యకీ గంగాధరం వద్ద చనువు లేదు. వారిని చీటికీమాటికి చితగ్గొట్టడం ఆయన అలవాటు. ఒకరోజున ఆయన పేకాటలో కూర్చున్న సమయంలో, ఇంటివద్ద చిన్నపిల్లలుతప్ప ఎవరూలేని పరిస్థితిలో భార్య ప్రసవించి ప్రమాదించి చనిపోయింది. భార్య తలిదండ్రులు మరదలు, రమణమ్మ ఇతర బంధువులు అంతావచ్చి ఇంట్లో తిష్ఠవేశారు. తల్లిపోయిన కొద్దిరోజులకే పిల్లల సంరక్షణ అనే నెపంతో తండ్రికి మళ్ళీపెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నారని మల్లిబాబు పసికట్టాడు.

★ జీవనగంగ ★

"మంచిది! మంచిది!" గంగాధరంగారు పంతులుగారి భుజం తట్టి వీధివరకూ సాగనంపి విచారంగా ముఖం మార్చుకుని గదిలోకి వెళ్ళిపోయారు. కుర్చీలో కూర్చుని చూస్తే ఆయనకు పిల్లల మధ్య కూర్చుని కబుర్లు చెబుతున్న రమణమ్మ కనిపించింది. శరీరం ఒక్కసారి గగుర్పొడిచినట్లయింది. మావగారు వీధిలోకి వెళ్ళారు. అత్తగారు వంటగదిలో వుంది. 'పెద్దకొడుకు ఎక్కడికి వెళ్ళిందీ తెలియదు.'

ఆయన గొంతు సవరించుకుని 'మల్లీ' అని గట్టిగా పిలిచారు.

రమణమ్మ సమాధానం చెప్పింది. 'లేదు బావా. బయటికి వెళ్ళాడనుకుంటాను' అని.

"అక్కడేంటి చేస్తున్నావే?"

"పిల్లలతో ఆడుకుంటున్నాను"

"ఇన్నేళ్ళొచ్చాయి. ఇంకా పిల్లలతో ఆటలేంటి"

"అదేవింటి బావా. ఎన్నేళ్ళొచ్చాయి నాకు. పదిహేడేగా."

"పదిహేడేళ్ళంటే తక్కువా. పనీ, పాటా ఏవీ చేతకాదా."

"మా ఇంట్లో అంత పనీ నేనే చేస్తూంటాను."

"నీకు పిండివంటలూ అవీ చెయ్యటం వచ్చా?"

"ఎందుకు చెయ్యలేను"

"సంగీతం వచ్చా?"

"అక్కయ్యలా పాడలేను బావా. ఏదో కొద్దిగా వచ్చు"

ఈ అక్కయ్య ప్రసక్తి అపశ్రుతిలా తోచిందికాబోలు గంగాధరంగారు ముఖం చిట్లించుకుని 'కాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టు' అన్నారు. టేబిల్ మీద పేకముక్కలు చిందరవందరగా పడివున్నాయి. ఆయనకి మేడమీద గది, మేడమెట్లు, ముగ్గురు మిత్రులు, సిగరెట్టుపెట్టెలూ, గది వూడవటానికి వచ్చే పనిమనిషితో చేసే మోటు సరసాలూ, ఎదురుగుండా హోటల్లోంచి నిరంతరంగా వినవచ్చే సినిమా సంగీతం, గదినిండా గారకట్టిన కారాకిళ్ళీ మరకలు ఆయన తలలో తిరిగాయి. అటువైపుపోయి పదిహేను రోజులయిపోయింది.

రమణమ్మ మంచినీళ్ళు తెచ్చిఇచ్చి వెళ్ళిపోబోయింది.

"రెండు మూడు రోజుల్లో వెళ్ళిపోతారు కాబోలు"

"అమ్మావాళ్ళు ఎప్పుడు వెళ్దామంటే అప్పుడు."

"ఇదిగో రమణా ఒక విషయం అడుగుతాను చెప్పు. ఇటు చూడు. ఇప్పుడు నాకెంత వయస్సో చెప్పుకో చూదాం"— గంగాధరంగారు ఛాతీ విరుచుకుని అడిగారు.

రమణమ్మ నవ్వు ఆపుకుంటూ 'సుమారు ఏభయ్యేళ్ళు వుండొచ్చు" అంది.

గంగాధరంగారు హతాసులైపోయి "హాఁ!" అంటూ వెనక్కి చారబడిపోయారు.

"ఏం? నేను తక్కువ చెప్పానా బావా? ఇంకో అయిదేళ్ళు ఎక్కువేసుకో పోనీ. ఇప్పుడు సరిగ్గా చెప్పానా?"

"నీ తలకాయ! ఏభయి అయిదేళ్ళవాడు ఇంత నిగారింపుగా, ఇంత బలంగా ఉంటాడా?"

"అయితే ఎంత వయస్సంటావు?"

"నాకు నలభయి అయిదేళ్ళు రమణా. నువ్వు పదేళ్ళు ఎక్కువ చెప్పావు"

"ఓస్! పది సంవత్సరాలేగా ఎక్కువ చెప్పింది. ఆ కాస్త తేడాలో ఏముంది? పెద్దవాడివయిపోతున్నావు పాపం"

"సర్లే! సరే! నువ్వు వెళ్ళు. నీకేం తెలీదు. ఉఁ! పెద్దవాడ్నట. ఈవిడ సానుభూతి చూపిస్తోంది." అంటూ గొణుక్కున్నారు గంగాధరంగారు.

రమణమ్మ వెళ్ళి పిల్లలమధ్య కూర్చుంది. పార్వతమ్మ ఇవతలికి వచ్చి "వంటయింది. నువ్వొస్తే రావచ్చు, అన్నం వడ్డిస్తా" అంది గంగాధరంగార్ని ఉద్దేశించి.

3

మల్లి బాబు గేటు తెరుచుకుని ఇటూ అటూ విస్తరించుకుని ముచ్చట గొలుపుతూన్న పూలమొక్కల మధ్యనించి వెళ్ళి 'అమ్మా' అని తలుపుతట్టాడు.

తలుపు తెరుచుకుంది. ముప్ఫయి అయిదు సంవత్సరాల స్త్రీ ఇవతలికి వచ్చి "మీరా! రండి. అబ్బాయి మాస్టారుగారొచ్చారు. పుస్తకాలు తెచ్చుకో" మల్లిబాబువైపు తిరిగి "మీ వంట్లో కులాసాగా వుందా మాస్టారూ! పదిహేను రోజులయింది. మీరు కనిపించి." అంది ఆమె నేలంతా చిందరవందరగా పడివున్న గుడ్డపీలికల్ని ఏరుతూను. మల్లి బాబు కుర్చీలో చారబడ్డాడు. కుర్రవాడు పుస్తకాలు తెచ్చుకుని ఎదురుగుండా వచ్చి కూర్చున్నాడు.

మల్లిబాబు పక్కనే ఉన్న కుట్టుమిషను చక్రాన్ని వేలుతో తిప్పుతూ "ఇవాళ మీ చేతివంట తినాలనివుంది. ఈ పూట ఇక్కడే భోజనం చేస్తాను...నాకు కూడా నాలుగుగింజలు పడెయ్యండి" అన్నాడు.



ఏనాడూ ఇలాంటిమాటలు వినని అన్నపూర్ణమ్మ నిశ్చేష్టురాలై పోయి క్షణం తర్వాత "మాస్టారూ మీ మనసుకేదో కష్టం కలిగింది. ఏమి జరిగిందో వివరంగా నాకు చెప్పండి ఇప్పుడు మీ రన్న మాటలు నా మనసులో చాలా కలత పెడుతున్నాయి" అంటూ ఆమె అతనికి అల్లంత దూరంలో మెట్టుమీదగా కూర్చుంది.

కుర్రవాడు పుస్తకాలు తెరుచుకుని మాస్టారి ముఖంలోకి చూస్తున్నాడు. మల్లిబాబు "బాబూ. నువ్వు బయటికి వెళ్ళి ఆడుకో. రేపొద్దుటొచ్చి చదువు చెబుతాను. వెళ్ళు" అని అతడ్ని పంపించి క్షణం ఆగి "మిమ్మల్ని చూస్తుంటే మా అమ్మని చూస్తున్నట్టుగా ఉంది. కాని ఆమెకంటె మీ జీవితం చాలా ఉదాత్తమయింది. ఆవిషయం నాకు తెలుసు. ఇద్దరూ రెండువిధాలుగా అన్యాయం చెయ్యబడ్డారు. కాని మీరు నిలబడగలిగారు. ఆమె..." ప్రశాంతంగా చెప్పి ముఖం పక్కకి తిప్పుకున్నాడు.

"ఆ!!! అమ్మకేం?...ఏంటి చెప్పండి" అంది ఆతృతగా.

"చనిపోయింది."

"ఆ!!!"—అంతవరకు ఆమె నోటి వెంట చాలాసేపటివరకు మాట పెగల్లేదు.

ప్రతిరోజూ కుర్రవాడికి పాఠం చెప్పటానికి మల్లిబాబు వస్తూంటాడు. అతనితో ఆమె మనసు విప్పి ఆమె జీవితంలోని అనేక విషయాల్ని చెబుతూంటుంది. కాని ఎన్నడూ అతనివైపునుంచి ఇంతటి విషాదకరమైన ప్రస్తావన రాలేదు.

మల్లిబాబువచ్చి రెండునిముషాలయినా కాలేదు. నాలుగు మాటలయినా చెప్పుకోలేదు. ఆ కొద్ది వ్యవధిలోనే ఒక మహా ప్రళయం లేచినట్టయి పోయింది

"ఏ తల్లీ. ఏ తండ్రీ మటుకు ఇలాంటి విషయాలు కొడుకు చెవినివేస్తారు. డాక్టరు ఏదో చెబుతారు. అది భార్యాభర్తలిద్దరూ ఆలోచించుకుని ఒక నిర్ణయానికి రావాలి అక్కడ సమస్య మొగవాడికి సంబంధించినదైతే మరో విధంగా ఉండేది. కాని ఆడదానికి సంబంధించిన సమస్య అయిపోయింది... క్షమించండి. నేను తొందరగా లేకుండా చెబుతున్నట్టున్నాను." అంటూ అతను జరిగిందంతా ఆమె చెవినివేశాడు. "ఈ విషయం నాకు ఆమె చనిపోయేవరకూ తెలియదు. నేను ఇంట్లో వుండనని చెప్పి వెళ్తే చిన్నమనిషి పేకాడుకుంటుకు పూర్తిమీసపడాను పసిపిల్లల్ని చూసుకుని ప్రాణాలువదిలింది."

అతను దుర్భరమైన వేదన పడుతున్నాడని ఆమె గ్రహించి కొంతసేపు పోయింతర్వాత "ఇవాళే మనదొడ్లో గులాబి రెండు పువ్వులు పూసింది. చూడరా? మీకు చూపిద్దామనే అలా వుంచాను. రండి చూద్దాం" అంది.

మల్లిబాబు లేచి ఆమెను అనుసరించాడు. ఇద్దరూ గులాబిచెట్టు ముందుకు వెళ్ళి నిలబడ్డారు. ఆ పువ్వులవైపు చూస్తూ "ఆడవాళ్ళ హృదయాలు ఇలాంటివే అంటారు. అవునా అమ్మా" అన్నాడు మల్లిబాబు.

"ఒక్క ఆడవాళ్ళవే కాదు. అందరిహృదయాలూ అలాంటివే అని నాఅభిప్రాయం."

"కాదు. కాదు. ఈ జరుగుతున్న దారుణాల సంగతి మీరు ఆలోచించటంలేదు."

"సమస్యలు పరిష్కారం కావాలంటే అందరి హృదయాలూ కలవాలి. అవి దూర దూరంగా వుండి వ్యతిరేకంగా పరస్పరం ద్వేషించుకుంటూ ఏ ప్రయోజనాన్ని పొందలేవు."

"ఆ సంస్కారం ఎప్పటికి సిద్ధించను?"

"ఆవిషయం ఈతరం యువకుల మీద ఆధారపడివుంది."

"ఈలోపల జరిగే దారుణాల పరిష్కారం?"

"మనం ఇతరులకి చెప్పగలిగినంతవరకూ చెబుతాం అయితే మనం చెయ్యటంలో ముందు వెనుక వుండకూడదు ఈతరం యువకులమీద పెద్దబాధ్యత వుంది"

"హృదయాలు కలవటమన్నారు. ఇప్పుడు సంసారాలు అలా జరగటంలేదూ. భార్యాభర్తలూ, పిల్లలూ అంతా సఖ్యంగా జరిగిపోవటంలేదూ?"

"బలహీనుల్ని బలవంతులు ఆక్రమించుకుని నడిచేపద్ధతి నేను చెప్పటంలేదు రెండు హృదయాల మధ్య స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమభావమూ, సహనమునూ కూడిన అనుబంధం ఉండాలి. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి. అందుకు తగినమైన అర్హతలు ఆమె సంపాదించుకోవాలి."

"ఈ చిన్న గులాబిపువ్వులు మనల్ని, ఎంత దూరం లాక్కెళ్ళారో చూశారా" అంది ఆమె.

"ఇక భోజనానికి లేవండి"

"నేను ఇంటికి వెళ్తానులెండి. ఊరికే అన్నాను."

"కాదు ఇక్కడే మీరు భోజనం చెయ్యాలి."

ఆమె ఆప్యాయంగా దగ్గరవుండి అన్నీ

జీవనగంగ

తినిపించింది. గల్లటం బుర్రు చప్పింది బతుకుమీద ఆశ కల్పించింది. వీధి గుమ్మం వరకు సాగనంపి "రేపు కనిపిస్తావు కదూ; తప్పకుండా రండి" అని లోపలికి వెళ్ళిపోయింది.

అహా! "పదిహేను రోజుల క్రితం ఇలాంటి ఆదరణతో కూడిన భోజనం చేసాను. మళ్ళీ ఇవాళే తిన్నాను. నిత్యం ఇక్కడే వుండిపోతే?" అనిపించింది మల్లిబాబుకి.

అతను ఇంటికి చేరేసరికి మధ్యాహ్నం పన్నెండు గంటలయింది. అందరి భోజనాలు అయిపోయాయి. తండ్రిగదిలో గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. రవణమ్మ పుస్తకం చదువుకుంటోంది. తాతగారు డబ్బలోకి ముక్కుపొడుం వేస్తున్నారు. పార్వతమ్మగారు వంటగది సర్దుకుంటోంది. పిల్లలు నిద్రపోతున్నారు.

"మల్లీ భోజనానికిలే" అంటూ పార్వతమ్మగారు కేకేసారు.

"నేను తిన్నాను" అని క్లుప్తంగా సమాధానం చెప్పి మల్లిబాబు తన గదిలోకి వెళ్ళిపోయాడు.

4

జరగబోతున్న దారుణ పరిణామాలు మనసులోంచి దిలించుకోలేక ఆ రాత్రంతా బాధపడుతూనే గడిపాడు మల్లిబాబు. ఈ పరిణామం నుంచి ఆ అమాయకురాలిని ఎలా తప్పించటమో అతనికి అంతు చిక్కలేదు. ఒకే విధాల తన మనస్సు పరుగులు తీసింది. చుట్టూ అలుముకుంటున్న కారుమబ్బులో ఆమె కనుపించలేక పోతూంది. ఆమెను వివాహమాడి ఆమె జీవిత సమస్యని ఈ పెద్దలు ఇష్టం వచ్చినట్లు తేల్చి వేస్తున్నారు. వీళ్ళంతా యజమాని సౌభాగ్యానికి శ్రమించని వయసువాలి, శక్తి ఉడిగిన పశువుల్ని కసాయివాడికి ఇచ్చి బలిపెడతారు ఈ మనుష్యులు. ఇలాంటి దారుణమైన పనులు ఈ మనుష్యులు చేస్తున్నారు. ఇక నీతి, ధర్మంపట్ల నమ్మకముంచటం ఎలా? ఇలాంటి దారుణాల వ్యవహారాలలో ఎలాంటి భావాన్ని, జుగుప్సని జనింపచేస్తాయి! ఈ అగ్నిలో నీతి, ధర్మమూ అనే సున్నితమైన భావాలు ఏమయిపోతాయి. ఓ నిశ్చయమూ నిజాయితీ లేని జీవితాలు ఎంతటి విషమ సమస్యలకి ఆలవాలమవుతాయి! ఇదంతా ఎందుకు జరుగుతోంది. ఎలా ఈ సమస్యలు పరిష్కరించటం?

ఆ రాత్రంతా ఇలాగే గడిచిపోయింది. చనిపోయిన తల్లికంటె జీవించివున్న ఆ అమ్మాయి గురించే అతని మనస్సు పనిచెయ్య సాగింది. తెల్లవారు జామునే కొద్దిసేపు నిద్రపట్టింది. లేచేసరికి కళ్ళు తెరవటం కష్టమైపోయింది. ముఖం నిగారింపు వీడి అద్దంముందు నిలబడితే తెలిసింది. ఒళ్ళంతా భగ్గుమని మండిపోతూండగా పెరట్లోకి వచ్చాడు. అరుగుమీద గంగాధరంగారు, ఆయన మామగారు అత్తగారు - ముగ్గురూ ఏదో మాట్లాడుకుంటున్నారు.

మల్లిబాబు రాగటంతో వాళ్ళ సంభాషణ ఆగిపోయింది. వాళ్ళు ముగ్గురూ లోపలికి వెళ్ళిపోయారు. అతను ముఖం కడుక్కుని తిరిగి గదిలోకి వెళ్ళి పుస్తకాలముందు కూర్చున్నాడు. పెళ్ళి తప్పించగలగాలని ఉద్దేశం. పేజీలు తిరిగేస్తున్నాయి. మెదడు ఆలోచిస్తోంది. ఏది చెయ్యాలిప్పుడు? తండ్రి కేవలం పిల్లల రక్షణకోసమే వివాహం చేసుకుంటున్నానంటున్నాడు. గోడవారగ నిలబడి అతను విన్నంతవరకు తనకి అర్థమయింది అంతే. ఈ చిన్నపిల్లల క్షేమంకోసం ఒక జీవితాన్ని బలిపెట్టటానికి వీలేదు.

మల్లిబాబులేచి తండ్రి గదివైపు నడిచాడు. ఒక నిముషం సాహసం లేక గది బయటే అటూ ఇటూ తిరిగాడు. తలుపు తీసే ఉంది. నెమ్మదిగా లోపలికి ప్రవేశించాడు. తండ్రి కుర్చీలో కూర్చుని చుట్ట కాలుస్తున్నాడు. తనువెళ్ళి ఎదురుగా కూర్చున్నాడు.

"ఇవాళ అమ్మమ్మావాళ్లు వెళ్ళిపోతారనుకుంటాను."

"వెళ్ళాలనే అనుకుంటున్నారు" గంగాధరంగారు క్లుప్తంగా సమాధానం చెప్పారు.

"మరి రేపట్నుంచి వంటసంగతి?"

"అదే ఆలోచిస్తున్నా. పోనీ అత్తగార్ని ఉండమందామనుకుంటున్నా."

"ఆవిడమటుకు ఎన్నాళ్లు వుంటుంది. ఆ తర్వాత?"

"అది తెలియటం లేదురా అబ్బాయి. ఏంచేస్తే బాగుంటుందో నువ్వు చెప్పు."

"నేను ఒక ఆలోచన చేశాను."


"ఏమిటి?" ఆతృతగా ముందుకు వంగారు గంగాధరంగారు.

"మన ఇంటి బాధ్యతలు పంచుకునే ఒక భాగస్వామిని మనకి అవసరం.

"బాగా చెప్పావు. అదే నేనూ అనుకుంటున్నాను."

వెంటనే అందుకుని "ఒక మంచి సంబంధం చూడండి. పిల్ల పెద్దరూపవతి కానక్కరలేదు. డబ్బున్నవాళ్ళే కావాలని పట్టుదల లేదు. సంసారపక్షంగా ఉంటే చాలు. ఏమంటారు?" అన్నాడు మల్లిబాబు.

"నువ్వూ అదేమాట అంటావేమిటి నాయనా. అందరూ నన్ను బలవంతం పెడుతున్నారు. నువ్వయినా వాళ్ళకి నచ్చచెప్పి ఇలాగే ఏదో చెప్పగలవనుకుంటున్నాను. ఈ వయసులో మిమ్మల్ని చూసుకుని నిశ్చింతగా కాలం గడిచిపోతే చాలనుకుంటుంటే నన్ను మళ్ళీ మొదటికి లాక్కురాకండి.



"నీ వరసేం నాకు నచ్చలేదు."

★ జీవనగంగ ★

ఇవాళ మళ్ళీ పసుపు బట్టలు కట్టుకుని పెళ్లి పీటల మీద కూర్చోలేను."

మల్లిబాబు పొరపాటు అర్థం చేసుకున్నాడు. క్షణం ఆలోచించి 'నేను మీ వివాహం గురించి చెప్పటం లేదు. నీ కిష్టం లేకుండా జరిగే నీ వివాహ ప్రయత్నాలని నేను భగ్నం చేస్తాను. ఆ పెళ్ళిపీటల మీద నేను కూర్చుంటాను. ఒక పెళ్ళి కూతుర్ని తీసుకురండి" అన్నాడు మల్లిబాబు.

గంగాధరంగారు హతాశుడైపోయారు. ఇప్పుడు తను వూహించని సమస్య ఎదురైంది. సంతోషం ఎంతవరకు ఉందామనుకున్నా ఆయనకి చేతకాలేదు. మనసులో ఉన్న దిగులు బయటికి ప్రతిబింబిస్తూ ఉంది. గంగాధరంగారు ముఖం తిప్పుకున్నారు.

"మీ కిష్టంలేని పని జరగనివ్వను. పిల్లల బాధ్యత, మీ బాధ్యత నేను నెత్తిన వేసుకొంటాను. మీకు అభ్యంతర ముంటే మానుకుంటాను."

"మంచిది" అని మాటుకు గంగాధరంగారు అనగలిగారు. ఒక విసురులా వచ్చి మల్లిబాబు తన పైకి మేఘాల్ని కూలదోసుకున్నాడా! దీనికి విరుచుకు పడాలంటే పంతులుగారు బుర్రకెక్కించుకోవాలి. ఈ సమస్య ఆయన బుర్రలో పడాలి. దీనికి పరిష్కారం ఆ యంత్రం సూచించాలి.

టేబిలు మీద పేపరు టపటపా కొట్టుకుంటోంది. మల్లిబాబు నిజానికి ఇలాంటి పరిస్థితిలో పెద్ద ఉత్సాహంతో మనసులో సమస్యలు వీడిపోయి తేలిక పడివుండాల్సింది. కాని అతని ముఖంలో ఉత్సాహం లుప్తమైపోయింది. తండ్రి ముఖంలో భావాలే అందుకు కారణం. అవి తనలో సంశయాల్ని రేకెత్తించసాగాయి. పిల్లల క్షేమమే ప్రధానమని తను భావించే పరిస్థితిలో, తనకి ఇష్టం లేకపోయినా బలవంతాన్ని ఒత్తిడి మూలకంగానే ఆయన ఈ దాంపత్యానికి తలపడి వుంటే, తను అడిగాని. అభిప్రాయాలనీ వినకుండా పెళ్ళికి సిద్ధపడ్డప్పుడు ఆయన ఎంత సంతోషించి ఉండాలి! ఆ ముఖంలో ఆ ఆనందం ఎక్కడుంది! ఆ 'మంచిది' అన్న ముక్క వెనకాల అంత అయిష్టత, అంత చిరాకు ఎందుకు ధ్వనించాలి! ఆయన మనసులో ఉన్న దేమిటి! ఈమున్నశక్తి పంతులుగారు తుదిసమయంలో ఎందుకింత వుత్సాహం చూపిస్తున్నారు!

మనసంతా సందేహాలతో నిండిపోయింది.

ఆ మధ్యాహ్నం తన గదిలోకి పంతులుగారు నెమ్మదిగా వచ్చి పక్కన కూర్చున్నారు.

"నీతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలి" అన్నారాయన.

"నాకేమీ అభ్యంతరం లేదు"

"మేమంతా ఎంతో ఆలోచించి ఈ విషయాన్ని ఒక కొలిక్కి తెచ్చాం. నువ్వు మళ్ళీ ఈ వ్యవహారాన్ని మొదటికి లాగుతున్నావు. మీ రమణమ్మని మీ నాన్నగారికిచ్చి వివాహం చెయ్యాలని అంతా నిశ్చయించుకున్నాం. మీ నాన్నగారిని ఒప్పించేసరికి నా ప్రాణాలు పోగా ఉండటమ్మా ఇంత

తెలుపు - నలుపు

దక్షిణాఫ్రికాటవిలో నీగ్రోనొక్కని
భక్షించిన సింహమొకటి ఇట్లనుకొన్నది:

"రంగుచూచి భేదమెంతు
రెంతమూర్ఖులీ మనుజులు!
తెలవాడు, నల్లవాడు
రుచి కిరువురు నొకటే కద!"

* * * *

వెనుకబడిన జనుల నుద్ధరించెడిభారం
శ్వేతజాతి మూపుమీద వైచెను దైవం.
వెనుకబడిన జనులెప్పుడు
వెనుకబడియె యుండవలెను.
లేకుండిన శ్వేతజాతి
తనవిధి నెరవేర్చుటెట్లు?

—ఆర్. ఆర్.

శ్రమా ఎందుకంటావేమో, ఒకవూళ్ళో ఒకేమారు సంసారాలు ప్రారంభించాం మీ నాన్నా నేనూను. ఇవాళ ఇలా మీ సంసారం చెదిరిపోతే బాధ చెయ్యాలని నాకుండదూ? అందుకని ఈ తాపత్రయం. ఆయన ఈ సంగతి వింటే ఏకధారగా ఏడిచారు. నేను నెమ్మదిగా నచ్చచెప్పి ఒప్పించాను. అటుపిల్ల తలితండ్రులూ. మీ నాన్నగారు ఉభయ వర్గాలూ ఒప్పుకున్నాయి."

"నేను పెద్ద పెద్ద ఉపన్యాసాలు చెప్పదల్చుకోలేదు. ఈ వయసులో ఆయన ఈ పని చెయ్యటం సబబా? అని అడుగుతున్నాను. జీవితపు మధ్యాహ్నం గడిచిపోయింది. ఇప్పుడాయన ఆపిల్ల గొంతు కోస్తారా? ఈ పిల్లలు కోసమని ఆపిల్లని బలిపెడతారా?"

"ఏ మాత్రం వార నాయనా? మహా వుంటే ముప్పయేళ్ళు వుంటుందేమో తేడా. ఇప్పుడంటే ఇలా చెప్పుకుంటున్నాంగాని పూర్వకాలంలో పెళ్ళిళ్ళు ఇలాగే జరుగుతూండేవి. మా తండ్రికి తల్లికీ ముప్పయ్యేళ్ళ వారవుండేది. ఆవిడ అరవైయ్యేళ్ళు బ్రతికి పసుపుకుంకుమతో వెళ్ళిపోయింది. మా నాయనగారు ఆతర్వాత రెండు మూడేళ్ళు బ్రతికేవున్నారు. గంగాధరంగారి ఆరోగ్యంకూడా అలాంటిదే. ఆ పిల్ల కేలోటూ జరగదు."

"ఇందులో నా యిష్టం ఏముంది పంతులుగారూ. నేను కేవలం అభిప్రాయాన్ని మటుకే చెప్పగలను. అంగీకరించి నేను చేసేదేముంటుంది. కాని నేనూ ఒక పరిష్కారం సూచించాను. నాన్నగారు ఆ విషయం మీతో చెప్పేవుంటారు."

"ఆఁ! చాలా సంతోషంగా ఆయన చెప్పారు. నేను వెళ్ళి మీ అమ్మమ్మతోనూ, తాతగారితోనూ చెప్పాను. కాని వాళ్ళు ఖిన్నులయిపోయారు...ఎవరో పరాయిపిల్ల వచ్చి ఈ పిల్లల్ని చూస్తుందని నమ్మకమేమిటి పంతులుగారూ" అన్నారు వాళ్ళు. ఆలోచిస్తే అదీ నిజమే అనిపించసాగింది. నీ వివాహం జరగటానికి నా అభ్యంతరం లేదు. ఎవరి అభ్యంతరమూ లేదు. కావాలంటే సతీపాటికి దివ్యమయిన సంబంధం చూడగలం. కాని ఈ పెళ్ళికిమటుకు అభ్యంతరం చెప్పకు. దానికీ దీనికీ ముడిపెట్టకు."

తండ్రిముఖంలో తను గమనించిన భావాలను బట్టే మల్లిబాబు ఈ సమస్యని కొంతవరకూ అర్థం చేసుకున్నాడు. ఇప్పుడీ పంతులుగారి మాటలతో జరుగుతున్నదంతా స్పష్టంగా కళ్ళముందు తిరిగిపోయింది. అతనికంతా అర్థమయిపోయింది.

భారంగా నిట్టూర్చి "నన్ను ఒప్పుకోమని చెప్పటానికేనా మీరు వచ్చింది అంతేనా?" సూటిగా ప్రశ్నించాడు మల్లిబాబు.

పంతులుగారు నవ్వుతూ "పరిస్థితులు ఆలోచించు" అన్నారు.

"సరే మీరు వెళ్ళొచ్చు."

పంతులుగారు ముఖం ముడుచుకుని వెళ్ళిపోయారు.

ఆ సాయంత్రం నలుగురూ ఏమని కూడబలుక్కున్నారో పార్వతమ్మగారు మినహా తక్కినవాళ్ళిద్దరూ ప్రయాణమై వెళ్ళిపోయారు. గంగాధరంగారు స్వయంగా స్టేషనుకి వెళ్ళి పంపించి మరీ వచ్చారు.

ఆరాత్రి కిటికీ దగ్గర కూర్చుని మల్లిబాబు డైరీతీసి ఒక పేజీలో ఇలా రాసుకున్నాడు. "నేను ఓడిపోయాను. ఈ బీభత్సం నేను చూడలేను. జీవితంలో ఈ అనుభవంచాలు మనసులో ద్వేషం అగ్నిలా దహించివేస్తోంది. ఎవరినీ క్షమించలేకపోతున్నాను. ఇక్కడ ఉండలేను. ఇంకా ఏదో రాయాలనీ మనసులో ఉంది. కాని కలం ముందుకు సాగటంలేదు.

ఉయ్యాలలో పసివాడి ఏడుపుతో మల్లిబాబు లేచి మధ్యగదిలోకి వచ్చాడు. పార్వతమ్మగారు పిల్లవాడ్ని తీసుకొని అవతలికి వెళ్ళిపోయింది.

"రమణమ్మ ఈ పెళ్ళికి అంగీకరిస్తుంది. గత్యంతరంలేక. ఆమె అమాయకురాలని వీళ్ళందరూ అనుకుంటున్నారు. కానివాస్తవానికి ఆ అభిప్రాయం నిజంకాదు. తనూ అలాగే అనుకున్నాడు. ఇటీవల రెండు రోజులుగా ఆమె అదో మాదిరిగా వున్నట్టు తనకి తోచింది. అయితే అది ఆమెలో మార్పో, తనలో మార్పో ఎలా నిర్ధారణ చేయ్యగలగటం? ఏది ఏమయినా కానీ, ఈ వ్యక్తులంతా సంఘటితపడి చేస్తున్న పనికి తను ఎదురుపడి విచ్ఛిన్నంచెయ్యలేడు. ఇక ఈవిషయాలతో తనకు నిమిత్తంలేదు. మనసులో ఎన్నో అభిప్రాయాలున్నాయి. ఇతరులకి చెబుదామనుకున్నాడు. వాళ్ళ మనసులు మారుద్దామనుకున్నాడు. సాధించలేకపోయాడు. తలవంచుకుని నిశ్శబ్దంగా [illegible] తీసుకోవటం మినహా చేయగలిగిందేమీలేదు. ఇక చెయ్యగలిగిందల్లా తన జీవితం తను ఆశించినట్టుగా నడుపుకోవటం.

తన పుస్తకంలో తల్లి ఫోటో ఒకటివుంది. దాన్ని భద్రంగాతీసి జేబులో పెట్టుకోబోయాడు. మళ్ళీ ఏదో ఆలోచనవచ్చింది. "ఈమెను తల్చుకుంటే నా హృదయం అగ్నిగుండం అయిపోతుంది. ఈమెను ఈ చిత్రంలో చూస్తూ ఆవేశపడుతూ మరో కళ్ళని ద్వేషిస్తూ—ఈ బీభత్సం ఇలా అనుభవిస్తూ ఎలా గడపను జీవితం? ఈమెను కూడా మరిచిపోలేగనా? అది సాధ్యమా?"

(54-వ పేజీ చూడండి)

"వన్ నో ట్రంప్."
"నో బిడ్."
"త్రీ స్పేడ్స్."
"నో బిడ్."
"ఫోర్ నో ట్రంప్స్."
"నో బిడ్."
"ఫయివ్ హార్ట్స్."
"నో బిడ్."
"సెవెన్ స్పేడ్స్."

రంగారావు ఆఖరు పది ఆటేశాడు. జస్టిస్ జగన్నాథం పదమూడు పాయింట్లు డమ్మీ చెయ్యి టేబిల్ మీద పరుస్తూ, అయిదు స్పేడ్ ముక్కల్ని చూపించి పార్ట్నర్ని అడిగాడు.

"ఎలా ఉంది?"

"థాంక్యూ పార్ట్నర్," అంది మిసెస్ జగన్నాథం.

నౌకరు ట్రే తీసుకు వచ్చాడు. ట్రేలో అప్పుడే వచ్చిన ఉత్తరాలు ఉన్నాయి. జస్టిస్ జగన్నాథం గబగబా అన్నిటమీద దస్తూరీ చూసి ఒక కవరు తీసి చింపాడు.

"ఎక్కణ్ణుంచి?" మిసెస్ జగన్నాథం అడిగింది.

"ముందు నీ గ్రాండ్ స్లామ్ కానియ్ చెప్తాను."

"ఏం పరవాలేదు చెప్పు."

"ఆటేటప్పుడు ఇవన్నీ పట్టించుకుంటే నీకు బ్రిడ్జి వచ్చినట్టే."

జస్టిస్ జగన్నాథం నవ్వాడు. ఆయన బ్రిడ్జిలో ఆరితేరిన ఆటగాడు. మిసెస్ జగన్నాథం కొంతకాలం క్రితమే నేర్చుకోడం ప్రారంభించింది. క్లబ్బులో ఆడాలని ఆవిడకి సరదా. అయితే అది అంత తేలికయిన విషయం కాదు. బ్రిడ్జి ఆటగాళ్ళు ఏం చెయ్యమన్నా చేస్తారుగాని స్నేహితులు కానీ, ఎవరూ కానీ తప్పు ఆట ఆడితే మటుకు విమర్శించకుండా ఉండలేరు. నేర్చుకునే వాళ్ళతో ఆడడం చాలా మందికి ఇష్టం ఉండదు. కొత్తగా నేర్చుకునే రోజుల్లో పడే భయం, సందేహం ఏ కొద్ది మందికోగాని జ్ఞాపకం ఉండదు. జ్ఞాపకం ఉన్న వాళ్ళలో కూడా ఒకరకం మనస్తత్వం అలవడినట్టు కనిపిస్తుంది. ఒకప్పుడు విద్యార్థి ఎంత నొచ్చుకున్నా, తాము ఒగ్గి నేర్చుకున్నాము కాబట్టి కొత్తగా నేర్చుకొనే వాళ్లు కూడా అదే విధంగా నెగ్గుకుని రావాలసిందే! ఏమయినా మిసెస్ జగన్నాథం క్లబ్బులో బ్రిడ్జి ఆడడానికి ధైర్యం చెయ్యలేదు. ఇంటిదగ్గర స్నేహితులతో ఆడడంతో ప్రారంభం చేసింది. రంగారావూ, ఆయన భార్య కూడా ఆట నేర్చుకుంటున్న వాళ్ళే. అందుచేత రోజూ రంగారావు ఇంట్లోనో, జడ్జీగారి ఇంట్లోనో ఆట సాగుతుంది. జస్టిస్ జగన్నాథం ఎవరెవరు ఎప్పుడు తప్పు ఆటేశారో విడమర్చి చెప్పి, ఎలా ఆడాలో నేర్పుతాడు.

"పోనీలే," మిసెస్ జగన్నాథం కోపం అభినయించి ఆటలో పడిపోయింది.

జస్టిస్ జగన్నాథం టేబిల్ వదిలి దూరంగా కిటికీ దగ్గర ఉన్న సోఫాలో కూర్చుని ఉత్తరం చదవడం ప్రారంభించాడు.

"స్లామ్ నెగ్గాం," సంతోషంగా అరిచింది మిసెస్ జగన్నాథం.

"అంతే కాదు. దాంతో సెప్రియిట్ రబ్బర్ కూడా గెలిచాం." స్కోర్ షీట్ మీద అంకెల్ని చూస్తూ మిసెస్ రంగారావు అంది.

"డబ్బుపోతే పోయింది, దాని విలువకి టీ అయినా తాగుదాం." అన్నాడు రంగారావు ట్రేలో కేక్ తీసుకుంటూ.

"పదహారు పాయింట్లు! ఇలా అయితే మనం ఆస్తులు అమ్ముకోవలసిందే," అంది మిసెస్ రంగారావు.

వాళ్ళు పాయింటుకి ఇరవై నయా పైసల చొప్పున ఆడేవారు. అది స్వల్పం అని మిసెస్ రంగారావు అభిప్రాయం. జడ్జిగారు మాత్రం దాన్ని పెంచడానికి ససేమిరా ఒప్పుకోరు. ఇరవై నయాపైసలవరకూ అయితే పరవాలేదు. అంతకుమించితే జూదం చట్టవిరుద్ధం అని ఆయన అంతరాత్మ ఘోషిస్తుంది.

టీ కలుపుతున్న మిసెస్ జగన్నాథానికి ఉత్తరం విషయం జ్ఞాపకం వొచ్చింది.

"ఉత్తరం ఎక్కణ్ణుంచి జగన్," ఆమె అడిగింది.

"నిర్మల రాసింది."

"ఏమిటి విశేషాలు?"



ఉద్యోగం

సి. రామచంద్రరావు

"ఎప్పటికో లే. అతనికి ఉద్యోగం చూడమంటుంది."

"పాపం, అంతగా అనుకుంటే సాయం చెయ్యకూడదూ!"

"ఉద్యోగాలు ఇవ్వడానికి నా చేతుల్లో ఉన్నాయా?"

జస్టిస్ జగన్నాథం విసుక్కున్నాడు.

"ఎవరికి ఉద్యోగం?" రంగారావు అడిగాడు.

"వెంకట్‌కి." మిసెస్ జగన్నాథం సమాధానం ఇచ్చింది.

"వెంకట్ ఎవరు?"

"మా అల్లుడు, నిర్మల్ మొగుడు."

వాళ్ళ అల్లుడు రాజమండ్రిలో లా ప్రాక్టీసు చేస్తున్నాడని రంగారావుకి తెలుసును, కాని అతని పేరు జ్ఞాపకం రాలేదు.

అంటే మా నిర్మల్ మొగుడనే అంటారు.

'నిజంగా కావాలంటే అతనికి ఉద్యోగమే దొరకదా?' అన్నాడు రంగారావు.

"దొరక్క ఇంత తాపత్రయం."

మిసెస్ జగన్నాథం మాటల్లో మొగుడు మీద సాధింపు ఉంది.

"ఇక్కడికి రమ్మనండి. చేయిస్తాను," అన్నాడు రంగారావు.

రంగారావు ఫోర్బ్స్ ఎండ్ మెథీసన్ కంపెనీకి జనరల్ మేనేజరు. అతనూ జగన్నాథం పాతికేళ్ళ క్రితం బార్-ఎట్-లా ఇంగ్లండులో ఒకే 'ఇన్' నుంచి చదువుకున్నారు. జగన్నాథం మూడేళ్ళ క్రితం హైకోర్టుజడ్జి అయి హైదరాబాదు వచ్చినప్పుడు, పాతపరిచయాన్ని పురస్కరించుకొని రంగారావూ భార్యా జడ్జీగారింటికి వెళ్ళేరు. జగన్నాథం దంపతులకీ వాళ్ళకీ బాగా కలిసి స్నేహం వృద్ధిపొందింది.

"థాంక్స్ రంగా," అన్నాడు జస్టిస్ జగన్నాథం. "ఉద్యోగం వేయించాలని ఉంటే నీతో ఎప్పుడో సంప్రదించేవాణ్ణి. వెంకట్ ఉద్యోగం చెయ్యడం నా కిష్టం లేదు.'

"ఏం?" అన్నాడు రంగారావు.

"అతను లాయరుగా పైకి వస్తాడని నా నమ్మకం."

"అయితే లాని అంటి పెట్టుకుని ఉండవలసిందే. ఉద్యోగాలు చేసి మన సంపాదించేదెంత, దాచేదెంత?"

రంగారావు మాటల్లో తన ఉద్యోగం గురించి తృప్తి గర్వంగా దాక్కుని ఉంది. అతనికి నెలకి అయిదు వేల రూపాయల జీతం వొస్తుంది. కారూ, ఇల్లూ కంపెనీదే. ఇది కాక బోలెడు బోనసు.

"డబ్బుమాట సరే రంగా. వెంకట్ లాంటి వాడు ఆఫీసు బల్లముందు కూచుని కాగితాల మీద సంతకాలు చేస్తూ కాలం గడిపేయడం అన్యాయం."

"యువర్ లార్డ్‌షిప్‌కి మా ఉద్యోగాల మీద సరయిన అభిప్రాయం ఉన్నట్టు లేదు," రంగారావు నవ్వేడు.

'సారీ. రంగా." అన్నాడు జస్టిస్ జగన్నాథం. "అన్ని ఉద్యోగాల గురించీ నే ననడం లేదు మన పలుకుబడి ఉపయోగించి వేయించిన ఉద్యోగాల్లో అంతకంటే ఏం పని వుంటుంది?"

"నిజమే" అన్నాడు రంగారావు.

"మన పలుకుబడి వల్ల వచ్చిందని జీతం ఇవ్వడం మానెయ్యరుకదా,"

మిసెస్ జగన్నాథం అడ్డు తగిలింది. ఆమె మాటల్లో వ్యంగ్యం జస్టిస్ జగన్నాథాన్ని చికాకు పరిచింది.

"జీతం, జీతం" అన్నాడు.

"అంతేకాదు. ఎయిర్ కండిషన్డ్ ఆఫీసూ, విదేశాల్లో విహారాలూ, ఇంకా ఏమిటి రంగా?"

రంగారావు వైపు చూసింది మిసెస్ జగన్నాథం.

ఫోర్బ్స్ ఎండ్ మెథీసన్ కంపెనీకి ఎయిర్ కండిషన్డ్ ఆఫీసులున్నాయి. ఏడాదికొక నెల కంపెనీ ఖర్చుమీద భార్యా పిల్లలతో సహా రంగారావు ఊటీయో, కాశ్మీరో, ముస్సోరియో ఏదో విలాసస్థలానికి వెళుతూ ఉంటాడు. మూడేళ్ళకోసారి ఆరు నెలపాటు విదేశాల్లో సెలవు గడపడానికి కంపెనీ ఖర్చు భరిస్తుంది. ఇంకా ఇటువంటి సౌకర్యాలెన్నో కంపెనీ అతనికి కల్పిస్తుంది.

రంగారావు మాట్లాడలేదు. చిరునవ్వు నవ్వేడు.

"నీ అల్లుడికి మొదటే జనరల్ మేనేజర్ ఉద్యోగం వేయించేస్తావా ఏమిటి?" అన్నాడు జస్టిస్ జగన్నాథం.


"సుళ తెలుసుకుంటే వేయించలేదా?" నవ్వేడు రంగారావు.

"అసిస్టెంటుకిమాత్రం ఏమంత తక్కువ రాదుగా" అంది మిసెస్ జగన్నాథం.

అది నిజమే. బ్రిటిష్ పద్ధతుల్లో నడిచే కంపెనీలకి రెండు గ్రేడ్లు ఉంటాయి. కవెనెంటెడ్ గ్రేడ్‌లో ఆఫీసరుగానే తీసుకుంటారు. అన్‌కవెనెంటెడ్ గ్రేడ్‌లో గుమాస్తాలూ వాళ్ళూ ఉంటారు. అసిస్టెంట్ కవెనెంటెడ్ ఆఫీసరు దగ్గర దగ్గర వెయ్యిరూపాయల జీతం వస్తుంది. జనరల్ మేనేజరుకి మూడేళ్ళకోసారి విదేశాల్లో సెలవిస్తే అసిస్టెంటుకి అయిదేళ్ళకోసారి ఇస్తారు. అలాగే అన్ని సౌకర్యాలూను.

"వెంకట్ ఇప్పుడే అంత సంపాదించలేకపోవచ్చు కాని ముందు ముందు ఉద్యోగాల్లో ఎవరూ సంపాదించలేనంత సంపాదిస్తాడు. నా మాట నమ్ము. ఈ విషయాల్లో కాస్తో కూస్తో అనుభవం ఉన్నవాణ్ణి" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"సంపాదించగలసిందే ఆ మహాపట్నంలో" అంది మిసెస్ జగన్నాథం.



ఉద్యోగం

వా 'ఏం అక్కడమాత్రం సంపాదించినట్లులేరా?" అడిగాడు జస్టిస్ జగన్నాథం.

"సుశీ చెప్పిందికూడా నిజమే' అన్నాడు రంగారావు. "అక్కడ అభివృద్ధికి ఏమంత అవకాశం ఉంటుంది? హైకోర్టుకి వొచ్చెయ్యకూడదూ'?"

"కొంతకాలం ఆగవస్తాడు."

"ఏం?"

"ఇప్పుడిప్పుడే అక్కడ పేరు సంపాదించుకుంటున్నాడు. ఇంకో రెండు మూడేళ్లు ఉండి దాన్ని స్థిరం చేసుకుంటే హైకోర్టుకొచ్చిన తర్వాత ఆవైపుపనంతా తనకే వస్తుంది."

"నీ పిచ్చినమ్మకమే నీకు" అంది మిసెస్ జగన్నాథం. మొదటిసారి వెంకటరమణని చూసినప్పుడే జగన్నాథానికి అతని సామర్థ్యంలో నమ్మకం కుదిరింది. అప్పుడు జగన్నాథం రాజమండ్రీలో డిస్ట్రిక్టు ఎండ్ సెషన్స్‌జడ్జీగా ఉండేవాడు. వెంకటరమణ తన సమక్షంలో ముద్దాయి తరఫున లాయరుగా వాదించాడు. ఖూనీకేసు. పల్లెటూళ్లో రెండుపక్షాలమధ్య కక్షలు. ముద్దాయి ముగ్గురి మనుష్యుల్ని నిష్కారణంగా పొట్టని పెట్టుకున్నాడని ప్రాసిక్యూషన్ కేసు. ఉరిశిక్ష తప్పితే అదృష్టమే అనుకున్నారంతా. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కి సహాయం చెయ్యడానికి హేమాహేమీలయిన లాయర్లు. ప్రాసిక్యూషన్ కేసుచాలా కట్టుదిట్టంగా తయారుచేశారు. అయితే "సుప్రీ ఏరు" తేలిగ్గా వొదిలేరకంకాదని అందరికీ గట్టినమ్మకం.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముద్దాయిమీద ఆరోపణలు ముగించినతరవాత వెంకటరమణ తన క్లయింటుతరఫున వాదించడానికి లేచి కోర్టంతా ప్రతిధ్వనించేలా ముద్దాయి నిర్దోషి అని ఉద్ఘాటించాడు. ప్రాసిక్యూషన్ కేసు అబద్ధాలపుట్ట అన్నాడు. న్యాయాన్ని ఉద్ధరించడానికి ఏర్పాటయిన పబ్లిక్ ప్రాసిక్యూటరు పోలీసులు తెచ్చిన ప్రతికేసూ గెలవడమే ఆశయంగా పెట్టుకుని నిజానిజాలు కప్పిపుచ్చడం శోచనీయం అన్నాడు.

జడ్జీలు పెద్దగొంతుకలకీ అభినయాలకీ మోసపోరు, మోసపోకూడదు. మనుష్యులేం చెప్పినా, న్యాయసూత్రాలప్రకారం సాక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని కేసు విచారణచేసి తీర్పు చెప్పాలి. వెంకటరమణ అరుపులూ, ఆరోపణలూ కేసు విచారణకి సాంద. దాన్ని సాధ్యమైనంత త్వరగా మర్చిపోయి నేరానికి చట్టాల అన్వయానికి ఇరుపక్షాలలాయర్ల వ్యాఖ్యానంవైపు దృష్టి మరిపింపటానికి తొందరపడ్డాడు జగన్నాథం.

ముద్దాయి ఆత్మసంరక్షణకోసం ముగ్గురి ప్రాణాలు తీయవలసి వచ్చిందని వెంకటరమణవాదం. దెబ్బలాట జరిగినచోటుకి వెళ్ళి ప్రతివిషయాన్నీ అతను శల్యపరీక్ష చేశాడు. కపారము చేస్తున్నాడు. నీటికాలవ దగ్గర కాపలాకాస్తున్న ముద్దాయిని కింద భూమి ఖామందులు గట్టుతీసెయ్యమని అడగడం, ముద్దాయి నిరాకరించడం, కోపంతో రెచ్చిపోయి రెండోపక్షంవాళ్లు కత్తులు తీసుకుని ముద్దాయిమీదపడడం, ముద్దాయి కర్రతో వాళ్లని ఎదుర్కోవడం, ఆ దెబ్బలాటలో ముగ్గురిప్రాణాలుపోవడం — అంతా ఎలా జరిగిఉంటుందో కోర్టు హాలులో చేసి చూపించాడు. ముద్దాయికితగిలిన దెబ్బలన్నీ వెనకనుంచి కొట్టినవే అని నిరూపించాడు. ప్రాణాలు రక్షించుకోడానికి కర్ర ఉపయోగించక తప్పలేదన్నాడు.

వెంకటరమణ ఏకాగ్రత, అతనిరీతిలో తీక్ష్ణత, అతనిమాటల్లో శక్తి జగన్నాథాన్ని ఆకర్షించాయి. లాయరుగా వెంకటరమణకి మంచి భవిష్యత్తు ఉందనుకున్నాడు.

"నా అభిప్రాయం మార్చుకోవలసిన అవసరం ఇంతవరకూ రాలేదు." అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"ఇప్పటిమాటసరే, ముందు పరిస్థితి ఏమిటి?" అంది మిసెస్ జగన్నాథం.

"నీకూతుర్ని పెళ్ళాడాడు కాబట్టి నీకింత సందేహంసుశీ! ముందుముందు అతని ప్రాక్టీసు ఇంకా బాగుంటుంది."

"సాంబశివయ్యగారేమన్నారో జ్ఞాపకం ఉందా?"

జస్టిస్ జగన్నాథానికి సాంబశివయ్యమీద అనుకోకుండా అకస్మాత్తుగా కోపం వచ్చింది. ఆయన రాజమండ్రిలో డిస్ట్రిక్ట్ జడ్జిగా ఉండేటప్పుడు సాంబశివయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఉండేవాడు. అప్పుడప్పుడు బ్రిడ్జి ఆడడానికి జగన్నాథం ఇంటికి వొచ్చేవాడు ఒకసారి ఆట చాలించినతరవాత కబుర్లలో వెంకటరమణవిషయం వొచ్చింది.

"ఆడంబరమే కాని అసలు సత్తువలేదు," అన్నాడు సాంబశివయ్య.

"కుర్రతనం. అదే సర్దుకుపోతుంది." అన్నాడు జగన్నాథం.

"క్షమించాలి. కుర్రతనంలో చెయ్యవలసింది లా పుస్తకాలు చదువుకోడం, సీనియర్ లాయర పద్ధతులు చూసి నేర్చుకోడం కాని నలుగురు పెద్దకాపుల్ని, తాగుబోతుల్ని వెంట పడేసుకుని బజార్లో ప్రగల్భాలు కొట్టడంకాదు," అన్నాడు సాంబశివయ్య.

సాంబశివయ్యమాటల్లో కష్టంఉన్నా, పూర్తిగా నిజం లేకపోలేదు. వెంకటరమణ పద్ధతులు విచిత్రంగాఉంటాయి. తక్కినలాయర్లకి రుచించలేదు. దానికి రెండు కారణాలున్నాయి. మొదటిది: కొత్తగా వృత్తిలో ప్రవేశించినా ఎంతో కాలంగా అక్కడ వేళ్లు పాతుకుపోయిన లాయర్లతో పోటీపడి నెగ్గుకురావడం; కొందరి సంపాదన ఇతనివల్ల క్షీణించింది. రెండవది: వెంకటరమణ నోరు. అతని మనస్సులో తక్కినలాయర్లంతా ప్రబల విరోధులు. కోర్టులో కేసు నడుపుతున్నప్పుడే కాదు, ఇంటా, బయటా బజార్లోనూ క్లబ్బులోనూ, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ వాళ్లని విమర్శించి ఖండిస్తేనే కాని అతనికి తృప్తిఉండదు. అక్కడ పేరుపడ్డ లాయర్ల ప్రతిభలో అతనికి కొంచెమైనా నమ్మకం లేదు. ఈ విషయం రహస్యంగా ఉంచడానికి ప్రయత్నించకపోగా, కనిపించిన ప్రతివ్యక్తికీ బోధించి వాళ్ల అభిమానం తనవైపుకి మొగ్గేలాగా ప్రయత్నించాడు. ఇదికాక తనను గురించి ప్రచారం చెయ్యడానికి కొంతమందిని తయారుచేశాడు. రిక్షావాళ్లకీ, బళ్లవాళ్లకీ, బస్సు డ్రైవర్లకీ, కండక్టర్లకీ జీతాలిచ్చి ప్రచారం చేయించుకుంటాడని పేరు. కోర్టు వ్యవహారాల్లో రైలు దిగినవాళ్లని తిన్నగా తన దగ్గరకి తీసుకురావడానికి కొందర్ని ఏర్పాటు చేశాడనికూడా అంటారు.

వెంకటరమణవల్ల సాంబశివయ్య ఆదాయం కించితయినా తగ్గలేదు. అయినా తక్కిన లాయర్లతోపాటు తనుకూడా వెంకటరమణ పద్ధతుల్ని నిరసించాడు. అయితే సాంబశివయ్య కోపానికి కారణం వేరేఉంది. వెంకటరమణ హత్యలవంటి పెద్ద క్రిమినల్ కేసుల్లో ప్రాసిక్యూషన్ పక్షానికి వ్యతిరేకంగా పనిచేసి గెలిచేవాడు. నిజానికి ఏ హత్య కేసులోనయినా ప్రాసిక్యూషన్ వైపుకన్న అపరాధి తరఫున కేసు వాదించడం సులభం. ప్రాసిక్యూషన్ ఇతను అపరాధం చేశాడని నిందిస్తుంది; నిరూపించడానికి ప్రయత్నిస్తుంది. నిరూపణ అతి నిర్దుష్టంగా ఉండాలి. ఏమాత్రం సందేహం ఉన్నా కోర్టు అపరాధివైపునే నిలబడుతుంది. ఈ పరిస్థితుల్లో సాంబశివయ్య పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గెలిచే కేసులు ఎక్కువ ఉండేవికావు. ఉండాలని న్యాయస్థానాలు నడిచే విధానాలు తెలిసినవాళ్లు అనరు. అయితే, వెంకటరమణ ఎదురుగా వాదించిన కేసుల్లో ప్రాసిక్యూషన్ గెలవనప్పుడు సాంబశివయ్య సమర్థతమీద వెంకటరమణ జరిపే దాడికి అంతూపొంతూ ఉండదు. ఈ గెలుపు తన ప్రతిభ చాటుకోడంకోసం వెంకటరమణ ఉపయోగించుకునేవాడు.

వెంకటరమణ సాంబశివయ్యని పెట్టే తికమకలు జ్ఞాపకం వొచ్చి నవ్వుకున్నాడు జస్టిస్ జగన్నాథం.

"పాపం, విస్తుమునిషికి కోపం రావడంలో తప్పులేదు," అనుకున్నాడు.

కాని, సాంబశివయ్య చెప్పినట్టుగా జగన్నాథం పూర్తిగా ఏకీభవించలేదు. వెంకటరమణ అంతో నిపుణమైనది కాదన్న మాట నిజమే. కాని ఆ వ్యక్తులవల్ల అతను అనర్హ్యుడని జగన్నాథం నమ్మలేదు. వెంకటరమణలో అటువంటి పాలు ఎక్కువ. పుస్తకాలు చదివి కృషి చెయ్యడం కంటె ఇతర వ్యక్తులమీద ఎక్కువ ఆధారపడ్డాడు. జగన్నాథం ఉద్దేశంలో అతను గొప్ప ప్రావీణ్యం సంపాదించడానికి కావలసినవి అభ్యాసం, కాలం. వకీలు వృత్తిలో పాతుకుపోయిన వాళ్లకి రెండూ నెమ్మదిమీద శుభ్రంగా లభ్యం అవుతాయి. వెంకటరమణ కూడా కొన్నాళ్లకి మహా లా పుస్తకాలకి చిలవలూ పలవలూ కల్పించి వ్యాఖ్యానం చెయ్యగలం. ప్రతివాదనకీ పది కేసులు ఉదహరించి బలపరచడం నేర్చుకుంటాడు. అది ప్రత్యేకత కాదు. కాలం కాని మరొకటి కాని నేర్పలేని ఏదో ప్రజ్ఞ వెంకటరమణలో ఉంది. అది అతన్ని వృత్తిలో చివరంటా తీసుకుపోతుంది. ఆ నమ్మకం జగన్నాథానికి ఉంది. ప్రతిసారి వెంకటరమణ తన ముందు కేసు వాదించినప్పుడు అది బలపడింది. అయితే, ఆ ప్రజ్ఞ ఏమిటో స్పష్టంగా జగన్నాథం నిర్ణయించుకోలేకపోయాడు. సాంబశివయ్యకి విప్పిచెప్పడానికి ప్రయత్నించి విఫలుడయ్యాడు. సాంబశివయ్య జగన్నాథం చెప్పిందంతా విని అన్నాడు.

"మీరు పై పై మెరుగులు చూసి మోసపోతున్నారు."

"మెరుగులే కాదు సాంబశివయ్యగారూ!" అన్నాడు జగన్నాథం "బాగా ఆర్జిస్తున్నాడని కూడా విన్నాను."

"ఇప్పటికి ఆర్జిస్తుండవచ్చు. కాని అట్టే కాలం నిలబడదని నా ఉద్దేశం" అన్నాడు సాంబశివయ్య. అక్కడ ఉన్నవాళ్లంతా ఔనన్నారు. ఆ విషయం ఇప్పుడు మిసెస్ జగన్నాథం గుర్తుకి తెచ్చింది.

"ఇవన్నీ పెళ్లి ముందు ఆలోచించలేకపోయారా?" అన్నాడు మిసెస్ జగన్నాథం.

"తండ్రీ కూతురూ కలిసి నామాట పడనిస్తేనా?"

అది నిజం కాదని ఆవిడకి తెలిసినా కోపం తోచింది.

నిర్మల వెంకటరమణని పెళ్లి చేసుకుంటానని చెప్పినప్పుడు జగన్నాథం, "తొందరపడి చేసుకోవద్దు. బాగా ఆలోచించుకో," అన్నాడు.

వెంకటరమణ తండ్రి రాజమండ్రీ దగ్గర చిన్న పల్లెటూళ్లో కరణం. పన్నెండేళ్లు వచ్చేవరకూ వెంకటరమణ అక్కడే పెరిగాడు. తరువాత చదువుకని రాజమండ్రీ వచ్చాడు. అక్కడే బి. ఏ. పాసయి వాల్తేరులో లా పరీక్షకి చదివాడు. అతను ఎరిగిన జీవితం, పెరిగిన వాతావరణం నిర్మలకి కొత్త. నిర్మల చిన్నతనం నుంచీ ఇంగ్లీషు స్కూల్లో చదువుకుంది. అయిదేళ్లప్పుడే కోటగిరి నర్సరీ స్కూల్లో చేరింది. తరవాత లవ్ డేల్ లోనూ, బ్రీక్స్ స్కూల్లోనూ చదివి, ప్రెసిడెన్సీ కాలేజీలో డిగ్రీ కోర్సు చదివింది.


"వెంకటరమణ తెలివయినవాడు, మంచివాడు. కాని పెళ్లి చేసుకుందు చూసుకోవలసినవి ఈ రెండే కాదు." అన్నాడు కూతురితో జగన్నాథం.

"పరవా లేదు," అంది నిర్మల.

మిసెస్ జగన్నాథానికి నిర్మల పెళ్లి చేసుకుంటాననడమే బ్రహ్మానందమయింది. రెండేళ్లుగా కూతురు పెళ్లి వాయిదా వేస్తూంది. త్వరగా చేసుకోకపోతే వయసు మీరిపోతుందని ఆవిడ బాధ. ... గా వయసు నచ్చిన పిల్ల పెళ్లి ప్రస్తావనం ఆవిడలో కొంత రేపింది. మద్రాసులో ఉన్నప్పుడెవర్నయినా ప్రేమించిందేమోనని అనుమానం వేసింది. ఎంత అడిగినా నిర్మల ఏమీ లేదని సమాధానం ఇచ్చింది. మిసెస్ జగన్నాథం మటుకు పట్టులపాకు కల్పించి తెలిసినవారిలో యోగ్యులయిన వాళ్లని నిర్మల కళ్లముందు నిలబెట్టేది. వాళ్లందర్నీ కాదని నిర్మల ఇతన్ని పెళ్లి చేసుకుంటాననడం ఆవిడకి ఆశ్చర్యం వేసింది. వెంకటరమణని నిర్మల కలుసుకున్నది పార్టీలో కాదు. అతన్ని డిస్ట్రిక్ట్ జడ్జిగారింట్లో పార్టీలకి ఎప్పుడూ పిలవలేదు. వెంకటరమణమీద ప్రత్యేక అభిమానం వల్ల జగన్నాథం అతన్ని పిలిచి ఎప్పుడయినా ప్రోత్సహిస్తూ ఉండేవాడు. వెంకటరమణ ఏదైనా పుస్తకం కోసం జడ్జిగారింటికి వెళుతూండేవాడు. ఒకసారి వెళ్లినప్పుడు నిర్మలని కలుసుకున్నాడు. ఆమె అతన్ని ఎంతో ఆకర్షించింది. అప్పట్నించి ఆమెతో మాట్లాడడంకోసం తరచూ జడ్జిగారింటికి వెళ్లడం మొదలుపెట్టేడు. కొంత కాలానికే వాళ్ల స్నేహం ప్రేమగా మారి పెళ్లి చేసుకోడానికి నిశ్చయం చేసుకున్నారు.

"ఇద్దరికీ ఇష్టమయితే నాకు ఇష్టమే," అన్నాడు జగన్నాథం. మిసెస్ జగన్నాథానికి ఇల్లు చొచ్చిన అల్లుడిమీద ఉన్నా ఈ పెళ్లికి అడ్డు చెప్పలేదు. ఆవిడకి కావలసింది కూతురికి సౌఖ్యం, డబ్బుండడం. వెంకటరమణకి కొద్దో గొప్పో ఆస్తి ఉంది. ప్రాక్టీసులో ప్రవేశించి నాలుగేళ్లు కాకుండానే బోలెడు సంపాదిస్తున్నాడు. చాలా తెలివయినవాడని జగన్నాథం ఎప్పుడూ చెబుతూనే ఉన్నాడు. అంతకు మించి అప్పుడు ఆవిడ ఆలోచించలేదు. ఇప్పుడు కూతురు అకస్మికంగా మొగుడికి త్యాగం మానేసి రావడంతో ఆవిడలో మునుపులేని శంకలు బయలుదేరాయి. వెంకటరమణ సంపాదనతో సంసారం గడవడం లేదేమో? నిర్మలకి అతనితో సామరస్యం కుదరడం లేదేమో? చిన్న ఊళ్లో నిర్మల ఉండలేకపోతూందేమో? ఈ ఆలో

(46 వ పేజీ చూడండి)



"ఇంక తినలేనండీ! కడుపు నిండిపోయి ది."

చిత్రం: కె. సత్యనారాయణ.

కొంటెమరదలు – కోతలరాయుడు

రుద్రాభట్ల నరసింగరావు

ఫాల్గుణమాసం, మిటమధ్యాహ్నం. తోట గోడమీద కాళ్ళూపుకుంటూ వున్నాడు కోదండరామారావు. 'ఫీ స్క్వేర్లు హాస్పటం, మేనేజిమెంటు తనని విసురు పెట్టడం'—ఈ ఆలోచనతో అతని బుర్ర కొలిమిలాగయింది. ఈ వేడి గాడ్పులు, అవడచే కొలిమినల్లనే అనిపించింది.

కొంప చేరబోగానే కొంటె మరదలు పుష్పవతి కనిపించింది. భయపడ్డాడు. పిల్లా తినగని – అనగా నడకలో తడక కట్టగా విర్చ్చిన దాగరంత భూభాగం – చేరుకున్నాడు.

కాని అతను భయపడినది జరగక మానలేదు. పుష్ప తుపానులా వచ్చింది.

'ఏంటి బావా నీకింత లోభితనం! మాడిణాలకి మొహం చూసుకుని రిక్షా చేయించుకోక ముచ్చెమటలు కక్కుకుంటూ వచ్చావు?' అని తల ఎగరేస్తూ వుంటే ఆమె వాల్జడ అతనికి తగిలే ప్రమాదం వెంట్రుకవాసిలో తప్పిపోయింది.

'ఏమిటలా; అబ్బే ఎండేనే!' అని కంగారుగా ముఖం తుడుచుకోబోయి చొక్కాని పాడుచేసుకున్నాడు.

అతని అవస్థకి నవ్వాలి. కాని జాలిగుండె జవరాలు ఆ పని చెయ్యలేకపోయింది

'అదికాదు బావా నువ్వు గోచిలో ముఖ వయ్యారం, కోతలు కొయ్యడం మానితే గాని—' అని సిగ్గు అభినయించి, ఆ పటవాలో '—నిన్ను పెళ్ళి చేసుకోన'నే మిగత భావాన్ని ప్రకటించింది పుష్ప.

మాటలు పెట్టే అయినా తనతో పెళ్ళికి పుష్ప మొగ్గుతోంది. బొగ్గులా మాడిపోయి పుస్సు కిట్టు అయిపోయాడు.

తెలుగుదేశంలో మేనరికాలు ఓ సంప్రదాయం. వాళ్ళా మనవళ్ళకి తొలి చూలయినా లేకముందే నిశ్చయించడానికి ఒడంబడిక చేసుకుంటారు. ఒకరి మగపిల్లవాడికి రెండోవారి ఆడపిల్లని 'రిజర్వ్' చేసుకుంటారు. కాని కిట్టూ పుష్పల విషయంలో మట్టుకు ఈ ఆచారం తారుమారైంది 'నేనాదొంగపుచ్చుడికి ఇవ్వ'నని ఆమె తండ్రీ 'నే వారింటి పెంకిని ధనే మాభో. నాగమ్మని చేసుకోవాలని వరుడి తల్లి బిగుసుకు కూర్చున్నారు.

కాని వాడికి మరదలుమీదే మనసు అంగుళే. వాని పెద్దలమాటెలా వున్నా, పుష్ప అయినా తన కొంటె తనిపెడితే – ఆడవాళ్ళెప్పుడూ ఒంగా మూస్తారు గనుక ఒకంటే కనిపెట్టినట్టే, అదిగాక వాళ్ళు రెండుకళ్ళతో మనని కనిపెట్టడం ఆరంభిస్తే మగవాడు సన్యాసం పుచ్చుకోవలసిందే అని కిట్టుగారి అంతరంగంలోని అభిప్రాయం – అది పదివేలనుకుంటాడు.

అందుకే పుష్ప ఆ భావాన్ని సూచించగానే ఉబ్బిపోయి, 'ఓ అదెంతసేపు! నేను గోచీలో ముళ్ళువేసే కాన్ని ఏ పిసినిగొట్టు నేత అనగలడు? రాబడి లేదుగాని, ఉంటే ఓ పెద్దకంపెనీ డైరెక్టరులా ఖర్చు పెట్టేదును. ఇక కోతలంటావా, జన్మ ఎత్తి ఒక్క అబద్ధం ఆడి ఎరగనని నన్నెరిగిన ఎలాంటి యమకోతలరాయుడైనా రాసిస్తాడు!' అన్నాడు పిడికిలితో ఎడమ అరచేతిలో కొట్టి మరీ.

పకాలున నవ్వింది పుష్ప–'భలే సాక్షులు బావా నీకు పిసినిగొట్టు, కోతలరాయుడు – యమకో.. హా...హా...హా...'.

'మీ ఆడవాళ్ళతో ఇదే తంటా Frailty thy name is woman! అని వూరికే అన్నాడా షేక్స్పియర్?'

పుష్పకి భయం వేసింది. ఎప్పుడు ఇక్కడికి వచ్చినా బావ కోటేషన్లకి సందర్భశుద్ధి లేకపోయినా విసిరేస్తూ వుంటాడు! ఒకసారి అందుకున్నాడా ఇంక అతనేం మాట్లాడినా ఏదో పుస్తకంలోని ముక్కే రాలుతుందనేది ఖాయం.

అందుకే కొంత సానుభూతి కనబరుస్తూ 'ఎండ చాలా ఎక్కువగా ఉందికదు బావా?' అనడిగింది బావ తన కోతల నాస్త్రాల్ని కాస్సేపు పొదిలో వుంచి మనుషుల్లా మాట్లాడతాడేమో అని ఆశించి.

కిట్టు నిట్టూర్చి కుర్చీలో కూలబడుతూ 'మిల్టన్ చెప్పినట్లు—జీవితం గులాబీలపాన్పు కాదు—' అన్నాడు.

'కాదులే – కోటేషన్ల కంకరగుట్ట!' అని చివాలున లేచి వంటింట్లోకి పోయి కాఫీ కుంపట్లో కాయ కిరసనాయిలు పోసి అంటించింది.

పుష్ప 'మూడ్'లు పగటి తొండ రంగులు. సహజంగా అల్లరిపిల్ల. ఒక్కొక్కప్పుడు యింటిలోనే కోపం వచ్చేస్తుంది. మరొకప్పుడు బావ కోతలు గంటలకొద్దీ వింటూ నవ్వుతూ కూర్చుంటుంది. ఆ గులాబీ ముఖంలో నవ్వు ఆవేశపు అంచుల్లో చికాకు చేసే ఎర్ర మబ్బుల్లో ఎప్పుడు కనిపించి మాయమవుతూందో చంద్రవంకలాటిది. బ్రేరి బాగుల కిట్టుకి ఈ నవ్వు పోయినే గాని, తనకోపాలకి నవ్వుకుంటూందేమో అనే అనుమానం తోచి ఉడుకుమోతుతనం కలిగి చదు. బావ బలహీనతలకి ఆమె చెప్ప చికాకు పడుతుంది. కాని ఆమెకే తెలియని ఏదో ఆకర్షణ బావలో. అతన్ని తను విడనాడితే ఏమయిపోతాడో అనే బెంగ ఆమెలో.

అతని చేసుకుంటానని లోగడ పుష్ప తండ్రితో చెప్పినప్పుడు 'వల్లకాదు వాణ్ణి కట్టుకోనంటే ఉరిపోసుకోవడమే' అని గదమాయించాడు తండ్రి.

'అలా అయితే ఉరిపోసుకుంటాను.'

'ఆఁ!!' అని కళ్ళనీ నోటినీ రెండు ఆశ్చర్యార్థకాల్లాగ సాగదీసి నిలబడిపోయాడు ఒక్కగానొక్క పిల్ల నోట ఆమాట రాగానే.

'అనగా, బావని పెళ్ళిచేసుకుంటాను.' కొంటె చూపులో మాతదుగా సిగ్గు చిలికించింది పుష్పవతి.

నవ్వకుండా ఉండలేకపోయాడు తండ్రి. అయినా గంభీరంగా ముఖం పెట్టి ఆంక్ష వేశాడు:—

'ఆ సమానం వాళ్ళింటికి వెళ్ళకేం?'

'అలాగే' అంది 'ఇంక వెళ్ళకేం? వెళ్తా' అనుకుంది లోపల...

కాఫీ కలుపుతూ వింటోంది గదిలో బావకీ మేనత్తకీ జరుగుతున్న మాటలు.

'జీతాలు – కోతి స్ట్రైకు – మూడేళ్ళ సర్వీసు – ఒక ఇంక్రిమెంటు రావాలి – మేనేజిమెంటు దగా–' మండిపడుతూ బావ యిస్తున్న ఉపన్యాసంలోని కొన్ని మాటలివి.

'కలికాలం – దేవుడు లేడూ – కాయింపెట్టు–' అంటి మేనత్త రిమార్కులు పలపాలు.

ఉన్నాడు దేవుడు వేతన నిర్ణాయక సంఘాల్లో.

'సి. ఇ. ఒ. కి కౌగిలిం పెడితే మూణ్ణెల్లో పని జరుగుతుంది. కాని ముప్పయ్యేళ్ళు సెగుసురావాలి యింకొన్నాళ్ళు–'

'అయ్యో వోడువయనా ఆ సెక్రెటరీలాటి వాడితో పేచీలు పడితేం—'

వాళ్ళలాగ అవగానే బావకి కాఫీ పట్టుకు వెళ్ళింది పుష్ప.

'చూశావా పుష్పా యీ అన్యాయం?–' అని గ్రామఫోను రికార్డు మళ్ళీ వేయబోయాడు.

యిచ్చి వెళ్ళిపోయింది.

పుష్ప వుదాసీనతతో మరింత కృంగిపోయాడు శర్మ.

ఆ వేళ పుష్ప తండ్రికూడా వచ్చాడు. ఊళ్ళోనే అయినా అతనిక్కడికి రావటం అరుదు.

కాళ్ళయినా కడుగుకోనియ్యాక మామయ్యాని కూర్చోబెట్టి ఏకస్వరం విప్పాడు శర్మ.


'...ఓ ఐదు రూపాయలు పోతే అంత బాధపడమనుకో. కాని ఏడాదికి అరవై చొప్పున ముప్పయ్యేళ్ళకీ పద్దెనిమిది వందలు పోతే గుండె నా వంటి ప్రాణాలకుంటాయా? ఆలోచించు మామయ్యా, పద్దెనిమిది వందలంటే—'

ఆరగించబట్టి భరిస్తున్నాడు. సంభాషణ మార్గాలని తంటాలు పడుతూ పుష్ప తండ్రి—

'అదేమిట్రా మీ అమ్మ అలా నీరసించి పోతోంది. యే డాక్టరుకయినా వోసారి చూపించలేక పోయావు?' అన్నాడు.

'ఎవరికో చూపించడం కర్మమేం? ఆ మధ్య డాక్టరు నాగేశ్వరరావుగారు నెల్లాళ్ళు రోజూ మనింటికి కారుమీద వచ్చి అమ్మని చూసి ఇంజక్షన్లూ మందులూ ఇచ్చి వెళ్ళేవారు. కాలేజీప్రిన్సిపాల్ జమీందారుగారి పిల్లలు నా దగ్గర చదువుకుంటున్న వాళ్ళేగా. ఆ మనోసాధకపడే అమ్మకేలా వుందని తనకే తెలిసిందని ఏ మందులూ కొనలేక వచ్చినా విజయా మెడికల్ స్టోర్సులో తన కాతా వుంచి తీసుకోమని బలవంతం చేశారు. అఫ్‌కోర్స్, మనం చాల వరకు డబ్బు పెట్టే కొన్నాం అనుకో. కాని అమ్మే నాకీ ఇంగ్లీషు మందులూ, సూదిపోటూ వద్దు మొర్రో అని గోల పెట్టింది. ఇంక దగ్గరపోరు పడలేక మానిపించేశాను డాక్టరుగారిని.'

'ఆయన కన్సల్టింగ్ ఫీజు ఎంతో వుంటాదు. బావ తంటాలుపడి నెలనెలా నిలవచేసే పాట.'



కొంటెమరదలు - కోతలరాయుడు

'అఫ్‌కోర్స్ ఆయన గొప్ప డాక్టరు. మన లాంటి వాళ్ళు ఇచ్చే ఫీజు అసలాయనకి లెక్కలోది కాదు. కాని మా యిద్దరిమధ్యా ఉన్న గొప్ప స్నేహభావం చేతనూ—'

'నువ్వు మేనత్త కొడుకువి కావడం చేతనూ—'

'ఎవరికి?' నొసలు చిట్లించాడు శర్మ.

'నాకు!'

పుష్ప తండ్రి లోలోపల నవ్వుకున్నాడు. అనసూయి ఈదదమ్మకి కమ్మలు కడుతోంది. ఇక వీడితో పెళ్ళి తప్పదనుకుంటా వెర్రి గాని!

స్కూలుకి సెలవు ఆరోజు. అంటే బావ ఇల్లు కదలడని పుష్పకి తెలుసు. ఇంటి కెవ్వరైనా రా భయం—బావ వాళ్ళని పట్టుకు పంచుతాడు—తన మూడేళ్ళ సర్వీసూ, ముసలి సెక్రటరీ పాపానికి ఒడ గట్టెం, ముందు తన ముప్ఫయి ఏండ్ల సర్వీసులో దీని ప్రభావం—వీటిమీద.

పుష్పకి చెడ్డ చికాకు వేసింది. దొడ్లోనికి పోయి పనస చెట్టుకింద కూర్చుని ఆదిపర్వం దాటున 'అబ్బాయి—అమ్మాయి' పెట్టుకుని చదువుతోంది.

ఇక్కడకూడా ఆమెకి 'భద్రత' లేక పోయింది. ఎప్పుడు చేరాడో ఆమె వెనక 'ఇది చదువుతున్నావేమిటి? టాగూరు పుస్తకం చదవక?' అన్నాడు శర్మ.

'తే బావా చదువుతాను.'

'ఇప్పుడెక్కడ దొరుకుతుంది? నిజుడు లైబ్రరి తాలూకు రెండు వాల్యూములూ చదవడానికి పుచ్చుకుని తిరిగి యివ్వలేదు. స్థానిక గ్రంథాలయసంస్థ చెయిర్మన్ నా స్నేహితుడేకదూ. అదీగాక కేబులాఖులోని కెక్కిన తర్వాత ఆ పుస్తకాలు ఎలా పోయినా మన లైబ్రేరియను అంత పట్టించుకోరు...'

'అయితే ఆ పుస్తకం నీ దగ్గర వుందన్న మాట ఇప్పుడు?'

'లేదనే చెప్పవచ్చేది. అమెరికాలో చదువుకున్న మా పింతండ్రి సవతికూతురు వసుంధర లేదూ?'

'మావయ్యగారికి లేని "సవతి పోరు" మీ పింతండ్రి కెక్కడినుంచి వొచ్చింది చెప్మా?' అని గడ్డంమీద వేలుంచుకుని సుంద్రని కళ్ళతో ఆలోచనలో పడిపోయింది పుష్ప.

'ఏదో కొంచెం దూరపు చుట్టరికం లెద్దూ. చెప్పవచ్చేదేమిటంటే ఆవిడ పెళ్ళిలో ఆవిడకి రెండుభాగాల పుస్తకమూ ప్రెజెంట్ చేసేశాను.'

'పాపం, పోనీ ఇప్పుడు మరొకటి కొను.'

'అబ్బో దాన్ని కొనడం మనతరమూ! షేక్స్‌పియరన్నట్టు "దినములమిరం జాత్". జీతాలు రవ్వంత పెరుగుతాయని కొంచెంత ఆశతో వుంటే—'

'కొంచెంత ఆశ రవ్వంతయిపోయి, రవ్వంత జీతాలు పెరగడం ఆశకి అనులోమానుపాతంలో తగ్గిపోయి—'

'నిజన్నీ వేళాకోళమే' అన్నాడు కొంచెం చిన్నబుచ్చుకుంటూ. 'డబ్బువిలువ కష్టపడి సంపాదించేవాడికి తెలుసుంది. లాభాలు బాగా కొడుతున్న ఏదైనా కంపెనీలో—ఉదాహరణకు రాయాసిమెంట్ షేర్లు కొందామంటే డబ్బు మిగల్చలేక పోతున్నాను...'

'షేర్ల మాటకేంగాని బావా చీరలూ గట్టా చూద్దాంపద' చెవేత వస్త్రప్రదర్శనానికి.

'ఓ పేపు! అక్కడ చాలా ఖరీదైనవి పెడతారు' అని జంకాడు శర్మ.

'ఖరీదైనవి పెడితే ఏంబావా? ఆ ఖరీదు చీటీపున్న కాన మేగాతిప్పించి మిగతా అంతా కళ్ళ పడుకగా చూడొచ్చుగద? రకరకాల రంగులవీ, డిజైన్లవీ... పద, బావా!'

'ధనియానం మొదలెటావ్. సరే, పద' అని మూలుగుతూ లేచాడు శర్మ.

దారిలో కర్రలవాడెదురయి లెక్క అడిగాడు.

'ఇప్పుడెక్కడికోయి? పై వారం ఇస్తాను. అసలే పెళ్ళిళ్ళతో చిక్కుగా ఉంది—' అన్నాడు శర్మ.

'పెళ్ళితో సిక్కేటి బాబూ! నిచ్చెపంలా నిలిచి కాలే ఎందుపేదు ఎస్తేను—'

'పేళు కాదోయి—'

'కావలతే అమ్మగార్ని అడుక్కుంది. సుంతరకాసుంటే రాగిసెబ్బీన్వద్దు'

'అది కాదోయి—'

'ఎవరికైనా ఓపట్ని కర్ర పడతుంటేవో గాని మీకుమట్టుకు బంగారంలాటి పసుకేసినానమ్మా. తిరగ నా కుండగోసన్నప్పుడు, ఆయన పోయినప్పుడుకూడా కర్ర పెమంటే.'

'సరి నీ కుమ్మకుపు బంగారం గానూ.' అని వాణ్ణి ఎలాగో వొదుల్చుకునే పరికి తల ప్రాణం తోక్కొచ్చింది.

'నీకు పుణ్యం ఉంటుంది ఇంకెక్కడా అప్పలాల గొడవ ఎత్తకు బావా'

'అలాగే' అన్నాడు శర్మ.

పుష్ప సంతోషించింది. అసలు కాస్సేపు యీ గొడవనుంచి బావ మనస్సు తప్పించడానికే ప్రదర్శనానికలా తొక్కొచ్చింది కాని తీరా దానుపోలుకి వెళ్ళేటప్పటికి రాః పోతే పరాభవం తప్పదనుకుంది. బావ 'అలాగే' తక్కలేక జటు.

అక్కడ శర్మతోటి మేస్టర్లు ఒకరిద్దరు కలిశారు అక్కడున్నంత సేపూ జీతాల గోలే ఆశలూ అమాయలూ కూలినవేళ్ళూ కనిపించారే మనుష్యులామెకి. ఆనందాలకి రవ్వంత చోటులేదా వీరిలా?

'ఈ చీర అంచు మాడు' బావా ఎంత బావుందో!'

'పాతికకి తక్కువుండదు.'

ఈ సంగతి తనకి తట్టనందుకు తిట్టుకుని నోరు మూసుకుంది పుష్ప.

ఆరాత్రి పుష్పకి నిద్రపట్టలేదు. ఒకటే ఉక్కగా ఉంది. పెరట్లోకి వెళ్లింది. ఆకాశం నిర్మలంగా ఉంది. ముసిముసినవ్వులు నవ్వే దూరపు ఒంటరి తారలవైపు చూస్తున్నాడు.

అనకొండ యిూలాటి గదిలో అంతకంటె ఇరుకైన ఆలోచనలతో పచార్లు చేస్తున్న బావ కిటికీగుండా కనిపించాడు.

పుష్ప హృదయం ఎందుకో కరిగి పోయింది.

'పుష్పం!' కోతగా పిలిచాడు బావ.

'ఏం భ్రమరం?' అని కిసుక్కున నవ్వింది. కిటికీ దగ్గరికి వెళ్లింది.

'పికిపిల! నీలో ఎప్పుడూ ఎంత ఉత్సాహం! ఠాగోర్ చెప్పినట్టు నాలో వేడే గానీ వెలుగు లేదు; జీవితంలో ఏదో వెలితి వున్నట్టు తోస్తోంది పుష్పం.' అన్నాడు బరువుగా నొక్కుతూ ఆమె తామర తూడులాటి చేతుల్ని.

కిటికీ గజాల్లోనుంచి అతన్ని చూస్తూ తన ప్రియుడే ఖైదులో ఉన్నంత బాధపడింది పుష్ప.

'మూడుమేలు పోస్తామంటూ ఎన్ని సంబంధాలు వచ్చినా తిరగ్గొట్టి ఇలా నీ కోసమే కాచుక్కూచున్నాను పుష్పం, ఒకటంటో రెండో మీనాన్న తక్కువిచ్చినా ఫర్వాలేదు నువ్వొప్పుకుంటే చాలు నువ్వు నా చెంతవుంటే, నా బడాయిలూ, నా డబ్బాలూ అన్నీ ఎగిరి పోయాయన్నమాటే.'

నవ్వుకుంది పుష్ప.

'షేక్స్పియరన్నట్టు పుష్పం, నీలో ఆనందం మధువుని నన్ను గ్రోలనీ, ఆనందించడం ఎలాగో పాఠాలు చెప్పు.'

'నేను మేస్టర్ని కానుగా బావా! మేస్టర్ని అయితే ఆనందం ఎక్కడిది? పేస్కేళ్లు హెచ్చు లేదని ఏడుస్తూ కూచోడమే గాని.' అని దెబ్బకొట్టి వెళ్ళిపోయింది పుష్పవతి.

మర్నాడు తండ్రి 'అమ్మాయ్' అని పిలిచాడు కూతురిని.

'ఊఁ'

'ఏమిటి నీ అభిప్రాయం?'

'మీ బడాయి కోరబావ గురించి—'

'ఓ అదా! వట్టి భయస్థుడు నాన్నా, చిన్న చిన్న విషయాలగురించి 'బెంగ' పెట్టుకుని అసలు జీవితంలో సంతోషాన్నే ఎరగని తెలివి తక్కువవాడు.'

'మాకావా మరి? నాకు మొదటే తెలుసు నువ్వలాటి దద్దమ్మని చేసుకోడానికి ఒప్పుకోవని' అన్నాడు సగర్వంగా.

విన్‌స్టన్ చర్చిల్ బ్రిటను ప్రధానిగా ఉంటున్నప్పుడు ఒకసారి ఒక పిచ్చాసుపత్రిని తనిఖీ చేయటానికి వెళ్లాడు. ఆ ఆసుపత్రి అధికారులతో మాట్లాడిన తరువాత, అప్పుడే డిశ్చార్జి అయిన ఒక రోగిని కలుసుకుని చర్చిల్ ఏవేవో ప్రశ్నలడిగాడు. రోగి ప్రతి ప్రశ్నకీ నిదానంగా సమాధానం చెప్పాడు. ఆఖరున అతను వెళ్లిపోబోతూండగా చర్చిల్ ఆ రోగికి తానెవరైనదీ తెలుసునో లేదో తెలుసుకోవటానికి చమత్కారంగా "నేనెవరో తెలుసా" అనిఅడిగాడు. ఆ రోగి రెండుక్షణాలపాటు చర్చిల్‌ని ఎగాదిగా చూసి "తెలీదు" అని పెదిమలు చప్పరించాడు. చర్చిల్ నగర్వంగా చిరునవ్వునవ్వి "నేనే ప్రధాని చర్చిల్‌ని. నన్ను గుర్తుపట్టలేదా?" అని అన్నాడు. వెంటనే ఆ రోగి కాస్త పొడిగా నవ్వి "ఓ ముసలాయనా నేను కూడా యిదివరకు నీలాగే "నేనే నెప్లన్‌ని" అంటూ తిరిగేవాడిని. ఈ ఆసుపత్రిలో చేరింతరువాత నా తిక్కను పూర్తిగా కుదిర్చేశారు. నువ్వుకూడా వెంటనే యిక్కడచేరు. నువ్వు చర్చిల్‌వో కాదో తేల్చేస్తారు" అని చక్కాపోయాడు!

ఎ. వేణుగోపాల్ రెడ్డి,

బొంబాయి

'అదికాదు నాన్నా.' అంది దృఢంగా పుష్ప.

'ఏఁ?' అని తెల్లబోయాడు తండ్రి గర్వం పోరతిరస్కారమై, అనుమానం చాప కింద నీళ్లు కాగా.

'బావ బలహీనుడేగాని చెడ్డవాడు కాడు. ఏవో చదవాలన్న ఆశయం — చదవలేని నిరుత్సాహం; గొప్పవారి స్నేహం కోసం ఆరాటం. డబ్బు కూడబెట్టాలన్న తాపత్రయం — రెంటిలో ఏ ఒకటీ పొందడానికి సామర్థ్యం లేదాయె. అతను కోతలు కోస్తాడంటే, ఈ తీరని కోరికలు తీరినట్టు తృప్తి పడడానికి మాత్రమే...'

'ఇంతకీ ఏమంటావు?—'

'నేనతన్ని చేసుకుంటాను.' అంది తడుముకోకుండా పుష్ప. 'అతని జీవన మరుభూమిలో ఆనందవర్షం కురిపిస్తాను. నా అవసరం లేనివాళ్ళు నాకు వద్దు—' అనికూడా అనాలనుకుంది గాని, సిగ్గుపడి వూరుకుంది.

తర్వాత పుష్ప తండ్రి చెల్లెలితో 'పిల్లలు ఇష్టపడడం మాటకేం గాని అసలు నీకే ఈ సంబంధం యిష్టం లేదనుకుంటాను.' అన్నాడు, పెళ్ళిమాటలు ప్రారంభిస్తూ.

కొడుకు ముఖం చూసింది తల్లి. 'ఇష్టం లేకపోవడానికేముందిలే. వాడికి నచ్చిందిగా. పిల్ల బంగారపు బొమ్మలా వుంది గాని—'

'బొమ్మలా నోరు మూసుకు పడి వుండదు.' తలుపుచాటునుంచి పుష్ప నవ్వు.

'మాకావా దాని విరగబాటు' నవ్వుతూనే అంది శర్మ తల్లి.

వాతావరణం చాలా బాగుందనుకున్నాడు శర్మ. 'ఎందుకులే అమ్మా. ఆడవాళ్ళు నోరుమూసుకుని చెప్పినట్టు వినేలా చేసుకోవడం అతి సులభం.' అన్నాడు.

'ఎవరు చెప్పారు బాబోయి ఇది? షేక్స్పియరా, టాగూరా?'

'ఎవ్వరూ కాదు. మనమే!'

'శర్మగారి జీవితంలో నూతన శకం.'

★



ప్రాగ్యాం జపానులో సెంతారో అనే ధనికుడుండేవాడు జీవించి నన్నాళ్లు జీవితాన్ని పూర్తిగా అనుభవించాలని, డబ్బుంటే సుఖం దానంతట అదే వస్తుందని అతని నమ్మకం. అందుకని ఇష్టంవచ్చినట్లు డబ్బు ఖర్చుచేస్తూ ఎప్పుడూ భోగాల్లో మునిగి తేలేవాడు. జపానులో కల్లా గొప్ప వంటవాళ్ళను రప్పించి రోజుకొకరకం వంటకం చేయించి తినేవాడు. అతనికి పువ్వులంటే చాలా ఇష్టం. అతని ఇంటి వెనక ఉన్నంత చక్కని పూలతోట జపానులో ఇంకెక్కడా లేదు. అతను నాట్యం అంటే చెవికోసుకుంటాడు. అందుకని అందగత్తెలైన నాట్యగత్తెలను పిలిపించి ఎప్పుడూ నాట్యాలుచూస్తూ ఆనందించేవాడు. ప్రకృతి సౌందర్యం చూస్తూ గంటల కొలదీ గడపగలడు. వసంత కాలం రావటంతోనే అతడు తన పడకగది కిటికీవద్ద కూర్చుని దూరాన మైదానం చివర కనిపించే ఫుజీ పర్వత శిఖరంచూస్తూ వినోదించేవాడు.


ఇలా పనీ పాటా లేకుండా, పాటలు వింటూ, ఆటలు కంటూ, కడుపునిండా తింటూ కూర్చుంటే శరీరానికి వ్యాయామం ఏముంటుంది? తిన్నది అరగక ఒకరోజున మంచం పట్టాడు. వైద్యుడు వచ్చి చూసి, "ఇలా ఊరికే కదలకుండా ఉంటే, అజీర్ణ వ్యాధితో చనిపోతావు" అని హెచ్చరించాడు.

చావుమాట వినేసరికి సెంతారో గావుకేక పెట్టాడు. ఇంత అందమైన జీవితం వదిలిపెట్టి చనిపోవట మెలా? అని దిగులుపుట్టింది.

జబ్బు నయంకాగానే సెంతారో శాస్త్రగ్రంథాలు అడ్డమైనవీ చదవటం మొదలుపెట్టాడు. ముఖ్యంగా మృత్యువును జయించి చిరంజీవులైన వారినిగూర్చి పరిశోధనలు చేశాడు. వాళ్లలాగ తనుకూడా అమరత్వం పొందాలని ఆశపడ్డాడు. ఒక గ్రంథంలో అతడు జోఫుకూ అనే ఋషినిగూర్చి చదివాడు. ఆ ఋషి 'నిత్యయౌవనం' అనే పేరుగల ఔషధజలం త్రాగి చావును జయించాడు. అసలా జోఫుకూ ఎవరు?

పూర్వం ఒక చైనా చక్రవర్తి మృత్యువును జయించటంకోసం తన మంత్రి జోఫుకూ అనేవాణ్ణి
మృత్యుంజయ ప
రమ్మని పంపించాడ
దేశాలు తిరిగి చి
ఫుజీ పర్వతంవద్దకు
పర్వతంమీద కొం
యుగయుగాలుగా
కుంటూ ఉన్నారనీ,
యౌవనం" అనే
జలుండేదని, అది
వారికి చావు లే
జోఫుకూ వారిని
కూడా అమృతజల
ఉండిపోయాడని,
ఉన్నాడని జనం
టారు.

ఈ కథ చదివే
ఉత్సాహంగా
జయా!" అంటూ
న్నాడు. మాటా
మర్నాడు ఒంటరిగా
నికి బయలుదేరాడు.
కిటికీలోంచి చూ
ఉన్నట్లు కనిపించేది
వటం మొదలుపెట్టే
లాగా ఆ పర్వతం
న్నట్లు తోచింది.



...జీవితం

...్యం తెలుసుకు
...ం. జోఫుకూ దేశ
వరకు జపానులో
... వచ్చాడు. ఆ
...దరు మహర్షులు
...పస్సు చేసు
వారివద్ద "నిత్య
పేరుగల అమృత
...్రాగటంవల్లనే
...ద ని విన్నాడు.
దర్శించి తను
...్రాగి అక్కడే
...స్పటికీ అక్కడే
...థలు చెప్పుకుం

...రికి సెంతారో
"జై మృత్యుం
లేచి నుంచు
ముల్లె సర్దుకుని
...ఫుజీ పర్వతా
...తన పడకగది
...స్తే దగ్గరగా
...గాని, తిరా నడ
...రికి ఎండమావి
...హరం అవుతు

అలా చాలారోజులు నడిచినడిచి, మొత్తానికి పర్వతపాదం చేరుకున్నాడు. కొంతదూరం ఎక్కేసరికి, కొండచరియలమీద కట్టెలవాడొకడు కనిపించాడు. "అబ్బీ! ఇక్కడెవ్వరైనా ఋషులున్నారా?" అని సెంతారో అడిగాడు. వాడు "ఎవరూ లేరు" అని జవాబుచెప్పినా, వాడు కట్టెలవాడు కనక, కట్టెలుతప్ప వాడి దృష్టికి మనుషులు కనిపించరని నిశ్చయం చేసుకుని సెంతారో ముందుకు సాగిపోయాడు. శిఖరంపైకి ఎక్కేసరికి అక్కడొక పాడుపడిన దేవాలయం కనిపించింది. సెంతారో సాహసించి లోపలికి వెళ్ళాడు. లోపల ఒకచోట "జోఫుకూ" అని వ్రాసి ఉన్న విగ్రహం కనబడింది. వెంటనే సెంతారో ఆ విగ్రహానికి మోకరిల్లాడు. ఆ విధంగా ఏడుపగళ్లు ఏడు రాత్రులు మోకరించి ప్రార్థించాడు.

ఏడవరోజు అర్ధరాత్రి విగ్రహం జీవచైతన్యంతో కదిలింది. చీకటిగా ఉన్నా, జోఫుకూలో ఉన్న ఏదో కాంతి ఆ చీకటిని పోగొట్టింది.

"లే నాయనా!" అని పిలిచాడు జోఫుకూ. "నువ్వు నిత్యయౌవనం అనేఅమృతంకోసం ప్రార్థన చేశావు. బాగానే ఉంది, కాని అది నీకు నేనివ్వలేను. ఒక సహాయం చెయ్యగలను. ఇక్కడికి చాలాదూరంలో అమరభూమి అనే ఒక దేశం వుంది. నిన్ను అక్కడికి పంపిస్తాను అక్కడివారికి చావులేదు. ఎన్ని యుగాలయినా నిశ్చింతగా జీవించవచ్చు."

సెంతారో అక్కడికి వెళ్ళటానికి ఆత్రపడ్డాడు. జోఫుకూ అతనికి మడతపెట్టిన ఒక కాగితం ఇచ్చాడు "ఇది నిన్ను అక్కడికి తీసుకుపోతుంది" అని చెప్పాడు.

సెంతారో ఆ కాగితం తీసుకుని విప్పాడు. అది ఒక పక్షిఆకారంలో కత్తిరించబడి ఉంది. చూస్తూ ఉండగానే ఆ కాగితపు పక్షి పెద్దదైంది. బ్రహ్మాండమైన గండభేరుండపక్షిగా తయారై, రెక్కలార్చటం మొదలెట్టింది. సెంతారో దానిమీద కెగిరి కూర్చున్నాడు. అదిఅలవోకగా ఆకాశంలో కెగిరిపర్వతానికి ప్రదక్షిణం చేసి సముద్రంవైపు ప్రయాణం చేసింది. సముద్రం మీదుగా చాలా రోజులు ప్రయాణం చేసింది. అది కాగితపు

★ అందమైన జీవితం ★

పక్షి గనుక దానికి ఆకలిదప్పులు లేవు. దానిమీద కూర్చున్న సెంతారో తనుకూడా కాగితం అంత తేలిక అయినట్లు తోచింది. చివరకి వారు ఒక విచిత్రమైన దేశం వచ్చారు. అదే అమరభూమి. గండభేరుండం ఆ దేశంలో దిగింది. చూస్తూండగానే అది చిన్నదయిపోయి, తనంతట తనే మడతపడి సెంతారో చేతిలోకి వచ్చింది. దాన్నతడు జేబులో దాచుకున్నాడు.

అమరభూమిలో అంతా పచ్చ పచ్చగా ఉంది. ఎప్పుడూ చిగురుటాకులు వేస్తూ, పువ్వులు పూస్తూ చెట్లు కలకలలాడుతున్నాయి. పిట్టలు కిలకిలలాడుతున్నాయి. అక్కడ ఎప్పుడూ వసంతకాలమే ఉన్నట్లు హాయిగా ఉంది. ఆ హాయి చూస్తే సెంతారోకు కూడా హాయి అనిపించింది. కాని అక్కడ తిరుగాడుతున్న మనుషులను చూస్తే మటుకు దిగులుగా ఉన్నట్లు, ఏదో పోగొట్టుకున్న దాన్ని వెతుకుతున్నట్లు, రావలసిన దానికోసం ఎదురు చూస్తున్నట్లు కనిపించారు. అడవుల్లో తిరుగుతూ అడ్డమైన మొక్కలు పీకి, ఎక్కడన్నా విషం ఉంటుందేమో అని తింటున్నారు. కొండలమీంచి దూకటం, నదిలో లోతుకు పోవటం చేస్తున్నారు. కాని వారికి చావు రావటంలేదు. క్రమంగా సెంతారో వారిభాష నేర్చుకున్నాడు. వారికి మృత్యువు లేని ఆ అనంతజీవితం విసుగు పుట్టినట్లు, చావుకోసం తహతహలాడిపోతున్నట్లు తెలుసుకున్నాడు. "వెర్రివాళ్ళు" అని నవ్వుకుని సెంతారో హాయిగా ఇష్టము వచ్చినట్లు తింటూ తిరగసాగాడు. మళ్ళీ కోటీశ్వరుడయ్యాడు. ఇదివరకు లాగానే ఖర్చుచేస్తూ, జీవితం అనుభవిస్తున్నాడు.

అలా ఒక నూరేళ్ళు గడిచాయి. నూరేళ్ళపాటు ఏ మార్పూ లేని జీవితం అనుభవిస్తుంటే ఎలాంటి వారికయినా విసుగు పుడుతుంది. సెంతారోకు కూడా అలాగే జీవితంపై విరక్తి కలిగింది. 'మళ్ళీ జపాను వెళ్ళిపోతే బాగుండును, అక్కడ హాయిగా చనిపోవచ్చును' అని ఎన్నోసార్లు అనుకున్నాడు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క యుగంగా గడుస్తోంది.

చివరి కొకరోజున పిచ్చెక్కిన వాడిలాగ అడవిలోకి పరుగెత్తుకుపోయి ఒకచోట కూలబడి "ఓ జోఫుకూ! మహాత్మా! ఇక నీవే నాకు దిక్కు. ఎలా విడిచిపెడతావో ఈ దిక్కు! నాకిచ్చిన ఈ మృత్యుంజయ వరం ఉపసంహరించుకో. నాకు చావు వచ్చేట్లు చెయ్యి," అని ఎలుగెత్తి ప్రార్థించాడు.

> **ప్రాసక్రీడలు**
>
> వసంత కాలము వచ్చింది
> అనంత శోభను.........
> పువ్వులెన్నో విరిశాయి
> తుమ్మెదలెంతో.........
> పండువెన్నెల కురుస్తుంది.
> సంతోషం వెల్లి........
> అమ్మ పాడుతుంది జోల
> పాప చేయకుండా.........
>
> —'రాగ రంజిత'
>
> (పాదాలు పూర్తిచెయ్యండి)

అతడీ ప్రార్థన చెయ్యగానే అతని చొక్కా జేబులో ఏదో కదిలింది. కాగితం పక్షి ఇన్నాళ్ళు అక్కడే వుంది. అది ఇప్పుడు ఎగిరి బయటికి వచ్చి చేతిలో వాలింది. తనంతట తనే విచ్చుకుని పెద్దదైంది. సెంతారో దానిమీద కెగిరి కూర్చున్నాడు. అది రెక్కలల్లార్చి ఆకాశవీథిలో కెగిరి ప్రయాణం సాగించింది. క్రిందటిసారి ప్రయాణంలో చావును జయించబోతున్నానని ఎంత సంతోషపడ్డాడో, యిప్పుడు జపాను వెళ్ళి, చావబోతున్నానని అంత సంతోషపడ్డాడు.

అలా కొన్ని రోజులు వారు సముద్రం మీదుగా ప్రయాణం చేసి చివరికి తీరం చేరుకోబోతున్న సమయంలో హఠాత్తుగా గొప్ప తుపాను వచ్చింది. ఆ వర్షంలో కాగితం పక్షి పూర్తిగా తడిసిపోయింది. సెంతారో దభీమని సముద్రములో పడిపోయాడు.

అంతసేపు చావును కోరుకుంటున్న సెంతారో తీరా చనిపోతానేమోనని భయంతో గావుకేకలు వేస్తూ రక్షించమని పేరు పేరునా దేవతలను ప్రార్థించాడు. ఆ ప్రార్థన విని దేవతలకు బదులు ఒక పెద్ద తిమింగిలం అతన్ని చేరవచ్చింది. అది నోరు తెరిచి అతన్ని మింగబోతుంటే—చెప్పలేనంత భయంతో కెవ్వున కేక వేశాడు.

ఆ కేకతో అతడు నిద్ర మేలుకున్నాడు. కల కరిగిపోయింది. కళ్లు తెరిచి చూసేసరికి అతని పక్కన ఒక వృద్ధసన్యాసి ధ్యాన నిమీలిత నేత్రుడై కూర్చుని ఉన్నాడు. సెంతారో అతని యెదుట సాష్టాంగ

(55-వ పేజీ చూడండి)

రాబిన్ హుడ్



(గతవారం తరువాయి)

9

పగలు పొడుగై పగలు రేపిన
దగా సెగకు కరిగిపోయెను
దిగాలై గుండియల్ జారిన
పుడమి వాలక తెగిపోయెను

కడతి పుడమికి ఎడతెగని భారం
పట్టినట్టుగ ముసురు పట్టెను
వాగువంకలు పొరలి పారెను
ఊరులు హెచ్చెన్

కొండదన్నులగములతోను
కారుమబ్బులు కదలివచ్చి
కుండపోతగ కురిసి వానలు
చల్లబడె నడపుల్.

వేసవి వెళ్ళి వానాకాలం వచ్చింది. వచ్చినంతగ్గి అడవిలో పచ్చదనం హెచ్చింది అడవిదారిలో జల్లు వానలు -జల్లుగాలులు- భలేహాయిగా వుంది. భూమి చల్లబడింది.

కాని షెరీఫ్ మంట చల్లారలేదు. రాబిన్ హుడ్ గుండెలో వేడి వాడి తగ్గలేదు.

ఇలా ఉండగా ఒకానొకరోజున; కారుమబ్బులు పగటినే గాఢంగా కమ్ముకుంటున్న వేళ—డన్ కాస్టర్ పులి డేవిడ్ పరుగు పరుగున వచ్చి 'దొరా! దొరా! ఓనాయకా' అని ఎలుగెత్తి కేకలు పెట్టాడు. ఆ కేకలు విని దండులోంచి పొదల్లోంచి బయటికి వచ్చారు. 'ఏమిటి సంగతి' అన్నాడు రాబిన్ ఆదుర్దాగా.

డేవిడ్ నిట్టూర్చి బాధగా యిలా అన్నాడు.

'ఏముంది నాయకా. ఈ వార్త చెప్పాల్సివస్తుందని నేనెన్నడూ అనుకోలేదు మనలో పెద్దవాడు, ప్రేమగలవాడు అయిన విల్ స్కార్లెట్ శత్రువు చేతికి చిక్కాడు' అన్నాడు. పిడుగుపడ్డంతపని అయింది. రాబిన్ కంట నీరు గిర్రున తిరిగింది.

శుభశ్రీ

మళ్ళీ డేవిడ్ ఆదుర్దాగా చెప్పాడు. "పొద్దున యిద్దరం నేతబట్టలు ఖరీదు చెయ్యటానికి నాటింగ్ హాం వెళ్ళాం. కనిపెట్టిన షెరీఫ్ మనుషులు పసిగట్టి విల్ స్కార్లెట్‌ని పట్టుకున్నారు. ఇంకేముంది కోటలో బంధించారు. ఇవాళ రేపొద్దున ఏడు గంటలు కొట్టగానే మన ప్రియమిత్రుణ్ణి ఉరికంబం ఎక్కించి ఉసురుతీసేస్తారు." అంటూ కంటనీరు పెట్టాడు

'ఇంకా మాదమి సమయం ఉండి మన వాణ్ణి దక్కించుకోలేకపోతే అవమానం మీదకాదు—నాది. మీరు వచ్చినా రాకపోయినా నేనైనా వెడతాను. వస్తాను నేస్తంతో జోస్తిగా వస్తాను లేకపోతే నేనూ చస్తాను. వస్తా' నంటూ రాబిన్ వేషం మార్చి విల్లంబులు తీసుకుని సింహంలా బయలుదేరాడు. అలాగే అతనితో ఆయుధాలు తీసుకుని బలగమంతా బయలుదేరింది. ఏమైనాసరే విజయమో వీరస్వర్గమో తేల్చుకోవా లనుకున్నారు అంతా. కత్తులు సరాయుధాలంతా సిద్ధంగా తయారయ్యారు. ఉద్రేకంతో పాటపాడుకుంటూ అడుగులు వేస్తున్నారు.

విల్ స్కార్లెట్‌ని బందిగా పట్టుకోడంతో పరిగెత్తా పరిగెత్తా ఒక ఊరంగడ అయిపోయింది! 'రాబిన్ ముఠాలో దొంగను పట్టుకున్నార్ట' అని ఒకటే గోలగోలధ్వని ఎక్కడ చూసినా

ఇలా వెళ్ళిన రాబిన్ హుడ్ ముఠా చిట్టడవిదాటి పోకుండా ఓ చోట ముకాం వేసింది. బుడబుడా ముందుకు పోతే అసలుకు మోసంవస్తుంది. అందుకని శక్తికి యుక్తిని కలిపి పౌరుషం, పట్టుదల మిళాయించి వెనకడుగు, పిరికితనం తీసినే స్తేగానీ లాభంవుండదని గ్రహించాడు రాబిన్!

అసలు సంగతేమిటో సాంతం తెలుసుకొని, వీలయితే కోట గోడదూకి రాత్రికిరాత్రే విల్‌ని విడిపించే ఏర్పాటుచూడాలని ఆలోచించాడు రాబిన్.

అప్పటికి బాగా చీకటి పడింది. కాని నాటింగ్ హాం మాటుమణగ

లేరు. రాబిన్ హుడ్, లిటిల్ జాన్, విల్ స్కార్లెట్, డేవిడ్ నలుగురూ కలిసి ఊళ్ళోకి వెళ్ళారు. షెరీఫ్ కోట చుట్టూ కాపలా కట్టుదిట్టం చేశాడు. పిట్టనూరడానికి వీలులేకుండా మెట్టు మెట్టుకీ మలుపు మలుపుకీ భటుల్ని బల్లాలతో యుద్ధానికి సిద్ధంగా ఉంచాడు.

రాబిన్ హుడ్ కోట చుట్టూ తిరగట్లాడి సందుకోసం చూశాడు. ఏమీ లాభం లేకపోయింది. చుట్టూతా చీకటి గీపురు గావురుమంటోంది. ఆకాశంలో కారుమేఘాలు గర్జిస్తూ భయపెడుతున్నాయి. సన్నగా తుంపర కూడా మొదలయింది.

చప్పున చెప్పుకోండి!

(ఇక్కడ కొన్ని పేర్లూ, ఎదురుగా బ్రాకెట్లో అవి యేమిటో యివ్వబడ్డాయి. ఇవతలిదాన్నిబట్టి అవతలిదాన్ని కనుక్కోటం మీ నేర్పు!)

(1) మెడగాస్కర్ (జలసంధి, ద్వీపం, ద్వీపకల్పం).

(2) కోల్బర్ట్ (అమెరికాలో ఒక రాష్ట్రం, లూయీ 14 ప్రభుత్వంలో మంత్రి, ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు.)

(3) ఖిలాఫత్ (మొగల్ రాజుల దుర్గం, ఒక రాగం, ఒక ఉద్యమం.)

(4) పాల్కురికి సోమనాథుడు వ్రాసిన గ్రంథం (బసవ పురాణం, బసవోదాహరణం, పండితారాధ్య చరిత్ర)

(5) పరమేష్ఠి అంటే (బ్రహ్మ, విష్ణువు, శివుడు, ఒక యాగం).

(6) మనీలా (గాంధీజీ పుత్రుడు, ఒక కావ్యనాయిక, ఫిలిప్పైన్స్ రాజధాని, సినితార.)

(జవాబులు 64-వ పేజీలో)

రాబిన్ హుడ్ ఒంటరిగా బజారు మలుపున నక్కి చూస్తున్నాడు. ఆ దారిన ఓ ముసలమ్మ, వెక్కి వెక్కి ఏడుస్తూ ఓ పద్దెనిమిదేళ్ళ చక్కని చుక్క వెళుతున్నారు. అదేమిటో ఆ ఏడుపెందుకో రాబిన్ హుడ్‌కి అర్థం కాలేదు. తెలుసుకోవాలనిపించింది. వెంటనే లేచి దీపాల క్రీనీడలో వాళ్ళ వెంట వెళ్ళి వెళ్ళి ఓ చిన్న వీధికి చేరాడు రాబిన్ హుడ్. తలిమ్మా వాళ్ళను వెనకాలే రమ్మన్నాడు.

అలా వెళ్ళి వెళ్ళి ఆ ముసలమ్మ, ఆ అమ్మాయి ఒకయింట్లోకి ఇంట్లోకి వెళ్ళారు. రాబిన్ హుడ్ కిటికీలోంచి చూస్తున్నాడు. లోపలికి పోగానే ముసలమ్మ దీపం పెద్దది చేసింది. ఆ వెలుగులో పొడుగ్గా నీడలా ఉన్న అమ్మాయి బంగారు బొమ్మలా మెరిసిపోయింది. రాబిన్‌కు ఏదో చెప్పరాని ఆనందం కలిగింది. ఏవేవిటో గబగబా జ్ఞాపకం వచ్చాయి. గుండె గుబగుబలాడి గబగబ కొట్టుకుంది. నాటింగ్‌హాం విల్లంబులపోటీకి తాను పోతానన్నప్పుడు, పరగణాలో తన సొంతవూళ్ళో నాటి మాటలు ఏవో అతని చెవుల్లో మళ్ళీ వినిపించాయి. పరగణా పోటీలో బంగారు బాణం గెల్చుకున్న నాటి సంబరంలో దీపంలా క్షణం కంటికి కనిపించి మాసిపోయిన అమ్మాయి కూడా అతన్ని మనస్సులో పలకరించింది. ఇప్పుడు చూసిన యీ అమ్మాయీ, ఆ యిద్దరు అమ్మాయిలూ ముగ్గురు కాదు. ఒక్కళ్ళే! ఆ ఒక్క అమ్మాయీ ఈ అమ్మాయేనా!!

రాబిన్ హుడ్ పల్లె విడిచి చాలా కాలం గడిచిపోయింది. తాను నాటింగ్‌హాం పోటీకి పోతానన్నప్పుడు తనతో సరదాగా ఆడుకుంటూన్న మేరియన్ అనే పిల్ల 'వద్దు రాబర్ట్, నా మాట విను. నువ్వు లేకపోతే నాకు ఏమిటోగా ఉంటుంది. చీకటిగా, చికాగ్గా ఉంటుంది. నువ్వు నేను హాయిగా మనవూళ్ళో ఇలాగే ఉండిపోదాం. నువ్వు పోటీకి పోవద్దు. నాకెందుకో భయంగా ఉంది—' అని జాలిగా బతిమిలాడింది. అప్పుడు ఆ అబ్బాయికి జాలైతే వేసింది గాని, పోటీకి పోవాలనే ఆశ మాత్రం పోలేదు.

“మన్నాలా అంటే నేపోనేను. నాకు వెళ్ళాలని ఉంది. పరగణా అంతా పేరు మోగిపోతుంది. బోలెడు డబ్బు వస్తుంది. నన్ను పోటీకి పోనిస్తే నీకో మాంచి బహుమానం తెస్తాను—' అంటూ మురిపించి వెళ్ళిపోయాడు ఆ అబ్బాయి. సహజంగా మళ్ళీ తిరిగివద్దామనుకున్నాడు. తన స్నేహితురాలిని హాయిగా పెళ్ళి చేసుకుని సుఖంగా కాలం గడపాలనుకున్నాడు. ఆ అనుకున్న అబ్బాయి పేరు రాబర్ట్ ఫిట్జూత్! పరగణాలో ఒక రైతు కుటుంబంలో పుట్టాడు. పుడుతూనే బాణం పట్టాడు. ఎన్నడూ గురి, బరీ తప్పలేదు. 'తప్పితే మన పేరు రాబర్టు

రాబిన్ హుడ్

ఫిట్ జూత్ కాదు' అనేవాళ్ళ పోటీ వాళ్ళతో బింకంగా 'నే పోటీలో నెగ్గకపోతే మారు పేరు పెట్టి పిలవండి' అన్నాడు.

తాను అనుకున్నది ఒకటైతే దేవుడు మరొకటి తలిచాడు! అతని బాణం గురి తప్పింది. అడవి కాపు ప్రాణం తీసింది. తన ప్రాణం మీదికి తెచ్చింది. పరిగెత్తా పోటీకి పోలేక పోయాడు. దాంతో నెగ్గలేక పోయాడు. అడవిలో తల దాచుకో వలసి వచ్చింది. నిజంగానే బతుకే గాడి తప్పింది. అతని మాట తప్పింది. పేరు మారింది. రాబర్టు ఫిట్ జూత్ రాబ్-ఇన్-హుడ్ అయ్యాడు. అతనిలో దోస్తాలు ఇతను తన పేరు చెప్పక పోయేసరికి ఆ పేరు పెట్టారు. మాట పోయింది. పేరు మారింది కాని మనసు పోనూ లేదు. మారిపోనూ లేదు. తన మనసు లోంచి ఏదో పొంగు కొచ్చింది. ఇప్పుడు తను చూసిన అమ్మాయి— తన స్నేహితురాలు మేరియన్ అని తెలుసుకున్నాడు రాబిన్ హుడ్!

లిటిల్ జాన్ని, ఇతరులను వాకిట్లో కాపలా ఉంచి తను ఇంట్లోకి వెళ్ళాడు. మారు వేషం తీసి, 'మేరియన్' అని పలకరించాడు. ఆ అపరంజి బొమ్మ అతన్ని చూసి ఆశ్చర్యపోయి, ఆనందంలో మునిగిపోయి ఎందుకో అతనిమీద వాలిపోయి, వెక్కి వెక్కి ఏడ్చింది. ముసలమ్మ కూడా ముసిముసి నవ్వులు నవ్వుతుంది.

'ఎందుకింకా కన్నీళ్ళు?' రాబిన్ కన్నీళ్ళు తుడుస్తుంటూ అడి

'ఆ కన్నీళ్లు కొన్నేళ్ళపాటు కారకుండా కమ్ముకొచ్చావుగా, ఇహ అవి కన్నీళ్ళు కావు కమ్మని నీళ్లే— అదంతా నిన్ను చూసుకున్నపోయి' అంది ముసలమ్మ. మళ్ళీ వెంటనే "మనవడా నీ కన్నీళ్ళ మాటేమిటి" అంది కులుకుతూ.

రాబిన్ ఉలిక్కిపడి 'ఎబ్బే ఇవి కన్నీళ్ళు కావు...ఇవి వాన్నీళ్ళు. కంట్లో పడ్డయ్ అంతే' అన్నాడు మేరియన్ ఒక్కసారి పక్కున తళుక్కున నవ్వింది. రాబిన్ కళ్లు మిరుమిట్లయినాయి.

'ఇంతకూ ఏమిటి ఏడుస్తూ వస్తున్నారిద్దరూ' అదేమిటో దబ్బున చెప్పేయండి. నేస్తం చిక్కున పడ్డాడు. షెరీఫ్‌కి, నాకూ చుక్కెదురు. నావాణ్ని బక్కవాణ్ని పట్టుకున్నాడు. వాణ్ణి విడిపించి వీణ్ణి దక్కించాలి. చాలా పనుంది దబుదబ్బున చెప్పేయ్ సంగతేమిటో' అని అడిగాడు రాబిన్‌హుడ్.

మేరియన్ కథ ముసలమ్మ చెప్పింది. రాబర్ట్ పారిపోయి రాబిన్ అయిపోయాక ఈ రాబిన్ ఆ రాబర్టేనని తెలుసుకుని మేరియన్ అతన్ని తప్ప మరొకణ్ణి పెళ్ళి చేసుకోనని పట్టుపట్టింది. తాగుబోతు తండ్రి 'దొంగకి భర్తే పిల్లనివ్వనని— మాంచి సంబంధం' అంటూ మరో తాగుబోతు జమీందార్‌ని తెచ్చాడు. ఆ దొంగని భర్తే చేసుకోనని పారిపోయివచ్చిన మేరియన్‌ని తను కాపాడినట్లు చెప్పింది ముసలమ్మ!

కథవిన్న రాబిన్ గట్టిగా ముసలమ్మని కౌగలించుకుని 'భలే పనిచేశావు ముసలమ్మా. నన్ను బతికించావు ఇహ నువ్వు చచ్చిపోయినా ఫరవాలేదు' అన్నాడు ఆనందంతో కులాసాగా.

మళ్ళీ వస్తానని 'అడవికి వెళ్ళిపోదామని' చెప్పి జట్టుతో గుట్టుగా ఊరువిడిచి అడవి పొలిమేరలో తన దండును చేరాడు రాబిన్‌హుడ్.

మర్నాడు పొద్దున్నే షెరీఫ్ భరతంపట్టాలి. అందుకు అందరూ సిద్ధంగా ఉన్నా బద్ధకంగా ఆ రాత్రికి నిద్రపోయారు.

(ఇంకా వుంది)



హరివంశము

హారీత శివశర్మ

బృందావన విహారపర్వం - 6

"సమిన్ద్రగర్దభః సమ్మృణ"

[హే ఇన్ద్ర! గర్దభం సమ్మృణ మారయేతి
మంత్రపదార్థః - నీలకంఠ దీక్షితులు]

కాళీయుని మర్దనం సంగతి ఆనోట ఆనోట వ్యాపించిపోయింది.

మధురలో కంసుడు చారులవలన ఈవృత్తాంతాన్ని విని అప్రతిభుడై పోయినాడు. అధిక భయగ్రస్తుడై పోయినాడు. శ్రీకృష్ణుని ఎవరికీ ఇతని ఆగడం సహించరానిదిగా వుంది ఇంతవరకు తన రహస్యానుచరులలో పూతనను, శకటుణ్ణి కాలకలిని, ఈ కృష్ణుడు తన పొట్టను పెట్టుకున్నాడు. కాళీయుణ్ణి దండించి యమునా హ్రదంలోంచి బయటికి వెడలనడచినాడు. కృష్ణునితో తాను సాగిస్తున్న ఈ ప్రచ్ఛన్న యుద్ధంలో తనకు విజయం అన్నది కన్పించడంలేదు. నిజంగా ఈ కృష్ణుడెవాడు? దేవకి అష్టమ గర్భమా? ఈ అనుమానంలో కంసుడు వేగిపోయినాడు. అయితే, ప్రత్యక్షంగా తాను చూచిన విషయాన్ని కాదనడం ఎట్లా? దేవకి అష్టమ గర్భంగా స్త్రీ శిశువు ఉదయించింది. వింధ్యవాసినీదేవి ఉదయించింది. ఆమెను తాను అపచారం చేశాడు. ఆమె తన్ను శపించింది. ఆ శాపం ఈ విధంగా పరిణమిస్తుందని కంసుడు అనుకోలేదు. దేవకి అష్టమ గర్భం కాని గర్భం తన్ను తేరిగూడా చూడలేదు. అయితే ఈ కృష్ణుని ఉదంతం ఏమిటి? నందగోపునికి ఇట్టి పుత్రుడు పుట్టడం ఏమిటి? తన్ను చంపగల్గింది నందగోపనందనుడు కాడుగదా? బలరాముడనే శిశువు రోహిణీగర్భం అని తేలిపోయింది. ఆ సంగతి నారదుడే చెప్పినాడు రోహిణీగర్భంవల్ల తనకు మృత్యువులేదు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? ఈ కృష్ణుడు ఎవరని తేల్చాలి?

కంసునికి ఏమీ పాలుపోలేదు. అతడు తన రహస్యచారులను పిలిపించి రహస్యంగా మంతనాలు చేశాడు ధేనుకుడు, ప్రలంబుడు, అరిష్టుడు, కేశి మొదలైన దానవులంతా ఆ మంతనాలకు వచ్చారు. ఇప్పుడు వారికి కృష్ణుని మీదకు పోవడం అంటే భయంగా వుంది. కంసుని భయమే వారికీ పట్టింది. గోరుతో పోతుందనుకున్నది గొడ్డలితోగూడా పోయేట్టు కన్పించడంలేదు. వారిలో వారు ఎంతగా మంతనం చేసుకున్నా ఏమి చేయవలసివుంటుందో, వారికి పాలుపోవడం లేదు. "ఈ కృష్ణుడు ఎవరైతే నేమి? వీడు పిడుగు. వీనిని బ్రతకనీయరాదు" అని కంసుడు అంటున్నాడు. ఆయన మహారాజు. మధురేశ్వరుడు. తమకు ఈశ్వరుడు. ఆయన మాటను కాదనడం ఎట్లాగో వారికి తెలియడంలేదు వారిని ఎట్లా తన ఆలోచనలకు ఒంగి వచ్చేట్లు చేసుకోవాలో కంసునికి అర్థం కావడంలేదు.

కంసుడు ఆలోచన చేశాడు, ఆలోచన చేస్తూ మేడలమీదకు పోయినాడు. అక్కడ ఏకాంతంగా వుంటుంది. మనస్సు శాంతంగా వుంటుంది—అనుకున్నాడు. అదే పొరపాటైపోయింది. ఆ మేడలమీద తనకు శాంతి కన్పించడం లేదు. ఏకాంతం లభించడంలేదు. తన వెంట ఎవరో పడి భయపెడుతున్నట్లు వుంది. తన్ను ఎవరో గేలిచేస్తున్నట్లు వుంది. కంసుడు యమునవంక చూచాడు. అప్పుడు అతనికి అది శ్రావణ మాసం అని జ్ఞాపకం వచ్చింది. ఆ రోజున అష్టమి అని గుర్తుకు వచ్చింది. అతనికి సాధ్వసం అధికమైపోయింది. ఆ సాధ్వసంలో తిరిగి కంసుడు యమునవంక చూచాడు. యమున కృష్ణుని శరీరంలాగా కన్పించింది. బృందావనం మీదుగా మధురకు అతని శౌర్యం, అతని పరాక్రమం, అతని ప్రతాపం. అతని అప్రధృష్యత్వం ఏరుగా ప్రవహిస్తూ వస్తున్నటు కన్పించింది. యమునలో లేచిన తరంగాల సవ్వడి వినగా, ఈ నది, ఈ జలం, అతని ప్రతాప సంకీర్తనం చేస్తున్నట్లు వుంది. కంసుడు భయపడ్డాడు. యమునమీద నుంచి ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు. అతనికి మధుర యావత్తూ, పరచిన వైకుంఠంలాగా కన్పించింది. ఈ నగరానికి తనభయం పట్టినట్టే లేదు. తన నగరిని తాను పోతున్నది. తన్ను గూర్చి. తన అవస్థను గూర్చి పట్టించుకున్నట్టే లేదు. తిరిగి కంసుడు తనముఖం నదివైపుకు త్రిప్పుకున్నాడు. ఆయమునానీళ్లలో జగజ్జనని, తల్లి, వింధ్యవాసిని, కౌశికాదేవి తనరూపాన్ని ప్రతిఫలింప చేసున్నట్లు వుంది. కంసుడు తనకు తెలియకుండానే "అమ్మా!" అని చేతులెత్తి నమస్కారం చేశాడు. భక్తితో భయంతో తల ఒంచాడు. తలఎత్తి చూచేసరికి యమున యమునగా వుంది, నల్లనిజలం గలగలా మెరుస్తూ ప్రవహిస్తోంది.

కంసునికి ఏమీ తోచలేదు. తిరిగి మంత్ర మందిరంలోకి వచ్చాడు. తనకు ఇష్టులు, భృత్యులు, అక్కడే కూర్చున్నారు. మదిర త్రాగుతున్నారు. "ఇందువల్లనైనా ఆ కృష్ణునివలని భయం తొలగిపోతుందేమోనని వీరి ఆశగావున్న" అనుకున్నాడు కంసుడు. కంసుడు వారిని పేరుపేరు వరుసనా సంబోధించాడు: "ధేనుక! ప్రలంబ! అరిష్ట! కేశీ! నామాటలు వినండి: ఇప్పుడు ఈ కృష్ణునితో మనం సాగిస్తున్న ప్రచ్ఛన్నయుద్ధంలో విజయం మనవైపుకు మొగ్గుచూపడంలేదు. దీన్ని ప్రత్యక్షయుద్ధంగా మారుదామా అంటే, అందుకు తగినసమయం ఇంకా వచ్చినటు కన్పించడంలేదు. నా మనస్సులో ఈ కృష్ణుడెవరో ముందు తేలాలి. అది తేలితేగాని ఏమిచేసేందుకు వీలులేదు. ఏమిచేసినా ఇక్కడ నా సింహాసనం ప్రమాదంలో పడుతుంది. పడినా భయం లేదనుకోండి. ఈ కృష్ణుడితో భయమే ఘోరం. అతడు దేవకి గర్భం కాని పక్షంలో, నేను బహిరంగంగా ఏమిచేసినా. అది నా దౌర్జన్యానికే మచ్చను తెచ్చిపెడుతుంది. ఒక అలకాపరి కొడుకును ప్రమందించడంకోసం, మధురేశ్వరుడు, కంసుడు, ఎంత పాపపుపనికి ఒడిగట్టాడు—అంటారు. అది నాకు ఇష్టంలేదు. ఇందులో ఇంకో విషయంకూడా వుంది. ఈ గోపాలకులు నీతి తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నారు. వరుస తప్పకుండా సంభారాలు సమకూరుస్తున్నారు. పైగా వీరు వ్యవసాయంలో, గో సంరక్షణంలో, ఆరితేరిన నేర్పరులు. వీరిని ఏమిచేసినా కోశం పాడైపోతుంది. వీరు ఇక్కడనుంచి ఇంకోదేశం వలసపోతారు. వీరు చక్రచారులు కదా! మనం దెబ్బతింటాము. ఇందులో ఇన్ని విషమ పరిస్థితులు ఇమిడివున్నవి. కాబట్టి మీరు జాగ్రత్తగా మెలగాలి. కొంతకాలం ఆగుదాము. ఏమౌతుందో చూద్దాము. ఈలోగా ఈ కృష్ణుడు ఎవరో నేను ఆలోచించి తేలుస్తాను. ఇంతకాలం ఆలోచించి తేల్చలేదు; ఇక తేలుస్తాడు!— ఈ కంసుడు!—అని ఇప్పుడు మీరు మనస్సుల్లో అనుకుంటున్నారు. అందులో దోషం లేదు. నన్ను ఏమిచేయమంటారు? ఇది తెగడంలేదు. ఎట్లా తేల్చాలో ఆలోచిస్తున్నాను. తేలుస్తాను. ఎట్లా తేలుస్తానో, మీకు అనవసరం. సమయం వచ్చినప్పుడు అదే తేలుతుందని నా



వుంది. మీరుమాత్రం ఇప్పుడు తొందరపడవద్దు. ఎప్పుడు ఏమి చేయాలో నేను చెబుతాను. ఆ కృష్ణునిమీద, ఆ బలరామునిమీద ఒక్క కన్ను వేసివుంచండి. ప్రస్తుతానికి అది చాలు."

ధేనుకుడు, ప్రలంబుడు, అరిష్టుడు, కేశి ఏమీ మాట్లాడలేదు. మాట్లాడానికి అక్కడ వారికి ఏమీ కన్పించలేదు. కంసుడు తమ్ము ఏ కార్యానికి నియోగించినాడో, ఆ కార్యం ఆచరించడం తప్ప వేరుమార్గం లేదు. అయితే ఏమిటి. ఎప్పుడు, ఏపని చేయాలో కంసుడు చెప్పలేదు. తర్వాత చెబుతానన్నాడు. ఇప్పుడు ఏమి చెయ్యాలో వారికి తెగలేదు చివరికి వారు ఒకటి అనుకున్నారు ఇప్పుడు వారు ఏమి ఏమి పనులలో వున్నారో, ఆ పనులలోనే వుండి, ఏమి జరుగుతుందో చూడాలని కంసుని అభిప్రాయం అయినట్లు వారు తేల్చుకున్నారు. కంసుడు తన ప్రసంగంలో ముందు ధేనుకుణ్ణి సంబోధించి మాట్లాడినాడు. కనుక, తక్కినవాళ్లు, ముందు శ్రీ కృష్ణుని సంగతి చూడవలసినవాడవు నీవేనని ధేనుకుణ్ణి హెచ్చరించారు. కంసుని అభిప్రాయంకూడ అదేఅయి వుంటుందన్నారు. ధేనుకుడికి ఎటు మాట్లాడానికి తోచలేదు. అయుగ్గుగా ఒక్కడికన్నా ఒక్కడు తనకన్నా తెలివికలవాళ్లు. కంసునికి కూర్చినవాళ్లు. వారిమాటను కాదనలేకపోయినాడు ధేనుకుడు. ఆ ధేనుకుడు ఇంతవరకు బృందావనం సమీపంలోవున్న తాళవనంలో దాంగివున్నాడు. ఇప్పుడు ఆ తాళవనానికి. రాసభరూపం ధరించి బయలుదేరినాడు.

తాళవనం గోవర్ధన పర్వతానికి ఉత్తరంగా, కాళిందీతీరానికి పరిసరంగా వుంది అది కృష్ణవృక్షభూమికమై, సంపన్న బహుతృణలతాజాతమై. విశాలమై, పశువులకు తిరగడానికి. మేత మేయడానికి, ఎంతో అనువుగావుంటుంది. అక్కడి భూమి రమ స్నిగ్ధంగావుంది. లోహపాషాణ విసర్జితమై, సర్పప్రాయస్థలీభూతమై, ఒప్పుతూ వుంటుంది. ఆవనంలో ధేనుకుడు, గర్ధభరూపుడై సంచరిస్తున్నాడు. వాడితో ఇంకా కొంతమంది రాక్షసులు కూడా రాసభాకారాలు ధరించి అందులో సంచరిస్తున్నారు. వారు ఆ తాళవనంలోనికి ఎవ్వరిని రానీయరు. వచ్చినవారిని బయటికి పోనీయరు. పశువులకు అక్కడికి పోవడమే భయంగావుంటుంది. వాటికి మనుష్యులకన్నా అతీతమైన జ్ఞానం ఏదో వుంది. ఈ పశువుల తీరు చూడగా శ్రీకృష్ణునకు ఆశ్చర్యమైంది. బలరామునికి ఆశ్చర్యమైంది. కాళీయుడు కదలి వెళ్ళిన తర్వాత పశువులు కాళిందీహ్రదంలో ఇచ్చవచ్చినట్లు విహరిస్తున్నాయి. ఇప్పుడు కాళిందితీరం తృణసంపన్నమైవుంది పశువులు అందాకా పోతున్నాయిగాని, అక్కడినుంచి ముందుకు పోవడం లేదు. శ్రీకృష్ణ బలరాములు ఇది యేమా అనుకున్నారు ఘోష సమీపదేశాలలో పచ్చగడ్డి యేపుగా వున్నంతకాలమూ, వారికి ఈవిషయం అంతగా పట్టలేదు ధేనుకాది రాసభ రాక్షసులకు కూడా వారిసంగతి, వారి గోగణాల సంగతి పట్టలేదు. ఎవరికివారు గుటుగా వుంటున్నారు.

ఇట్లా ఒకటి. రెండు సంవత్సరాలు జరిగిపోయినాయి. బృందావనం నిరాపదమై సుఖంగా వుంటున్నది. కృష్ణుని లీలలు పౌగండస్థితిని దాటి, కొంచెం ముగురుపాకంలో పడుతున్నాయి. ఇప్పుడు, అతడు, గోపికలు కనిపిస్తే, ఆ హే సరసాలు మోటుగా వుంటున్నాయి గోపికలకు ముద్దుగా వుంటున్నాయి వయసులో వున్న గోపికలు కన్పించడం పాపం, వారిని కృష్ణుడు నానాగోలా చేస్తున్నాడు. గ్రామంలో పిల్లలు కూడా కృష్ణుణి ముద్దు చేస్తున్నారు. అవును. కృష్ణుడు కాకపోతే ఈ అల్లరులు ఎవరుచేస్తారు? అంటున్నారు. గోపికలకు కృష్ణుణ్ణి చూడనిదినం దుర్దినంగా వుంటున్నది. వారికి అతనిమీద విచిత్రమైన అనురాగాలు మొలకలెత్తుతున్నాయి. యశోద దగ్గరకుపోయి, ఎప్పుడెప్పుడు—"గోపెమ్మా! మీవాడు చూశావా, ఏమి చేస్తున్నాడో? మాతో మోటుసరసాలు ఆడుతున్నాడు" అంటారు. ఆవిడ నవ్వుతుంది. "నేను తెలియని దాన్ని. మా రోహిణీతల్లికి చెప్పండి. ఆవిడ వింటుంది. ఎట్లాగయినా రాచకూతురు" అంటుంది. 'అమ్మా! గోపెమ్మా! రోజు రోజుకు గడుసుతేలుతున్నావే అంటుంది" రోహిణి అంతా నవ్వుకుంటారు. కృష్ణుణ్ణి గురించి, కృష్ణుని లీలలను గురించి చెప్పుకుంటారు.

కృష్ణునికి ఇప్పుడు పదమూడు యేండ్లు. ఎనిమిది మంచి ఆజాను

★ హరివంశం ★

బాహువు అయినాడు. నడుస్తూవుంటే సింహం నడచినట్లు నడుస్తున్నాడు. చూస్తే, పెద్దపులులు చూచినట్లు చూస్తున్నాడు. మాట్లాడితే మకరందం ఒలకబోస్తున్నాడు. వేణువును పడితే, అమృతాన్ని వర్షిస్తున్నాడు. ఒక్కొక్క రోజున గోపికలతో కలిసి నాట్యాలు చేస్తాడు. గోపకులు కూడా ఆ నాట్యాలలో పాల్గొంటున్నారు. అప్పుడు యశోదకు, నందుడికి కూడా పెద్దతనం ఎక్కడికో పోయినట్లు అవుతుంది. వారు కూడా పసిపిల్లలగా వారితో కలిసి ఆటలు ఆడతారు పాటలు పాడతారు. "కృష్ణయ్యా! ఇవి ఏమి క్రొత్తవిద్యలు తెచ్చిపెడుతున్నావయ్యా!" అంటుంది రోహిణి. అందరు నాట్యాలు ఆపి నవ్వులకు పడతారు.

ఇట్లా వుండగా, కొండొకసమయంలో పశువులకు మేత ఎద్దడి అయిపోయింది. సమీపంలోవున్న పొలాలలో మేత చెడిపోయింది. పొలాలే పసచెడి పొనగుపడి పోయినాయి. అప్పుడు కృష్ణుడు ఏమి చేయాలా అని ఆలోచించాడు. ఇప్పుడు బృందావనంలో ఆలోచన అంతా కృష్ణునిదే. అతను ఏది చెబితే గోపకులంతా అది చేస్తారు. కృష్ణుడు ఒకరోజున వారితో ఇట్లా అన్నాడు: "అయ్యా! ఈ కేదారపొలాలు పొనగుపడి మేత చెడిపోయినాయి. కాళింది దగ్గర తాళవనం ఒకటి మిగిలింది. అక్కడ మేత పుష్కలంగా వుంది. ఇక పశువులను అక్కడికి తోలుకుపోతాము."

ఎవ్వరూ కాదనలేదు. కాని ఎవరికి వారికే భయం వేసింది. అందులో అందరికీ ఆ వనం రాక్షసుల వనం అని తెలుసు. ఎట్లా తెలుసు అంటే ఎవ్వరూ చెప్పలేరు. మనస్సుయొక్క అంతరాళంలో వున్న అనుమానం అది. కంసుని కూటకార్యాల సంగతిని ఎరగడం వల్ల, అనుభవించడం వల్ల, ఎరుక అయిన సంగతి అది. శ్రీకృష్ణుని ఈ వాక్యం విని నందుడు చాలా తహతహ పడ్డాడు. కాని తమాయించుకున్నాడు. గోపబాలకులు కృష్ణునిపక్షం వహించారు. వాళ్ల బుద్ధిఅంతా తాటిపళ్లమీద వుంది. ఆ వనం మీదనుంచి గాలులు కమ్మని తాటిపండుల వాసనను మరగించుకొని వస్తున్నాయి. ఎవ్వరూ కాదనలేకపోయినారు. దైవం మీద భారంవేసి సరే నన్నారు.

ఆ ఉదయం ఇంట్లో ఇంత చల్దితిని, ఇంతచల్ది మూటగట్టుకొని, సెలగోలలు, వేణువులు, ఢక్కలు, పర్ణవాద్యాలు, తాళాలు, పలుపులు పట్టుకొని, రామకృష్ణులు పశువులను విప్పి, అడవులకు వెళ్లిపోయే సమయానికి గాని యశోదకు ఈ సంగతి తెలియలేదు. అప్పుడు ఆవిడ రోహిణీదేవికేసి చురచురా చూచింది. "రోహిణీ అమ్మగారూ! నన్ను కట్టి పనికిమాలిన దానిక్రింద కట్టివేస్తున్నారు. మీరంతా కలిసి బిడ్డలను ఆ తాళవనానికి పంపిస్తున్నారు అక్కడ ఆపదలు కాచుకువున్నాయి. మీరు చెప్పండి. వాళ్లు వింటారు" అంది. రోహిణి ఫక్కున నవ్వింది. "వాళ్లు ఇప్పుడు పసిపిల్లలుటే మనం చెప్పడానికి; వాళ్లు వినడానికి?" అంది. "చిన్నప్పుడు మాత్రం మనమాట విన్నారు కనుకనా!" అంది.

రామకృష్ణులు తోటి గోపాలురతో పశువులను తాళవనానికి తోలుకుపోయినారు. కొంతమంది గోపవృద్ధులు వారితో కూడా కాళిందివాకి వచ్చారు. "కృష్ణా! జాగ్రత్త!" అని హెచ్చరించారు. "పశువులకు ఇంత మేత దొరికితే చాలునని మనం వున్నాము. ఆ రాక్షసులు మనల్ని ఏమి చేస్తారు? అసలు అది మీ భయంగాని, ఆ వనంలో ఎవ్వరూ లేరు. ఊరికే పాడుబడి వుంది. మీరు వెళ్లండి. మేము సాయంత్రానికల్లా ఇళ్లకు సుఖంగా వస్తాము" అన్నాడు కృష్ణుడు. గోపవృద్ధులు ఇళ్లకు కదలి వెళ్ళారు.

గోపాలుర అరుచుకుంటూ, గోలచేసుకుంటూ రామకృష్ణులతో తాళవనంలో జొరబడ్డారు. అక్కడ యొక్కడ చూచినా తృణోత్కరం ఇంపెసలారుతూ వుంది. పశువులు హాయిగా, ఆనందంగా, తృప్తిగా, ఆరటంగా మేస్తున్నాయి. రామకృష్ణాదిగోపాలురు తృణవనరాజిలో మనస్సులు తనిసేట్లుగా విహరిస్తున్నారు. తాటిచెట్లలో ఆడుకుంటున్నారు. తాటిచెట్లు కాలాహులు బుజాతో విచిత్రమైన పడగలతో పాతాళంనుంచి వెలువడి వచ్చి, విలసద్దర్వీకసంతో కేళి కొలుతున్నారో అన్నట్లు, తనువులు నల్లగా, స్కంధాలు విపులంగా, పర్వాలు ఉచ్ఛ్రితాలుగా, శాఖాగ్రాలు ఫలోల్బణాలుగా, గోపబాలకులకు, గోవులకుకూడా, నోట నీరును ఊరిస్తూ వున్నాయి. క్రమపాకంచేత కెంపుతోడి నలుపెక్క తాళఫలాల మిక్కుటమైన గంధంచేత దిక్కులను సురభీకరిస్తూ, లోపల వున్న

రసాన్ని బయటికి కారుతున్నట్లుగా లోకప్రీతి కలిగిస్తున్నాయి. వనం అంతా ఆ వాసనతో గుబాళించిపోతున్నది. వాటిని చూచి కృష్ణుడు బలరామునితో ఇట్లా అన్నాడు:

"రామా! ఈ ఫలాలు చూచావా! పరమ స్వాదువుగా వున్నాయి రసవంతంగా వున్నాయి. నీవు ఎంత త్వరగా వీటిని పడగొడితే అంత త్వరగా అందరము కలిసి ఆస్వాదిస్తాము పశువులకు కూడా వేసము. ఈ పళ్ళగంధం మాధుర్యంగానూ, ఘ్రాణతర్పణంగానూ వున్నది. నాకు నోరు వూరుతున్నది. నేను వీటిని ఇవాళ్లే ఆస్వాదించాలి. మనం అంతా ఆస్వాదించాలి. ఇప్పుడు నీ లాఘవం చూపించి ఎట్లా చెట్లు ఎక్కుతావో, ఎట్లా పళ్ళు రాలుస్తావో! క్రిందపడి అవి చితికిపోకుండా చూడు."

ఆ తాళవనంలో పక్వఫలాలను చూడగానే గోపాలకులు ప్రేమ విహ్వలులై పోయినారు. రాముణ్ణి, కృష్ణుణ్ణి అడిగితే. "మీకు పళ్లు తినాలని వుందా!" అంటారేమోనని ముందు సంకోచించారు. ఇప్పుడు కృష్ణుడే అడిగినాడు. వారి కోరికలు గట్లు తెగినాయి. "బలే! బలే! కృష్ణయ్యా! భలే బాగా చెప్పావు! ఓయి! రామయ్యా! ఇంకా చూస్తావేమయ్యా! మాకు నోరులు ఊరుతున్నవి. ఆ పశువుల వంక చూడు. తిన్నాదయ్యా! మేతకూడా మానివేసి, నీవు పళ్ళు రాలుస్తావని తెలిసి, ఇట్లా వచ్చేస్తున్నాయి. ఆ పళ్ళని చూడవయ్యా! మన కోసమే ఇట్లా మగ్గినట్లు వున్నాయి. ఏమి పళ్ళు! పది దిక్కులను సువాసనలలో ముంచి వేస్తూ వుంటే! ఇంకా చూస్తావేమయ్యా! రామయ్యా! ఊఁ! ఇదిగో బందం! తోడుకో. చెట్టు ఎక్కు! అంటూ గోల చేశారు.

కృష్ణుడికి నవ్వు వచ్చింది. బలరాముడికి నవ్వు వచ్చింది "సరే! మీరు ఇంతమంది అడుగుతూ వుంటే ఎట్లా కాదనడం? చెట్లు ఎక్కటమంటే ఆలస్యం అవుతుంది. ఒక చెట్టు ఎక్కడం; పళ్లు కొట్టడం; దిగడం; మళ్ళీ చెట్టు ఎక్కడం; పళ్ళు కొట్టడం; దిగడం; ఆలస్యం అవుతుంది. కాబట్టి చెట్ల మొదళ్ళు పట్టుకు ఊపుతూ వుంటాను. పళ్ళు రాలుతూ వుంటాయి. మీరు తింటూ వుంటారు. చూస్తూ వుండండి" అన్నాడు బలరాముడు. అన్నంత పని చేశాడు. ఒక చెట్టు తరువాత ఒక చెట్టుగా కుదుపుతూ వుంటే పళ్ళు క్రిందపడుతున్నాయి. ఆ పళ్ళు నేలమీదపడి చితికిపోకుండా గోపకులు తలగుడ్డలు అడ్డం వేసి పట్టుకుంటున్నారు. పళ్ళు రాలుతూ వుంటే మోత అవుతున్నది. గోపకుల హర్షధ్వానాలు మిన్నుముట్టుతున్నాయి. అప్పటిదాకా చెట్లమీదవున్న పక్షులు ఆ వూపులకు తమ నివాసాల్లోంచి కదలి ఆకాశంలో చెలరేగి ఆకులమైన కలకలం చేస్తున్నాయి. బలరాముడు తన పృథు భుజాదండంతో చెట్లనుపట్టి ఊపివేస్తున్నాడు. అతనికి ఆ చెట్లను పడగొట్టడం ఇష్టం లేదు. నరకడం అంతకంటే ఇష్టం లేదు. వన్యహాని ఒకటి నిజహస్తం చేత, ఇట్టి బుద్ధితో, చెట్లను కదులుస్తున్నట్లు, బలరాముడు, తానూ, ఆ తాడులను ఊపుతున్నాడు. పళ్లు రాలుతున్నాయి. పళ్లు రాలుతున్న కొద్దీ గోపాల కుమారుల హర్షధ్వానాలు మిక్కుటమై దిక్కులకు ఎక్కుతున్నాయి.

గర్దభదైత్యానికి, ధేనుకునకు, ఇది కలవర కారణం అయింది. వాడు తన ఒళ్ళు తాను మరిచిపోయినాడు. కంసుని ఆజ్ఞను స్మరించినాడు. రాసభరాజసహమైన తన వికారంతో రామకృష్ణులకు కీడు చేయాలనే ఆలోచన పెట్టుకొని దగ్గరకు వచ్చాడు. ఆ ధేనుకుడు ఘోర భుజశక్తి నిర్ఘోషుడు. ఘోషజన నిత్యభీషణుడు. పంక్తి వెంట ధేనుకుడు. అట్టివాడు కదిలి వస్తూ వుంటే, వాడి గిట్టలయొక్క, వాడి అనుచరుల గిట్టలయొక్క తాకిడికి భూమిరజం పైకిలేచి సూర్యుణ్ణి మింగివేసింది. దిక్కులలో చీకటులను నింపింది. ఆ గర్దభ రక్కసులు చేసిన హేషిత ధ్వనులు దిక్కువారాలలో నిండి, దిక్కులను కంపింపజేసి, ఎనిమిది దిక్కులలో వుండే ఏనుగులకు భయాన్ని పుట్టించాయి. ఆ క్షణంలో ఆ ఏనుగులు మదాన్ని స్రవించడమే మరిచిపోయినాయి. ఆ రాక్షసాకార రాసభములు ముఖములు తెరచినప్పుడు పాతాళ ద్వారాలు విచ్చుకుంటున్నట్లు వుంది. అది చూచి మృత్యువుకే ముఖం ముడుచుకుంది. ఆ దానవుల కళ్లు నిప్పులు రాలుతున్నాయి. మాటూవున్న వనాన్ని మాడ్చివేస్తున్నాయి. ఆ గర్దభాలు తోకలాగనూ వృక్షాగ్ర ధూననం చేస్తూ, చెదురుగోమరాజితో ఆకాశానికి కనికలను అమరుస్తూ, రామకృష్ణుల మీదకు దాడివచ్చాయి. ఆ సైన్యం అంతకు అగ్రేసరుడై ధేనుకుడు నిలబడి నడుస్తున్నాడు. గోపకులు ఆ గర్దభ సైన్యాన్ని చూచి ఎక్కడివారు అక్కడే వాలిపోయినారు. పచ్చిగడ్డి గుబ్బలలో తలలు దూర్చి, మోకాలు చేర్చుకున్నారు. బలరాముడు భయపడలేదు. నిరాయుధుడై ఆ గర్దభరత్న సైన్యానికి ఎదురుగా నడిచినాడు. శ్రీకృష్ణుడు చూస్తూ నిలబడ్డాడు. ధేనుకుడు రాసభం అయితేనేమి వాడు దైత్యుడు! వానికి నోటమాట లేదు. ఓండ్ర పెడుతూ, వీకతో వెనక్కు తిరిగి వెనుక కాళ్లతో సంకర్షణుని ఎదురురొమ్ము మీదగా తన్నాడు. ఆ తర్వాత వాడు లేడు. వాడు ఏమైనది వాడికే తెలియలేదు. బలరాముడు వాడి వెనుక కాళ్లు రెండూ పట్టుకొని గిరగిరా త్రిప్పి, తాటిచెట్టుపై వేసి కొట్టాడు. వాడి శరీరం నవనాడులు శీర్ణాలై తూలిపోయినాయి. వాడికి జవం నశించిపోయింది. బలరాముడు వేసిన దెబ్బలకు వాడి శరీరం నుగ్గయిపోయింది.

ఇది అంతా ఒక్క క్షణంలో, కన్ను మూసి కన్ను తెరిచే లోపల జరిగిపోయింది. తక్కిన గర్దభదైత్యులకు అప్పుడు ఏది ఎట్లా జరిగిందో తెలియకుండా పోయింది. ధేనుకుడు నుగ్గైపోయినట్లు మాత్రం అర్థం అయింది. ఇప్పుడు ఆ గర్దభదైత్యాలు రామకృష్ణుల మీద ఎక్కడలేని కోపంతోను విరుచుకుపడ్డారు. రామకృష్ణులు అంత కష్టం లేకుండా వారిని పరిమార్చారు. తక్షణ విన్యాసంగా. సంధ్య గుట్ట గీచంగా. భిన్నభిన్నంగా, ఘోరంగా, దారుణంగా వధించారు. ఆ అందరు అప్పుడు దురాకృతులయిపోయినారు. గర్దభదైత్యులతో, పక్వతాళ ఫలాలతో అక్కడి భూమి అప్పుడు అభ్రశకలాదిలో భిన్నజలమైన ఆకాశంలాగా ఒప్పింది. పాపదుర్గుడై గర్దభదైత్యుడు, ధేనుకుడు వినిపాతితుడైనాడు. తాళవనం అప్పటికే రమ్యమైంది. ఇప్పుడు మరీ రమ్యమై ఒప్పింది. వ్యాధి తొలగిన శరీరంగా శుభ్రము, వికాసాకారము అయి ప్రకాశించింది.

రామకృష్ణుల శౌర్యాన్ని చూచి గోపాలురు విస్మితులయి పోయినారు. ప్రమోదాన్ని భజించారు. పొగడారు. సంతోషంతో తెల్లవిల్లారు. వారికి ఆ మహాకార్యం అంతా తాము నిర్వహించినట్లే వుంది.

గోవులు ఇప్పుడు తాళవనంలో సుఖంగా సంచరిస్తున్నాయి. వీతశంకభయాపాయాలై ఆ వనం అంతటా విహరిస్తున్నాయి. రామకృష్ణులు గోపాలురతో కలిసి తృణపర్ణాసనాలు కల్పించుకొని, ఇన్ని తాళఫలాలను కడుపునిండా ఆరగించారు. పశువులకు ఇన్ని కోసి వేశారు. అవి ఆనందం నిండిన కళ్ళతో రామకృష్ణులను చూచాయి. సంతోషంతో అంబారవాలు చేశాయి.

ధేనుక వధోదంతం ఘోషంలో తెలిసింది ఘోషం అంతా అక్కడికి కదిలివచ్చింది. జరిగిన పనిచూచి ఆశ్చర్యం చెందింది. అద్భుతము పొందింది. రామకృష్ణులను అభినందించింది.

కొంత కాలానికి మధురలో కంసునికి ధేనుక నిపాతం సంగతి తెలిసింది. కంసుడు ఆ వార్త తెచ్చినవారిని ఏమీ అనలేదు. విచారించలేదు. దుఃఖపడలేదు. ఏది ఎట్లా జరగాలో, అట్లా జరక్క తప్పదనే భావం ఒక్కటే అప్పుడు, అతని ముఖంలో, ఆ వార్తను తెచ్చిన చారులకు కనిపించింది. ★

రాశిఫలాలు

★ దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి ★

6-4-1960 బుధవారం మొదలు 12-4-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారంలో ఆదాయం కొంత తగ్గే అవకాశాలున్నవి. కుటుంబంలోని వారితో అభిప్రాయభేదాలు వస్తూ ఉండటం వల్ల తలపెట్టిన పనులకు తాత్కాలికంగా అంతరాయం కలుగుతుంది. కోర్టు చేరీలలో అనుకూలమైన సమయం. ప్రబలంగా ఆరోగ్యం చెడదు. కాని సౌఖ్యం లోపిస్తుంది. వృత్తివ్యాపారాదులకు సంబంధించిన కార్యక్రమాలలో విశేషంగా సొమ్ము వినియోగిస్తారు. త్రిప్పట విశేషంగా ఉంటుంది. మిత్రుల కలహాలలో జోక్యం కలిగించుకోవలసి వస్తుంది. అందువల్ల నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి. శుభకార్య ప్రయత్నాలు ఉపయోగించవు. నిబ్బరంతో ఉండటం అవసరం. గుర్గా స్తోత్ర పారాయణం చేసుకోవండి. 6, 7 లలో గౌరవప్రాప్తి, ధనలాభం.

* *

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీరు ప్రశాంతంగాను, విశ్రాంతిగాను ఉండాలని ఎంత ప్రయత్నించినా తలవని తలంపుగా కార్యభారం పైన పడుతూ ఉంటుంది. బాహ్య ఆడంబరం పెరుగుతుంది. ఇతరులకు సహాయం చేయగలుగుతారు. ఇంతకుముందు జరుగకుండా నిలిచి ఉన్న పనులు ఈ సమయంలో సులభంగా నెరవేరుతవి. ఆదాయం బాగా ఉంటుంది. కుటుంబంలో ధనవ్యయం మితిమీరిపోయే అవకాశాలున్నవి. రుణ కోర్టులో విజయవంతమైన కాలమే. కాని అందువల్ల చెప్పుకోతగినంత ఫలితం కనుపించదు. సంఘకార్యాలలో పాల్గొనవలసి వస్తుంది. అందుకు తగిన ఉత్సాహం కనుపించదు. వారాంతంలో నౌకరులు మొదలయినవారితో కలహాలు రాగలవు 9, 10 లలో అధికారుల పరిచయం, ప్రయాణసూచనలు.

* * *

మిథునం:

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

[illegible]

వైకమాత్రం ఎంతో రీతిగా సున్నితంగా వ్యవహరించటం అవసరం. వృత్తి - ఉద్యోగాలలో ప్రత్యక్షంగా అపకారం జరుగదు. కాని, మనస్సులో మాత్రం ఆందోళన కలుగుతుంది. కుటుంబంలో సుఖసంతోషాలు లభించని దూరమందున్న మిత్రులు మీ సహాయంకోసం ఎదురుచూస్తారు. వారంమధ్యలో అకస్మాత్తుగా కలహాలు వచ్చి మీ ఉత్సాహాన్ని భంగపరచగలవు. ఈ సమయంలో ధనవ్యయం విశేషంగా కనుపిస్తుంది. కాని మీరు అనుకున్నంత ప్రయోజనం పొందలేకపోతారు. చిన్న చిన్న ప్రయాణాలు చేయవలసివస్తుంది. పుణ్యకార్యాలకు అనుకూలమైన సమయం. మీకు ఎవరి సహాయం లభించినా ఎదురుచూస్తారో వారివల్ల ఎంతమాత్రం ఉపయోగం ఉండదు. 7, 8 లలో కుటుంబంలో సుఖసంతోషాలు, అకస్మాత్తు ధనలాభం, విలువగల వస్తువులు కొంటారు.

* * *

గ్రహస్థితి

కన్యలో రాహువు; ధనుస్సులో గురు-శనులు; కుంభంలో కుజుడు, కుంభ మీనాలలో బుధుడు; మీనంలో సూర్య, శుక్ర, కేతువులు; కటక, సింహ, కన్య, తులలో చంద్రుడు.

కర్కాటకం:

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ముఖ్యంగా ఈ వారంలో ధైర్యము, పట్టుదల అవసరం. మీ ప్రత్యర్థులు కొందరు మీవల్ల తప్పు లేకపోయినా బెదిరించి తమ పనిని సాధించుకోవటానికి ప్రయత్నిస్తారు. సంఘంలో పేరుప్రతిష్ఠలు లభించవు. శ్రమపడి న్యాయాన్ని సాధించగలుగుతారు. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు నెరవేరవు. కుటుంబంలోని వారి ఆరోగ్యం సరిగా ఉండదు. క్రొత్త మార్గాలలో ధన సంపాదన ప్రయత్నాలు అనుకూలించవు. మిత్రులవల్ల అన్నివిధాలా సహాయం లభిస్తుంది. మీ ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల మీ స్వంత కార్యక్రమాలకు ఆటంకం కలుగుతుంది. వారాంతంలో కత్తి మొదలైనవాటివల్ల దెబ్బ తగిలే సూచనలున్నవి. 6, 7 తేదీలలో ఎక్కువ గౌరవం,

[illegible]

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

తరచు కలహ ప్రసంగాలు రాగల సమయం. మీరు ఎంత ప్రయత్నించినా ముఖ్య సమయాలలో సహాయం అందక శ్రమపడవలసివస్తుంది. కలుగ తెలియకుండా క్రొత్త మనుష్యులతో స్నేహం చేయటం వల్ల ఈ సమయంలో అపవాదులు రాగలవు. ఆదాయం బాగుంటుంది. కాని మనశ్శాంతి మాత్రం బాగా లోపిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో గౌరవప్రదమైన సమయం. ఏ పని ముందు, ఏ పని వెనుక అనేది జాగ్రత్తగా ఆలోచించి చేయటం మంచిది. కోర్టు చేరీలలో జరుగవలసిన పనులు నిదానంగా నెరవేరుతవి. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ఇతరులతో కలిసి చేయు పనులు సుఖంగా నెరవేరే అవకాశాలు లేవు 10, 11 లలో దుబారా ఖర్చులు, కష్టనష్టాలు.

* * *

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఒక్కొక్క పనిలోను మీరు ఎంతో జాగ్రత్తతో వ్యవహరించటంవల్ల ఈ వారంలో సంతృప్తికరమైన ఫలితం లభిస్తుంది. మిమ్ములను గురించి అనేకమంది అనేకరకాలుగా అనుకొంటూ ఉంటారు. కాని ప్రత్యక్షంలో ఏవిధంగానూ అపకారం జరుగదు, దూరదేశమందున్న బంధుమిత్రులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. కుటుంబంలో వారిని ఆరోగ్యం మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. విలాస వినోదాలకై ధనవ్యయం చేస్తారు. వారాంతంలో ప్రయాణ సూచనలున్నవి పుణ్యకార్యాల నిమిత్తం ధనవ్యయం చేస్తారు. ఇంతకుముందు ఉన్నటువంటి ఆందోళన క్రమక్రమంగా తగ్గుతుంది. తలపెట్టిన ప్రతి పనీ ముందు అసాధ్యంగా తోస్తుంది. కాని బుద్ధిబలంతో సుఖంగా నెరవేర్చుకోగలుగుతారు. 8, 9 లలో అగ్ని, ఆయుధములవల్ల బాధ, కారణంలేని నిష్ఠురాలు.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1. 2. 3 పాదాలు)

ఇంతకు ముందుకన్నా సంతృప్తికరమైన సమయం. ముఖ్యంగా వ్యవహారవిషయాలలో ఇతరుల సహాయం లభిస్తుంది. ఇతరుల కలహాలలో మధ్యవర్తిత్వం నిర్వహించవలసి వస్తుంది. కీర్తివంతమైన సమయం. ఆదాయం పెరగకపోయినా ఇతరుల సహాయంతో మీ అవసరాలు సులభంగా నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం బాగుండకపోవటంవల్ల తాత్కాలికంగా చింత కలుగుతుంది. విలాస వినోద

[illegible]

సమయాలలో మీ తొందరపాటువల్ల ఎదరి వారి మనస్సును బాధించి పిమ్మట పశ్చాత్తాప పడటం జరుగుతుంది. తరచు పుణ్య కార్యాలలో పాల్గొంటారు. సంఘంలో గౌరవం లభిస్తుంది. వారాంతంలో బంధువుల నుంచి శుభవార్తలు వస్తవి. 10, 11 లలో ప్రతిష్ఠ, గౌరవప్రాప్తి, ఆశాభంగం.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం. అనూరాధ, జ్యేష్ఠ).

ప్రతిచిన్నపనీ మీ దృష్టిలో భారంగా తోస్తుంది. అంగుళం తు లేకుండా యోచిస్తూ ఉంటారు. అయితే చివరకు చాలా సులభంగా జరుగుతుంది. తొందరపడి ముందుగా అధిక ధన వ్యయం చేయటంవల్ల కొన్ని సమయాలలో ఇబ్బంది పడవలసి వస్తుంది మొత్తంమీద గౌరవము, వృత్తిలో మీ అంతస్తు పెరిగే అవకాశాలున్నవి. కుటుంబంలోకూడా సుఖసౌఖ్యాలు లభిస్తవి. మధ్య మధ్య అనవసర ప్రసంగాలవల్ల మీ కార్యక్రమాలకు భంగం కలిగేటట్లు తోస్తుంది. ఇతరులవద్దనుంచి రావలసినధనం సమయంలో లభిస్తుంది. మీరు ఎప్పుడూ ఏదో ఒక విషయాన్ని గురించి యోచిస్తూ మీ దినసరి కార్యక్రమాలలో పొరపాట్లు చేస్తారు. వారాంతంలో కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది. 8, 9, లలో వృత్తిలో అనుకూలత, అభివృద్ధి ఉత్తములతో సహవాసం.

* * *

ధనుస్సు:

(మూల పూర్వాషాఢ. ఉత్తరాషాఢ పా. 1)

ఉత్సాహవంతమైన సమయం. మీరు చేపట్టిన ప్రతిపని సులభంగా జరుగుతుంది. సహాయము, శ్రమ అధికంగా ఉంటుంది. కాని మనస్సుకు శ్రమ తోచదు, ఇతరుల నిమిత్తం మీకు ఇష్టంలేని పనులలో దిగవలసి వస్తుంది. పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. వ్యవహార రంగంలో మీ బుద్ధిబలంవల్ల విజయం సాధిస్తారు అకస్మాత్తుగా మనస్సుకు చికాకు కలిగే వార్తలు తెలుస్తవి పిల్లలకు అనారోగ్యంచేసి వెంటనే స్వస్థత లభిస్తుంది. స్నేహితులను నమ్మి విడిచిపెట్టిన కార్యక్రమాలలో చివరకు అసంతృప్తి, ధన వ్యయము మాత్రం ఉంటవి. ఉష్ణాధిక్యంవల్ల దేహసౌఖ్యం తగ్గే అవకాశాలున్నవి. నూతన ప్రయత్నాలకు అనుకూలమైన సమయం. ఖర్చులు విపరీతంగా పెరగటంవల్ల మధ్య మధ్య కొంత ఇబ్బంది తోస్తుంది 4 7 లలో శ్రమ అధికం. కారణంలేని ఆందోళన, దుబారా ఖర్చులు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా,
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఆరంభంలో ప్రతిపనీ సులభంగా కనిపిస్తు ఉంటుంది. తీరా అందులో ప్రవేశించిన తరువాత ముందుకు పోవటానికి దారి కనుపించదు. కనుక తప్పుకోటానికి అవకాశం ఉండదు. మనస్సుకు ఆందోళన అధికం. మిమ్మల్నిగురించి ఇతరులు గొప్పగా భావించుకుంటు, మీ సహాయానికి ఎదురుచూస్తు ఉంటారు. ధనం ఎప్పటికప్పుడు చేతికి వచ్చేటట్లు కనిపిస్తుంది. కాని రాకుండానే కాలం గడచిపోతుంది. కుటుంబంలోని వారికి అనారోగ్యాలు, ధన వ్యయం వీటిమూలంగా మనస్సుకు కంగారు కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో శ్రమ ఉన్నా ధనసంబంధమైన చిక్కులు రాకుండా ముందుగా జాగ్రత్తపడగలుగుతారు. ప్రయాణాలు చేయవలసి రావచ్చు. వారాంతంలో దొంగతనంగా వస్తునష్ట సూచనలున్నవి. 10, 11 తేదీలలో వ్యవహారజయం, అధికారుల పరిచయం. ధన లాభం.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం,
పూ. భాద్ర 1, 2. 3 పా)

వ్యవహారరంగంలో మీ బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించటంవల్ల ఈ సమయంలో విజయం లభిస్తుంది. ధనయోగం బాగున్నది. వృత్తిలో అభివృద్ధి ప్రయత్నాలు ఫలిస్తవి ఉన్నతస్థితి యందు ఉన్నటువంటి వారితో మైత్రి లభిస్తుంది, శుభకార్య ప్రయత్నాలు అనుకూలమార్గంలో జరుగుతవి. ప్రయాణ సూచనలు కనుపిస్తవి. కాని ఆటంకాలు రావచ్చు. పిల్లల మూలంగా సుఖసంతోషాలు లభిస్తవి. దైవిక, ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి కలుగుతుంది. అందుకు తగినట్లు అవకాశాలుకూడా లభిస్తవి. అకస్మాత్తుగా అల్పులతో కలహ ప్రసంగాలు రాగలవు. ఈ వారంలో ఆదాయవ్యయాలు రెండూ విశేషంగానే ఉంటవి. బంధువుల రాకపోకలవల్ల మీ స్వంతపనులలో ఆలస్యం కనుపిస్తుంది. 8, 9 లలో ఇష్టవస్తు ప్రాప్తి, శుభవార్త.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మీరు ఈ సమయంలో ఏ పని చెయ్యటము, ఏ పని మానటము అనేది నిశ్చయించుకోలేకపోతారు. ప్రతివిషయంలోను ఇతరుల సలహా అవసరం అవుతుంది శ్రమపడతారు. కాని. సమయానికి ప్రతిఫలం చేతికిరాదు. కుటుంబంలో అనారోగ్యాలు అభిప్రాయభేదాలు వీటివల్ల మనశ్శాంతి లోపిస్తుంది. మిత్రులవల్ల కొంతవరకు సహాయము లభిస్తుంది. అయితే డబ్బువల్ల ఇబ్బంది కనుపిస్తుంది. ఆఫీసులో ఎడబాటు వచ్చే సూచనలున్నవి వృత్తి ఉద్యోగాలలో ముందు చేసిన పొరపాట్లవల్ల ఈ సమయంలో నష్టాలు కనుపించవచ్చు. సుబ్రహ్మణ్య పూజ, సహస్రనామపారాయణం జరుపుకోవటం మంచిది. 10, 11 తేదీలలో సంతోష వార్తలు బంధుమిత్రులవల్ల ధనసహాయం విలువగల వస్తువులు కొనటం.

కవి సత్కారం

రాజు :- (మంత్రితో) సచివోత్తమా! ఈ కవీంద్రుని ఉచిత రీతిని సత్కరించండి.

కవి : (కంగారుగా) మహాప్రభూ! సత్కరిస్తారని తమ దర్శనం చేస్తే - తస్కరించ మనటానికి నా దగ్గరేముంది?

రాజు : (నవ్వి) అదేనయ్యా! మాట తడబడింది. తస్కారం కాదు కాదు - సత్కారం.

కవి :- (చిరునవ్వుతో) అమ్మయ్యా! ఇప్పుడు నమస్కరించింది తమకు మనస్కరించాలని. కాదు కాదు. మనస్కరించింది నమస్కరించాలని.

రాజు : భేష్! (పెద్దగా నవ్వుతూ) బలే చమత్కారివే! నీకేం కావాలో కోరుకో!

కవి :- ఆహా! ఏమి నా దురదృష్టం! ప్రభూ! చిన్న మనవి. నాకసుపు కస్కార్తికి ఏదేనా అంగీకారమే! కాని ప్రభువు వారి దర్జాకు తగ్గట్లు సత్కరింపబడాలని ఉవ్విళ్ళూరుతున్నాను.

రాజు :- (దీర్ఘంగా ఆలోచిస్తూ) ఏమిటీ! చంపావే!! సరే! రేపు కనపడు.


కవి :- మహాభాగ్యం! సెలవు.

★ ఉద్యోగం ★

(27-వ పేజీ తరువాయి)

పోయింది. చేతిలో టీకప్పు బల్లమీద పెట్టి [illegible] మొగుడిదగ్గరికి జరిగింది.





"పిల్లల యొక్క [illegible] ఉంటే ఇక్కడికి తేగా. ఈ దవరాకి [illegible]?" అంది.

జస్టిస్ జగన్నాథం ఆమె కళ్లలోకి చూశాడు. వికసిస్తున్న కన్నెపువ్వు [illegible] టున్నట్టనిపించింది. [illegible] హైకోర్టు జడ్జి అయి హైదరాబాదుకొచ్చిన ఈ మూడేళ్లలో అలాంటి ఇంటికి [illegible] ఒక్కసారి [illegible] ఇక్కడికి వచ్చింది. తరవాత ఏదో ఒక అడుగు రావడం, పెట్టుకున్న ప్రయాణం పడకపోవడం జరిగింది.

"సరే జడ్జిగారు," అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"మీకు తెలుసునంటే ఏమయినా సాధించగలిగి [illegible] చెప్పలేరూ?" అన్నాడు రంగారావ్.

"[illegible] రాస్తారు. [illegible] టౌన్‌హాల్లోకి, [illegible] యిగా ఉంటుంది," అంది మిసెస్ జగన్నాథం.

"థాంక్స్. మీకు ఇంకొక్క [illegible]. ఇప్పుడు నేను ఇక్కడ [illegible] కూడా కదలడానికి వీల్లేదు," అన్నాడు రంగారావ్.

"మా [illegible] మీకు అందించింది [illegible]," అంది మిసెస్ రంగారావ్.

* * *

ఆదివారం జస్టిస్ జగన్నాథానికి ఎన్నో [illegible] మార్పు కనిపించింది. ఎంత ప్రయత్నించినా [illegible] అంతు పట్టలేదు. ఏదో మార్పు, ఏదో కలత అంటే [illegible] తో మాట్లాడాను [illegible] జస్టిస్ జగన్నాథం. [illegible] రాసుకుంటున్నాడు. ఒక గుమాస్తా [illegible] తీసుకుంటున్నాడు. అంతా ప్రశాంతంగా నిశ్శబ్దంగా ఉంది. ఆ [illegible] ఆశ్చర్యం వేసింది. [illegible] పోయిందో? [illegible] అనుకున్నాడు. [illegible] నవ్వుతూ ఎక్కడికి జస్టిస్ జగన్నాథానికి [illegible] బుద్ధి కాలేదు. తిరిగి వెళ్ళిపోయాడు.

ఇంటిదగ్గిర [illegible] ఆమె [illegible] నిలబడి ఉన్నాడు. అతన్ని చూడగానే ఆయన [illegible] చెప్పుకున్నారు. [illegible] మాట్లాడుకున్నారు. తరవాత [illegible] వచ్చింది.

"[illegible] కాని [illegible] చదువుకున్నాడు," అన్నాడు [illegible].

"[illegible] లేకుండా [illegible] ఏం లాభం,"

అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"అతను నోటనే సంపాదించక పోతే వస్తుందా లా?"

"అలా కాదు. అయినా ఈ తాపత్రయం అంతా డబ్బుకోసమే కదా."

"అదే వొస్తుందిడబ్బు నెమ్మదిగా. పెళ్ళి పుణ్యమూ అని పొగరూ, దురుసుతనం తగ్గాయి. క్రమంగా అన్నీ అలవాటౌతాయి" అన్నాడు సాంబశివయ్య.

జస్టిస్ జగన్నాథం మెదడులో చరచినట్టయింది. సాంబశివయ్య వెళ్ళి పోతానన్న మాటలు సరిగా వినిపించుకోనే లేదు. అతను చెప్పిన విషయాల గురించి ఆలోచించడంలో మునిగిపోయాడు.

ఇలా జరుగుతుందనే భయం జస్టిస్ జగన్నాథానికి మొదటినుంచీ ఉంది. అప్పుడు ఉద్రేకంలో బాగా ఆలోచించకుండా పెళ్ళి చేసుకుంది నిర్మల. ఆమె సంస్కారం వెంకటరమణ సంస్కారానికి భిన్నమైంది. అతని పద్ధతులు ఆమెకు సరిపడవని తనకి తెలుసు. అందుకే వెంకటరమణమీద ఎంత అభిమానమున్నా నిర్మల పెళ్ళాడతానన్నప్పుడు ఆయన వెంటనే ఒప్పుకోలేదు. ఇప్పుడు తన సందేహాలన్నీ నిజరూపం దాలుస్తున్నాయి. వెంకటరమణలో ఉన్నదని నమ్మి, తను ఎంతో కాలంగా పరిశోధిస్తున్న ప్రత్యేకతని, ప్రతిభని, ప్రజ్ఞని సాంబశివయ్య యథాలాపంగా "పొగరు" "దురుసు తనం" అన్నాడు. తను ఆత్మ విశ్వాసం అంటాడు, ఓటమి అంగీకరించలేని గుండె నిబ్బరం, కార్యసాఫల్యం కోసం పూనిన దీక్ష. వెంకటరమణ ఆడంబరం, ప్రచారం లక్ష్యసిద్ధికి పునాదులు. అతను ప్రతిపక్షులమీద చూపించే నిర్లక్ష్యం, కోపం, అసహ్యం కార్యసాధనకి మెట్లు. నిర్మల వెంకటరమణని అర్థం చేసుకోలేదు. స్వార్థంతో అతన్ని తన పద్ధతుల్లోకి తీసుకురావడానికి ప్రయత్నించింది. ఈ ఘర్షణలో అతని ప్రత్యేకత అణగారిపోయింది. అనాలోచితంగా అతని భవిష్యత్తు ధ్వంసం చేసింది నిర్మల. ఇప్పటి కయినా మించిపోయిందేమీ లేదు. కూతురికి అంతా విపులంగా బోధించాలి.

"నిర్మల్" అని పిలిచాడు.

నిర్మల వచ్చింది.

"నిన్నొక మాట అడగాలను కొంటున్నాను."

నిర్మల మాట్లాడలేదు.

"వెంకట్ ప్రాక్టీసు ఎలా ఉంది?"

నిర్మల కళ్ళలో నీళ్ళు తిరిగాయి. పక్కకి తిరిగి విదిలించుకుంది.

"ఇదంతా నువ్వు చేసుకున్నదే" అందా మనుకున్నాడు.

"ఏమన్నా వొస్తూందా?" అన్నాడు.

"మునుపటి లాగా లేదు," అంది నిర్మల.

"ఏం?" అన్నాడు.

"ఏమో—"

"వరదయ్యా, రాఘవులూ కేసులు తీసుకు రావడం లేదా?" జస్టిస్ జగన్నాథం విసుగుతో కుదించుకుపోయి అడిగాడు. ఆయనకి టవుట్సు,— కోర్టు పక్షులు— అంటే అసహ్యం. అయినా అల్లుడి పద్ధతులకి అడ్డుతగలడం ఇష్టంలేక చూసీ చూడనట్టు ఊరుకున్నాడు.

"ఇప్పుడు వాళ్ళని చేర్చడంలేదు." అంది నిర్మల.

"ఏం?"

"ఏమో—"

తరవాత ఏమడగాలో ఆయనకి తోచలేదు. నిర్మలే అంది.

"ఏదైనా ఉద్యోగం చూసి పెడితే బాగుంటుంది."

"ఉద్యోగం ఎందుకు నిర్మల్" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"ఎంత కాలం ఉన్నది తింటూ కూర్చుంటాం?"

"అసలేమీ రావడంలేదా?"

"మునపటిలాగా ప్రయత్నం చేస్తున్నట్లు లేదు."

"నువ్వు అతనిపనిలో జోక్యం చేసుకో కూడదు నిర్మల్" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"నేనేం చేశాను?"

"వెంకట్ పద్ధతులు మార్చడానికి ప్రయత్నించకూడదు."

"ఏపద్ధతయితే నాకెందుకు, ఇంత సంపాదించి పడెయ్యమంటాను. అంతే. ఇప్పుడు ఇద్దరమే కాదుగా, పాపతో కలిసి ముగ్గురం"

"ఔను" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"నాకంతా అయోమయంగా ఉంది. వెంకట్ ఇలా మారిపోతాడనుకోలేదు" అంది నిర్మల.

అప్పుడే వెంకటరమణ ఆఫీసు నుంచి వచ్చాడు.

"నేను భోజనాలసంగతి చూస్తాను" అని నిర్మల వెళ్ళిపోయింది. వెంకటరమణ మామగారితో కబుర్లలోకిదిగాడు.

"ప్రాక్టీస్ ఎలా ఉంది?" జస్టిస్ జగన్నాథం అడిగాడు.

"బాగానే ఉంది" అన్నాడు వెంకటరమణ.

"ఎంతవస్తూంది?"

"ఏమీరావడంలేదు."

"ఏం?"

"ఇప్పుడు మేజిస్ట్రేట్ కోర్టుకి వెళ్ళడం లేదు. ప్రొహిబిషన్ కేసులన్నీ వదిలేశాను" అన్నాడు వెంకటరమణ.

"నీపని చాలమటుకు యస్. యస్. యమ్. కోర్టులో కదా. అక్కడికి వెళ్ళక పోతే ఎలా?" జస్టిస్ జగన్నాథం అడిగాడు.

"ఇక్కడి కోర్టుల్లో వాతావరణం నాకు సరిపడడం లేదు. హైదరాబాదు వొచ్చేద్దా మనుకుంటున్నాను" మునుపు వెంకటరమణ ఇలా మాట్లాడితే జస్టిస్ జగన్నాథం ఆశ్చర్య పోయేవాడు. ఇప్పుడు ఈమాటలు అతని నోటికి అతికినట్టు సరిపోయాయి. వెంకటరమణ రూపులోనూ రీతిలోనూ కూడా ఎంతో మారిపోయాడు. సౌమ్యత, నెమ్మది అలవడ్డాయి.

"ఇక్కడివాతావరణానికేమొచ్చింది?" అన్నాడు జస్టిస్ జగన్నాథం.

"మీరు జడ్జీగా బెంచీమీద కూచుంటారు కాబట్టి మాపాట్లు తెలియవు. నానాగడ్డీ కరిచి, అన్నిరకాలవాళ్ళనీ పట్టుకుని పాకులాడాలి మేం. నేనిన్నాళ్ళు పని సంపాదించడానికి ఎన్ని అవతారాలు ఎత్తానో తెలిస్తే మీకు అసహ్యం వేస్తుంది" అన్నాడు వెంకటరమణ.

తనకి తెలిసిన విషయాలు గుప్తంగా ఉంచడమే ఉత్తమం అనితోచింది జస్టిస్ జగన్నాథానికి.

మళ్ళీ వెంకటరమణ అన్నాడు.

"పాపం, నిర్మల్ మాత్రం ఎంతకాలం నాకోసం ఇక్కడపడి మగ్గుతుంది. తనకోసమైనా హైదరాబాదు వచ్చెయ్యాలి."

నిర్మల వొచ్చి భోజనానికి లేవమంది. జస్టిస్ జగన్నాథం తరవాత తింటానన్నాడు.

ఆయనకిప్పుడు పరిస్థితి అర్థమైంది. ఇందులో నిర్మల తప్పు లేదు. ఆమె వెంకటరమణని మార్చడానికి ప్రయత్నించలేదు. అతని మార్పు స్వయంకృతం; నిర్మలమీది ప్రేమ వల్లా, ఆమె సంస్కారంమీద గౌరవంవల్లా తన నాగరికతా, సంస్కారంమీద చిన్న చూపువల్లా పుట్టింది. ఈ మార్పులో అతని ప్రత్యేకప్రతిభ అడుగంటిపోయింది. తిరిగి తెచ్చుకోడానికి ప్రయత్నించమని చెప్పి ప్రయోజనం లేదు; చెప్పినా వింటాడనే ఆశ లేదు; విన్నా అది వస్తుందనే నమ్మకమూ లేదు.

జస్టిస్ జగన్నాథం కుర్చీలోనుంచి లేచి భోజనాలగదిలోకి వెళ్ళాడు. వెంకటరమణ భోజనం అయిపోయింది. నిర్మల ఏవో సర్దుతూంది.

"వెంకట్ ఎక్కడ?" ఆయన అడిగాడు.

"కోర్టుకి వెళ్ళిపోయారు," అంది నిర్మల.

"నిర్మల్ !—"

నిర్మల చేతిలో పళ్ళెం సైడ్‌బోర్డ్ మీద పెట్టి వెనక్కి తిరిగి చూసింది.

"మీరు మాతో హైదరాబాదు వొచ్చెయ్యండి. వెంకట్‌కి ఉద్యోగంకోసం ప్రయత్నంచేద్దాం." అన్నాడు జస్టిస్ జగన్నాథం. ★



వనితాలోకం

సంయోగ వియోగాలు

('సంయోగ వియోగాలు వసంత గ్రీష్మాల వంటివి.' వియోగానికి అంతా విముఖులే. వేసవి యెండ కావాలని యెవరూ అనుకోరు. అయితే వియోగం (తాత్కాలికం) లో ఉన్న నిజమైన ఆనందం సంయోగంలో ఉండదనేది అనుభవ పునరుక్తి: 'కేవలము పైకి కఠినుండు గ్రీష్మరాజు' అనే మాట అందుకే వియోగానికి వర్తిస్తుంది.)

సంయోగంలో ఎక్కువ ఆనందం ఉందా, లేక వియోగంలో ఎక్కువ ఆనందం ఉందా అన్నది నిజంగా ఒక సమస్యే. కొంతమంది సంయోగంలోనే ఆనందం ఉందంటారు. మరికొంతమంది వియోగంలోనే నిజమైన అనుభూతి ఉందంటారు.

మా వరసకి ఒక అమ్మాయి. ఆమె భర్తకి దూరదేశంలో ఉద్యోగం అయింది. ఆమె భర్తతో వెళ్ళిపోవాల్సిన రోజు వచ్చింది. దూర ప్రయాణం, కొత్తదేశం అన్న భయం ఉన్నా లోపలే అణుచుకుంది. కొత్త దేశంలో కొద్ది రోజులు తెలియకుండానే గడిచాయి. ఇక తర్వాత—మనవాళ్ళక్కడ ఎలాగున్నారో, యీ పాటికి ఏం చేస్తూ ఉంటారో అని ఒకటే ధ్యాస. ఇలా ఉండగా, అమాంతం ఒక రోజు ఏ చెల్లెలు పెళ్ళినో ఆహ్వానం వచ్చిందనుకోండి. భర్తకి శెలవుండి వెళ్ళగలిగినట్లయితే బాగానే ఉంటుంది. ఏ కారణాలవల్లో వెళ్ళలేకపోయిందనుకోండి. ఇక చూసుకోండి ఆమెబాధ. అమ్మా వాళ్ళు యీ పాటికి ఏంచేస్తూ ఉంటారో, పెళ్ళి పందిట్లో ఉంటారు గాబోలు అని ఆలోచిస్తూ కూర్చుంటుంది. పెళ్ళిరోజున యిక ఆమెకు అన్నం సహించదు. ఈపాటికి పెళ్ళివారు తోటలో దిగుతారనో, లేక యీ పాటికి మంగళ సూత్రధారణ అనో, మరోటనో లేక మరోటనో ఆలోచిస్తూనే ఉంటుంది రోజల్లా. ఇది ఒక రకంగా వియోగమే. ఇలాంటి పరిస్థితుల్లో విచారించవాళ్లూ ఉన్నారు. ఆనందించే వాళ్ళూ ఉన్నారు. అయితే ఆనందించే వాళ్ళు బహు కొద్దిమంది.

ఇంకో సంగతి: మా పక్కింటి యశోద నాకు ప్రాణ స్నేహితురాలు. ఆమె పురిటికి పుట్టింటికి వెళ్లాల్సివచ్చింది. ఇక ఆమె వెళ్లిందగ్గర్నుంచి వాళ్ళాయన ఒకటే ఉత్తరాలు వ్రాయటంట. తనకు రోజో యుగంలా గడుస్తోందని. (ఇలాగని ఆమె తర్వాత చెప్పింది లెండి). ఎలాగయితేనేం ఆర్నెల్ల తర్వాత ఆమె తిరిగొచ్చింది పసిబిడ్డతో. కొన్నాళ్లు

ఎస్. ఎ. కామేశ్వరి

గడిచాయి, ఆనందంగా సినిమాలతో, షికార్లతో. ఇక తర్వాత, తర్వాత ఆయన ఒకటే విసుక్కోవడం. తనకు యిల్లు నరకంలా ఉందిట. ఇంట్లో తను ఒక్క రోజు కూడా ఉండలేడుట. (ఆయన కొంచెం కోపదారి మనిషి అందరూ అలా ఉండరనుకోండి). తనకి ఆర్నెలయినా అయ్యగారు హోటలే బాగుందట ఇది వరస. మరి దీన్నేమంటారు మీరు? వియోగంలో ఆనందమంటారా, లేక సంయోగంలో విచారమంటారా?

మరో సంగతి. మనం ఇలు వదిలిన ఏ రెండేళ్ళకో, లేక మూడేళ్ళకో తిరిగి మన ప్రాంతాలకి... వెళ్లాలనుకున్నామనుకోండి. ఇక ప్రయాణం ఇంకా వెళ్లలేదన గానే ప్రయాణం రోజుకి ఎదురుచూస్తూ ఉంటాము. ఇక పిల్లల సంగతి. వాళ్ళ స్నేహితులతో "మేం ఊరికెళుతున్నామురా" అని డాబుగా పోజు పెట్టి చెప్తారు. ఆ ప్రయాణం రోజు రానేవస్తుంది. రైలెక్కిన దగ్గర్నుంచీ మనయింట్లో ఉన్నట్టే భావన. చెల్లాయి ఎలా ఉందో, చిటితమ్ముడు (వాడు ఇంకా చూడనివాడు లెండి!) ఈపాటికి నడుస్తూ వెధవ పొరపాటులు చేస్తూ ఉంటాడు కాబోలు. పక్కింటి పిన్నిగారి సత్యవతి కాపరాని కెళ్లిపోయిందేమో. ఊరు బాగా మారిపోయి ఉంటుంది అని ఒకటే ఆలోచనలు. సరే ఇక భర్తగారి సంగతీ ఇంచుమించు అలాగే ఉంటుంది. మనవాళ్ళంతా ఎలాగున్నారో, తమ్ముడు బాగా ఎదిగి ఉంటాడు. మరదలు ఎలాగుంటుందో (క్షమించండి గురదృష్టవశాత్తు తమ్ముడి పెళ్ళికి వెళ్ళలేకపోయారనుకోండి) తన స్నేహితులంతా ఇంకా అక్కడే ఉన్నారో, ఏంచేస్తున్నారో. అని ఇలాగ ఒకటే ఆలోచనలు. ఇలా ఆలోచనా సముద్రంలో మునిగిపోయి మునకలు వేస్తూనే ఉంటాం ఆఖరికి మన ఊరు రానేవస్తుంది. ఇంట్లో అడుగుపెట్టిందగ్గర్నుంచీ కుశల ప్రశ్న పరంపరలు కొంతసేపు జోరుగా సాగుతాయి. ఈమధ్యలో 'మాకేంటి తెచ్చావత్తయ్యా' అంటూ 'మాకేంటి తెచ్చావత్తయ్యా' అని వగలుపెట్టి పిల్లలు సంచీలూ, పెట్టెలూ వెతికేస్తూంటారు. ఈసందడి అయింతర్వాత ఇక్కడి సంగతులు వింటూ, అక్కడి వింతలూ, విశేషాలూ చెప్పడంలో రెండు మూడురోజులు కులాసాగా గడిచిపోతాయి. ఫలానావారి కామేశ్వరి వచ్చిందిట అని తెలిసిన స్నేహితులు వస్తారు. ఈ విధంగా మొదటి వారం కులాసాగా గడిచిపోతుందనుకోండి. ఇక తర్వాత ఎవళ్ల ధోరణిలో వాళ్లు పడిపోతారు. ఇదీ సంయోగంలో వచ్చే ఆనందమే ఇకపోతే - యింటి దగ్గర యేదో కొన్ని కారణాలవల్ల కొన్నాళ్ళపాటు ఉండిపోవాలని వచ్చిందనుకోండి. ఇక చూసుకోండి. మొదట, 'ఏమమ్మా, వచ్చేవా...' అని ఆప్యాయంగా పలకరించినవాళ్లే,

వాళ్ళ డైరీల్లో ఓ రోజు...

భాను

'పెళ్ళి వద్దన్నావుటగా!' భుజంమీద చెయ్యివేసి ఆప్యాయంగా అడిగింది భాస్కరం. నవ్వి ఊరుకున్నాను. చాల తెలివితక్కువపని చేశావు. పెళ్ళి మానేసి ఏంచేద్దామని. స్వేచ్ఛ ఉండదని భయమా? ఏమో అతను మంచివాడవకూడదూ. నీవు సుఖపడాలేమో. మానేసి ఏం బావుకుందామని?' అంటూ నాకు గంటనీతులు చెప్పింది. చివరగా 'అంత ఉబలాటంగా వుంటే నీవు చేసుకో, నన్ను చంపకు' అన్నాను. 'చేసే వాళ్ళుండాలి గాని... చేస్తానంటే నీలా వద్దనను' అనుకుని జవాబిచ్చింది. అవును. పాపం దానికంటే పెళ్ళికి వచ్చిన వాళ్ళు ఇద్దరు అక్కలున్నారు పైన. ఇంక దాన్ని గురించి ఎవరు పట్టించుకుంటారు. అసలు భాగ్యమో మరి వాళ్ళక్కలకి వచ్చినవాళ్ళు దీన్ని మాని దీన్ని చేసుకుంటాం అంటారట. దానికి చేసెయ్యండి అంటే పెద్దవాళ్ళకి కాంత ఎలాగే వాళ్ళకేం లోపంవుందో అనరూ అంటాడట తండ్రి. పాపం దీనికి లేదు. వాళ్ళకి లేదు. ఏదో చదువుకున్నాకదా ఉద్యోగం చేస్తానంటుంది. అదీ వీల్లేదంటాడాయన. పాపం భాస్కరం ఏంచేస్తుంది? ఇంటికి పెళ్ళివారొస్తే పాపం దీని అవస్థ చూడాలి. గడిచాటి చాలిక్యరు 'మా అక్కలకి చేలు గుమ్మరించలేరు భానూ ఎలా అవుతాయి? నేను అందంగా వుండటంకూడ వాళ్ళకి పెళ్ళి కాకపోవటానికి ఒక కారణం' అంటుంది.

ఫలానా వారి కోడలేశ్వరి యింకా పుట్టింటో ఉండిపోయిందేం? ఏమిటి కథ? అని ఆలోచిస్తారు. ఇక మరి కొందరు చిలవలూ పలవలూ కల్పించి ఇది కథ అని లేనికథలు సృష్టిస్తారు. ఇక వదినామరదళ్ళు పిల్లిమీదా ఎలుకమీదా పెట్టి సూటీపోటీ మాటలు విసురుతూనే ఉంటారు. ఇవన్నీ వింటూ ఉంటే ఛీ, ఎందుకొచ్చినట్లు అనిపిస్తుంది. ఇది ఒక విధంగా సంయోగంలో విచారమే అవాలి ఇలాంటిది చాలా మందికి అనుభవం కూడా కావచ్చు.

అందువల్లనే చెప్పొచ్చే దేమిటంటే, సంయోగ వియోగాల కలయిక అతిగా కాకుండా. మితంగా ఉన్నట్టయితే అందులోనే ఆనందం ఉన్నాయంటాను. మరి మీరేమంటారు? ★

ఇరవై నాల్గు గంటలూ పిల్లని ఆడిపోసు కోవడమే పని అనసూయమ్మగారికి. ఆడవాళ్ళకి ఆడవాళ్ళే ఎక్కువ శత్రువులు. వాళ్ళ సుపుత్రుడు మరీ విర్రవీగిపోతాడు ఈవాడ లోని ఆడపిల్లలందర్నీ తినేస్తున్నట్టు చూస్తాడతడు. అన్నయ్యకి చాలా కోపంగా వుంది నామీద. నా బరువు మోయలేడట. వాడిమీద ఎక్కడ పడుతుందో నా భారం అని వాడిభయం కాబోలు. 'పెళ్ళివద్దంటే సరా, నీతిగా బ్రతకాలి' అంటుంది ప్రక్కావిడ. ఆవిడకూతురు మేటి వగలతో తిరుగుతుందని తెలిసి ఊరుకుని ఊళ్ళోవాళ్ళకి నీతులు చెప్పుతుంది. ఏం మనిషి! నవ్వొస్తో

అమృత

వివాహాలో తెలీలేదు. 'ముసలమ్మగారి మనవరాలు లేచిపోయిందట' అంటున్నారు. ఎందుకు లేచిపోయిందో ఆలోచించరు. ఇష్టంలేని పెళ్ళి చేస్తానంటే లేచిపోయింది. ఆమాట ఒప్పుకోరే. విచిత్రమైన మనసులు వీళ్ళవి.

మాధురి

పేరకపోయి వచ్చాను బాబూ యీ పెళ్ళికి! రెండు వేపుల వాళ్ళూ బంధువులవటంవల్ల మరీ తప్పవలసింది కాదు. అటూ ఇటూ పెళ్ళికాని యువతీ యువకుల లిస్టులు తయారుచేసి ఎవరి కెవరు జతో వాళ్ళే నిర్ణయించేస్తున్నారు. ఘోరం! నేనూ, శారదా అద్దం ముందు నిలబడి జొడ్డు సవరించుకుంటున్నాం. ఇంతలో శారద కాబోయే ఆడబిడ్డ తనిద్దరి పిల్లల్ని వెంటేసుకుని వచ్చి ఏమర్రా యింగ్లో మీ నిరంజనం అత్త ఎవరు? అంది. వాళ్ళు చెప్పేలోపున వెకిలిగా నవ్వుతూ "ఇదే కదూ!" అంది నన్ను చూపెట్టి. తీసి పెట్టి లెంపకాయ కొట్టాలనిపించింది. (శారద కాబోయే భర్త) నా మతిని అక్క తెచ్చుకున్నాడు అది హాస్యమా? మోటు మనుషులు. 'వాళ్ళని తెల్సినే వదినా వాళ్ళత్త ఎవరో!' అన్నాను. పిన్ని బలవంతం. శారద నేను స్వంత అక్కచెల్లెళ్ళలా ఒక్కచోట పెరగడం ఈ పెళ్ళికిప్పుడుండా వస్తే చేశాయి. పెళ్ళి అప్పుడే వద్దని చెప్పుకుంటున్నానో వెక్కిరింపు మధ్యాహ్నం సందిట్లో కనబడి 'ఓహో ఎమ్మెగారూ' అని పిలుస్తున్నాడు మావాడు. రవణ దీన్ని తన కోడలుగా చేసుకోవాలని మహా అనుకుంది కాని ఇది చేసుకోనంది అని ప్రక్కావిడకి వివరిస్తున్నాడు. ఆరవణగారి కొడుకు ఎంత ప్రబుద్ధుడో ఎవరికి తెలీదు. పి. హెచ్. డి. వుంటే సరేమిటి. సంస్కారం లేక పోయాక. ఒక్కతే పిల్లకు. మళ్ళీ యిలాంటి ధాన్య రాదు. లోటేదో నీ వక్కను చదువు అని మామ తెగనీయలు బోధించారు. ఇది మంచి అంత మంచి సంబంధమైతే, అంత చదువుకోలేకపోతే నీకూతురికి చేసెయ్యక నన్నెందుకు చంపుతావు అన్నా వినుకుంటే ఎంత కోపం వచ్చింది మామకి! తన కూతురికి మరి పనికిరాదు ఆ సంబంధం. ఏమిటో ఆ బుద్ధి మరి. నిన్నెవడు కట్టుకుంటాడో గయ్యాళి అంటాడు. ఆ భయమూ నా. నిన్నెం కట్టుకోనుతే. వచ్చే వాళ్ళెవరో వాళ్ళ ముసిలి దావాళ్ళ తిప్పలు అన్నాను. అవును మరి. నాకు ఎంత కోపం వచ్చిందో అనకేం. ఈ సాయంత్రం పార్టీలోనూ అంతే. తోటి డింత మంది పెళ్ళికొడుకులు. కాదా చూసుకో. ఎవరు వచ్చారో చూసి ప్రశంసిస్తూ మరి. పెళ్ళి చేస్తే వచ్చేవారు. ఎమ్మె చదువుతున్నా మరి, ఏగులో అన్నాడు, చీరల వెతుకున్నట్టు. నాకు కోపమూ కోపమా! అలవాటా? ఏమిటో మరి. ఆ ఎత్రిబుద్ధి హొటలు అబ్బాయికి పరిచయం చేస్తున్నాడు. 'పెళ్ళి వద్దని చదువుకుంటున్న మా వేంకటరమణ కోడలు!' అని. మూండామూట ఎందుకు. నేను మాత్రం వదిన్నా నా! సరేనా వాళ్ళ యింకే చేసుకోనన్నానుకబోలు. కళ్ళనీళ్ళు తిరిగాయి నాకు.

సరోజ

'కన్నెగ సాని' పాటలు పాడుతూ వేసుకుంటూ హుషారుగా వచ్చాను ఇంట్లోకి. "ఏం చేస్తున్నా వింతసేపు కాలేజీలో" అంటూ అన్న ప్రశ్న నిలబెట్టింది ఒంక్షనికి నవ్వొనన్నాను. "ఇంట్లో చెప్పవద్దూ. రాత్రిదాకా ఏమిటా తిరుగుళ్ళు. ఆ పిల్లని కావూ? పరువు మర్యాద ఏమైనా నిలబడాలా? పెళ్ళి కావాలా అక్కర్లేదా?' అంటూ నన్ను. నాకు చనువిచ్చిన అమ్మనీ నా మాటలు అన్నారు నాన్న. హుషారంతా నీరయిపోయింది. ఇంతలో ఏమైపోయిందని, చాదస్తం కాకపోతే. ఎప్పుడైనా నేను చెప్పకుండా వెళ్ళానా. ఏమీ ఆలోచించకుండా అనేశారు. కాలేజీ వదలంగానే గార్డెన్‌లో

★ వాళ్ళ డైరీల్లో ఓ రోజు... ★

శకుంతల చెప్పింది. 'కన్నెరపాని' నాటకం వుందని తెలుగు అసోసియేషన్ ఫంక్షను చీను. చీకటిపడకుండా వెళ్లి పోదాం లే మంచినాటకం కదా అని వుండిపోయాను. అయినా ఏ మంత రాత్రయిపోయిందని! ఏడుగంటలే కదా అవుత. అసలే కోపంగా వున్న నాన్నని అమ్మ ఆడిపోస్తోంది. 'నాకేమీ పెళ్లి కాదురా పదహారేళ్ళు వచ్చాయా లేడిలా ఎదిగింది' అంటూ. పొడుగ్గా వుండటమూ దోషమే. అప్పుడే పెళ్లేమిటి? ఆడ పిల్లలై పుట్టడంకూడ మహా పాపం!

లలితవాళ్లింట్లో ఎంత ఫార్వర్డ్ గా వుంటారు. 'రిపబ్లిక్ డే' పెరేడ్ లో పాల్గొనటానికి ఢిల్లీ వెళ్తోంది ఒక్కర్తగా. లలిత పెర్సనాలిటీకన్న నీది బావుంటుంది. వెళ్లానంటే పంపిస్తానంది ఆఫీసరు. ఇంట్లో వీళ్ళు పంపరు. జాలిగా చూసిం దావిడ. లలిత ఎంత అదృష్టవంతురాలు! అమ్మ పరేసరి. 'అలగూ, అచోక్కాలు. పాపం! ఆడపిల్లవు కావుటే. పెళ్లి కావక్కర్లేదూ' అంది. ఒళ్ళు మండిపోయింది. 'నీకేం నష్టం. నా కసలు పెళ్లే వద్దు.' అన్నటుంటే 'అ తవు!' అమ్మ అదిలించింది. ఎంత ఏడుపొచ్చిందని నాకు. అయినా ఏం చెల్లితో. ... బావుంటూ చేసుకుంది. చదువంతా పాపం నీకే చెప్పించారు. వీళ్ల పెళ్లి తీరాక "నాకు నువ్వంటే అసహ్యం. కొన్నాళ్ళు మహాతల్లీ!" అన్నాట. అభిమానపడి వచ్చేసింది. అంతా కొడుల్లా వాడిచేశారు దాన్ని. పాపం న్నా అక్కా చెవ వడ వుండాలిట! ఎందుకుండాలో మరి. వెళ్లింది మళ్లీ. ఏం జరిగిందో విషమింగి చనిపోయింది. చచ్చే ముందు "నిన్ను ప్రేమించగలడని నిస్సే శే.. ఋజువు చేసుకుని మరీ చేసుకో సరోజా!" అంది. లీలని నేనెలా మరిచిపోగలను? పెళ్లి చేసుకుంటే ఎలా వుంటుందో కదా జీవితం! చేసుకోపోతే యిలా. లీలన్నట్టు ముందుగా ఋజువు చేసుకోవడం సాధ్యమా? కేవలం లాటరీలు ఈ పెళ్లిళ్ళు. ఎవరి అదృష్టంబట్టి వాళ్ళకి అలా దొరుకుతారు అంటుంది అమ్మ! అలా సరిపెట్టుకుని రిస్క్ తీసుకోవల్సిందేనన్న మాట. ఆడపిల్లలు బి. ఎ. లు పాసవ్వాలి. పైజాలు కట్టుకోవాలి. అన్నీ చేయాలి కాని అదుపు దాటకుండా యింటికి రావాలి. అవసరానికైనా మొగవాళ్ళతో మాట్లాడకూడదు. సినిమాకి ఒంటరిగా వెళ్ళకూడదు. ఏమిటో ఈ భావాలు పూర్తిగా ముందడుగు వెయ్యలేక. పూర్తిగా పూర్వాచారాలు పాటించలేక మధ్యస్తంగా వుండే ఇళ్ళల్లో యింతే.

రాధ

మధ్యాహ్నం లాబ్ లోంచి వస్తుంటే 'గోపాలం!' అని అరిచాడు మూర్తి. మొన్న నాటకంలో గోపాలం పాత్ర వేశానుగదూ. ఈ వెటకారమే పక్క విద్యార్థి నవ్వుతున్నాడు నన్ను చూసి. ఏం చేస్తే తన సౌఖ్యం పోయిందో! ఆడపిల్లలయితే నాటకాలు వేయకూడదా? మానర్స్ లేకుండా అంతమందిలో పట్టుకుని అలా అరుస్తాడా. ఛీ. మూర్తిమీద ఈరోజువరకు ఉన్న గౌరవం అంతా ఎగిరిపోయింది నాకు. ఎవ్వరిచేత పల్లెత్తుమాట అనిపించుకోలేదింత వరకూ. చాలా బాధపడ్డాను మూర్తి వెలితనానికి. 'ఇంత ఫూలిష్ గా వుంటావనుకోలేదు లలితా' అంటే నీకు కోపం వద్దుగనీ, నీవు డ్రామాలో వేయకుండా వుండాల్సింది. మన కుటుంబ గౌరవం అదీ కాస్త ఆలోచించవద్దూ, ఆడపిల్లల కాలేజీ అయితే ఫర్వాలేదు' అంది. లలితేనా? నీది కళాహృదయం రాధా! ఆ కళాపిపాస తీరిపోనివ్వకు. భయమెందుకు అని నాటకంలోకి నన్ను ప్రోత్సహించింది లలితేనా అనిపించింది. సరదాకి ఆడపిల్లలు నలుగురు కలిసి స్వతంత్రంగా ఎవ్వరి డైరెక్షన్ లేకుండా ముందడుగు వేసినందుకు, చేయూత యిచ్చి ప్రోత్సహించాల్సింది పోయి యిలా...

ఇంతకీ అసలు తప్పెవరిది? దేశంలో ఎన్ని ఆడపిల్లల కాలేజీలు ఉన్నాయి. మా దగ్గర వంతులనుంచి మగపిల్లల కాలేజీల్లోనే చదువుతున్నారు. ఇంక వాళ్ళల్లో కళలు, నాట్యాలు అన్నీ అణగారిపోవాల్సిందేనన్న మాట ఎందుకీ చదువులు? ఏం కల్పరు అన్ని

సరళ సలహా!

లోగడ నేను పెళ్లిచూపుల విషయమై ఇచ్చిన సలహామీద నాకు కొన్ని ఉత్తరాలు వచ్చాయి. ఒకరు "పెద్దలున్నారు జాగ్రత్త" అని హెచ్చరించారు. మరొకరు నా సలహా చాలా సమంజసమన్నారు. మధ్యస్తంగా ఒకరు ఇది ఆచరణలో ఎంతవరకు సాధ్యం అనే తర్కంలో మునిగిపోయారు.

మొత్తంమీద ఎవరూ నా సలహాను వ్యతిరేకించలేదు

అంటే పెళ్లిచూపుల 'అవస్థ'ను ఒక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే అభిలాష అందరికీ ఉందన్నమాట! అయితే ఏదో కట్టుబాట్లభయం కొంత అడ్డు వస్తున్నదని వీళ్ళ తాత్పర్యం.

పూర్వం కట్టుబాట్లు కట్టుదిట్టంగా ఉన్నప్పుడే స్వయంవరం సదాచారం అయింది గాంధర్వ, రాక్షసవివాహాల శాస్త్ర సమ్మతాలైనాయి.

నేనడిగేదల్లా ఒక్కటే. పెళ్లిచూపులకి స్వయంవరానికంటే ఒక గొప్ప సంస్కారం ఉంది. సంస్కారంతో పాటు ప్రయోజనాలు అధికంగా కలిగేరీతిని ఇదొక వ్యవస్థగా రూపొందాలి. అందుకు ముందు యువతి నడుంకట్టాలి.

చీరలమీదకి డిజైను



సి. ఉత్తర, షోలాపూర్.


వటుకు! ఉండబట్టలేక 'ఎందుకలా అయిపోయావ్' అని మూర్తిని అడిగాను మొటు దిగుతుంటే. 'అబ్బే. ఏం లేదండి! సీరియస్ గా తీసుకోకండి' అని నవ్వేశాడు. అది వట్టి మాట. ఏం మనిషికి ఆ పిల్లల్ని అలా గాలి గేయించంలో ఉద్దేశం ఏమిటి మాభయ్యా అంటే ఏం లేదు లాభా. అలా పిలుస్తారనుకో, అప్పుడా పిల్ల తడబడుతుంది. భయపడుతుంది. అది నాకు, కొంతమందికి అది సరదా! అన్నాడు. పైగా అంటాడు అప్పుడు చాల బావుంటుంది చూడ్డానికి అని. ఆ పిల్ల బెదిరిపోతే బావుంటుందట. ఇంక ఏ ఆడపిల్లలు ముందుకు వస్తారు! కొంపతీసి నన్ను కూడ రేపు అలా అరుస్తారా! ఇంట్లో తెలిస్తే! ఎంతో ధైర్యంగా వుండగలననుకున్న నాకు భయం వేస్తోందేమిటి! ఛ. నేనేం తప్పు చేశాను కనుక భయపడటానికి. ఇంక ఎప్పుడూ నాటకంలో వేయను అంతే!

గగన

ప్రతినెలలా అలా జాలిముఖం పెట్టా లేమిటి! జాలివిపళ్లలు. ఆఫీసులో ఆఫీసరు వాలివిపళ్లలు. లెటర్స్ డిక్టేట్ చేస్తుంటే వింటున్నాం. కాస్త ఆలస్యమైతే యింత సేపూ ఆఫీసుకెక్కడ అనడం. ఏమిటో ఆ ఆగాలు! సినిమాకి వస్తారా అనడం ఈ కొంగర్లు. నేరకపోయి శివరావుగారింటికి వెళ్ళాను. అతనెంత గొప్పరచయిత. కానాలని అతనితో పరిచయం చేసుకుని సాహిత్యంగురించి ఈ చిత్ర ప్రత్యుత్తరాలు జరిపాను. ఎంతో మర్యాదస్తు డనుకుంటే తీరా వెళ్లాక చేసుపాతాలు వల్లించాడు. నా సమస్యలా పాడైపోయింది. నాకు నా కన్న నయమనుకుంటుంది మల్లి. అతన్ని చూడకుండా వున్నా ఆగాధిస్తూ ఉంటే నాకెన్ని కని కాని ఆడపిల్లలంటే అంత లోకువేమిటో. అందుకే ఈ గొడవలు పడలేక పెళ్ళి మాటలు తెగి లించుకుని తనకి చిన్నప్పుడే పెళ్లయిపోయిందని చెప్పింది. అందరికీ పెళ్ళి మున్నంత ధైర్యం ఉండదు. అవసరమైన తొలి అబద్ధాలాడలేని వాళ్ళ సంగతి ఇంక సరేసరి. కార్తీకపౌర్ణమి ఈ రోజు. ఈ వెన్నెల ఎంత బావుందో. వెన్నెలంటే జ్ఞాపకం వస్తుంది, శశి పెళ్లినాడు కొలనులోనే అయింది. పెళ్లి కొత్తగా కుంకుమధరించి యిద్దరూ నిజనివేదనం చేసుకున్నారు. నిండుపున్నమి అన్నట్లు నాకోసం! అన్నాను. ఏదాని తీరతీర్చుకొన్న నాకు కుంకుమధరించి నిజనివేదనం అవుతుందనుకున్నానా! అదేం పాపం చేసుకుందో, అబ్బ! నైట్ క్వీన్ నావన అలలు అలలుగా గాలిలో తేలివచ్చి ముంచేస్తోంది. చల్లగా ఎంత హాయిగా వుంది. ఎవరో శశిది చెప్పి. కృష్ణుడి మాయయ్యా

కాబోలు. ఎంత అందంగా వుంటాడు! ఎర్రటి ఛాయ. పెద్ద కళ్ళు. అందంగా వుంటాడు కదే అక్కా! అన్నాను ప్రొద్దున. "ఏమిటేవ్ తెగ వర్ణిస్తున్నావ్. ఏమిటి కథ?" అంది అదోలా చూస్తూ. ఛీ, ఏం మాట్లాడుతుంది. అంటే, ఏమిటో వుంటేనే తప్ప ఈ వయసులో ఒకరి అందచందాలు పొగడకూడదని అభిప్రాయం కాబోలు. అమ్మతో అప్పుడే అంటోంది. అమ్మా యి గారి దృష్టి అందచందాలమీదికి పోతోంది అని. నేను తోచక కిటికీలోంచి చూస్తుంటే కూడా అతనికోసమేననే అభిప్రాయానికి వచ్చేసింది అక్క. అక్క కూడ యిలా ప్రవర్తిస్తుందనుకోలేదు నేను. నాకే యిలాంటి సమస్యలు వస్తాయో మరి ఆడపిల్లలందరికీ వస్తాయో అర్థంకాకుండా వుంది. ఈ గొడవలు భగవంతుడా ఎవరైనా సరే కట్టుకునిపోతే చాలా బాగుంటుందనిపిస్తోంది. ★

అప్పుడూ ఇంతే— శంకర్.



పాకశాల:

స్వీట్స్

(బెంగుళూరు) పీచుదంగాయ హల్వా— బీట్ రూట్ హల్వాలు. కావలసిన పదార్థములు: పీచుదంగాయలు 4, చక్కెరగాని, బెల్లంగాని 1 వీశ, చిన్న కొలిగిన్నెడు మంచి నెయ్యి, ఏలకాయలు 15, జీడిపప్పు 0-4-0, కిస్‌మిస్ 0-2-0.

చేయు విధానము:- ఈ పీచుదంగాయలను పై చెక్కు తీసి, తురుముకోవాలి. ఈ కాయలలోపల మామిడికాయల లోపల జీడిలాగ జీడివుంటుంది. నిలువున ముక్కలు కోసి అది తీసివేయాలి. ఈ కోరు తున్న కోరును ఒక గిన్నెలో వేసి నీళ్ళుపోసి కడిగి, గట్టిగా పిండి ఒక స్టీలుగిన్నెలోగాని, కళాయి గిన్నెలోగాని పెట్టుకోవాలి. అందులో పైన చెప్పిన కొలత చక్కెరగాని (పొడికొట్టిన బెల్లం కాని) బెల్లం ఈ కోరుతో కలిపి బొగ్గు పొయ్యిమీద గాని, కిరసనాయిలుపొయ్యి మీదగాని పెట్టి సెగ ఎక్కువగా ముంగాలో పెట్టి తిరగాలి (అంటే ఒక ½ గంటసేపు) వుడికిన తర్వాత సన్నసెగ చెయ్యాలి, అంటే మంట తగ్గించాలి. పాకం అరిసెల పాకంలాగ రానిచ్చి చిన్న కొలిగిన్నెడు నెయ్యిపోసి కొంచెంసేపు కలియబెట్టి అడుగంటకుండా దించి, యాలుకలుపొడి చల్లి అంతా కలియబెట్టి, ఒక స్టీలుపళ్ళెంలో నెయ్యిరాసి ఆ పళ్ళెంలో పోసి చదునుగా అట్లకాడతో చేసి దానిమీద జీడిపప్పు, కిస్‌మిస్ వేసి చాకుతో డైమన్స్‌గా కోసి చల్లారనిచ్చి తింటె చాలారుచిగా బాగుంటుంది. చక్కెరకంటె బెల్లం అయితే చాలా రుచిగా వుంటుంది.

బీట్ రూట్ కూడ అంతా పైన పీచుదంగాయకు వ్రాసిన పద్ధతిలోనే. కాని ఈ దుంప చాలఎర్రగా నెత్తురులాగ వుంటుంది. కనుక 10 సార్లు కడిగి, పిండాలి. ఈ బీట్ రూట్ హల్వాచేసుకు తింటే శరీరమునకు రక్తము పట్టును ఆరోగ్యమునకు చాలామంచి హల్వా. పైన వ్రాసిన కొలతలే దీనికీను.

హాట్

అరటికాయ వడలు - ముల్లంగి వడలు. కావలసిన సామాగ్రి:—మంచి ఆకుపచ్చగా, లావుగా వుండే కూర అరటికాయలు 3. వేయించిన శెనగపప్పు ఒక పావు శేరు, పెద్ద ఉల్లిపాయలు 2, పచ్చి మిరపకాయలు 4, లవంగాలు 6, దాల్చిన చెక్క ముక్కలు 6, అల్లం-చిన్న ముక్క, కొబ్బరి చిప్ప చిన్నది 1. గసగసాలు-ఒక స్పూను.

చేయు విధానము: అరటికాయలు పైన చెక్కు తీసి సన్నని చక్రాల్లా నీళ్ళల్లో వేసుకోవాలి. తర్వాత ఒక గిన్నెలో యీ ముక్కలు వేసి చిటికెడు పసుపు ¼ టీస్పూను కారం, తగినంత వుప్పు వేసి ½ గ్లాసు నీళ్లు పోసి పొయ్యిమీద పెట్టి వుడకనివ్వాలి. నీరంతా అడుగంటకుండ యిగరనిచ్చి దించి పెట్టుకోవాలి. గసాలు, శెనగపప్పు శుభ్రముగా కడిగి వస్త్రంతో తుడిచి. దాల్చిన చెక్క, లవంగాలు ముందు మెత్తగా పొడికొట్టుకొని తీసి ఒక పక్కగా ప్లేటులో పెట్టుకోవాలి, తర్వాత అల్లం మెత్తగా నూరి అనుద్ది ఒక పక్కన పెట్టుకోవాలి. గసాలు, కొబ్బరి మెత్తగా నూరి అది ఒక ముద్దగా పక్కన తీసిపెట్టుకోవాలి. ఉల్లిపాయలు పొట్టుతీసి, అవి పచ్చిమిర్చి కచ్చాబిచ్చాగా దంచి అవి పక్కకు తీసిపెట్టుకోవాలి. తర్వాత వేయించిన శెనగపప్పు రోట్లో వేసి మెత్తగా పొడిదంచు కొని, ఆదంచిన పొడిలో వుడికి పెట్టి వుంచు కొన్న అరటికాయ ముక్కలు వేసి దంచాలి ముక్కలన్నీ మెత్తగా నలిగిన తర్వాత, ఈ మసాలా ముద్దలన్నీ మళ్లా యీ రోట్లో వేసేసి అన్నీ కలిసేలా దంచి, ఒక స్పూను వుప్పు నురల వేసి దంచి చేతో అంతా కలిపి తరువాత యీ ముద్దంతా ఒక గిన్నెలోకి తీసుకొని, పొయ్యిమీద కళాయి పెట్టి 1/8 వీశె నూనెగాని, డాల్డాగాని వేసి కాగిన తర్వాత ఎడమచేతిలో ఒక బాదం ఆకు గాని, లేక అరటి ఆకు చిన్న ముక్కగాని తీసుకొని చిన్న నిమ్మకాయంతముద్ద తీసుకొని వడలాగ తట్టి నూనెలో ఎర్రగా వేయించి తీసి ఒక గిన్నెలో పెట్టుకోవాలి. అన్నంలో నెయ్యివేసుకొని యీ వడలు కలుపుకు తింటే చాల రుచిగా వుంటవి పప్పు పులుసు చేసుకొని, యీ వడలు నంచుకొని తినవచ్చు. చాల రుచిగా వుంటవి. అన్ని ఇంట్లో వుండే సామానులే గనుక ఒక సారి చేసి చూడండి.

ముల్లంగికూడా అంతా పైన వ్రాసిన విధముగానే చేయ్యాలి. కాని ముల్లంగిలో చాల నీరు వుంటుంది గనుక ఇంకో ¼ పావు వేయించిన శెనగపప్పు కలపను. ఇవి చాల రుచిగా వుంటవి.

కొట్ర నిర్మలకుమారి, హిందూపురం.

ఆంధ్రహృదయేశ్వరుడు శ్రీరాముడు

(10-వ పేజీ తరువాయి)

రాముణ్ణే కనిపిస్తాడు. రామకథను పునః పునః రచించి ఒకరికన్న ఒకరు తెగ తెల్లు లనిపించుకున్నారు తెలుగు కవులు. తెలుగు వాఙ్మయంలో—దాశరథి శతకం. నోటికిగాని తెలుగువానికి ఒక అణా లోపిసుంది! పది హేనణాల తెలుగు వానికైతేం ఒక పద్యం నోటికి వచ్చి ఉంటుంది.

"శ్రీ రఘురామ చారు తులసీ దళధామ
శమక్షమాది శృం
గార గుణాభిరామ త్రిజగన్నుత శౌర్య
రమాలలామ దు
ర్వారకబంధ రాక్షస విరామ జగజ్జన
కల్మషార్ణవో
త్తారక నామ భద్రగిరి దాశరథీ కరుణా
పయోనిధీ."

ఇత్యాది పద్యాలు ఆంధ్రుల రామనామ ప్రపత్తికి మచ్చుతునకలు, 'శ్రీరాముని దయ చేతను' ధారాశుద్ధమైన కీర్తనలు తెలుగు జన మతిలో సుమతి శతకం వంటిది. వసు చరిత్ర కర్త అయిన భట్టుమూర్తి కృత్యాదిని శ్రీరాముని కళ్యాణలీల ప్రశంసించాడు. అయ్యలరాజు రామభద్రుడు రామాభ్యుదయము అనే కావ్యం రచించాడు.

ఇక రామాయణాలు తెలుగులో వెలసినన్ని మరే యితర భాషలోనూ వెలయలేదేమో! చారిత్రకుల పరిశోధనా ఫలయుంలోకి వచ్చినవే శతాధికం ఉంటాయి. వీటిలో వాల్మీకి భాస్కరుని 'భాస్కర రామాయణం' లబ్ధప్రతిష్ఠమైనది. 'రంగనాథ రామాయణము', 'మొల్ల రామాయణము', 'కట్టా వరద రాజకవి రామాయణము', 'రఘునాథ రామాయణము' గోపీనాథ రామాయణము. ఆనంద రామాయణము బహుళ జనాదరణ పాత్రములైన కావ్యములు, కంకంటి పాపరాజు 'ఉత్తర రామాయణము' అనితర సామాన్య శైలీ గాంభీర్యముకలది. తిక్కన మహాకవి 'నిర్వచనోత్తర రామాయణము' ఒక మహాకావ్యము. ఎఱ్ఱనకూడ 'రామాయణము' రచించినట్లు ధారాలు ఉన్నవి కాని—అది లభ్యము కాకపోవుట ఆంధ్రుల దురదృష్టము. ఇవికాక శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారి 'రామాయణము' ఒకటి ఉన్నది. కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ రచించిన 'శ్రీమద్రామాయణ కల్పవృక్షము' రసనిర్భరమైన ప్రౌఢ కావ్యము. కొగా తులసీదాస హిందీ రామాయణమునకు భాగవతుల వారి తెలుగు అనువాదము, కంబ రామాయణమునకు శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి అనువాదము ప్రత్యేకించి చెప్పుకొనదగ్గవి. ఆంధ్ర వాల్మీకి వావిలికొలను సుబ్బారావు, తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్య, ప్రవ్యతుల సుబ్బరాయ దీక్షితులు, రచించిన రామాయణములు బహుళ ప్రచారము పొందినవి. లక్కావఝ్ఝలవారి ఆశ్చర్య (అద్భుత) రామాయణానువాదంకూడా ఒకటి ఉన్నది. శ్రీమదజ్ఞాత ఆదిభట్ల నారాయణదాసు 'రామకథ' హరికథ—[illegible]! రసానంద, బ్రహ్మానంద ప్రద. పూర్వకవులలో కందుకూరి రుద్రకవి సుగ్రీవ విజయం ఒక అలఘు లఘు కావ్యం. ఇటీవలి [illegible] రామాయణం జనుల రామాయణ కీర్తనలు. తెలుగు వాడుకభాషలో వెలువడిన వేదుకైన రచన. మానవపెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రిగారి 'పంచవటి' మధుర పద్య కావ్యము. మానికొండ రామాయణము. ఇల్లే ఎంతరాజా. సుందరాచారి మున్నగు వారి రామాయణాలు కూడా. తెలియునివి, అముద్రితాలు, అప్రాప్యాలు ఎన్ని ఉన్నాయో! ఇక సంస్కృత రామనాటకములు అనేకులు తెలిగించారు.

జానపద రామాయణము

వాగ్గేయములు, కావ్యములుపోగా, తెలుగునాట కొత్త తెలియని కవిత్వాలు జానపద వాహినీ మహతీ స్వరలహరులై పొంగిపోయినవి. అనూచానముగా లంకాయాగం, కుశలాయణం, కుచేల కథ, సీత వేవిళ్ళు, లక్ష్మణదేవర నవ్వు, లక్ష్మణదేవర మూర్ఛ, ఊర్మిళ నిద్ర, రావణ వధ, అగ్నిపరీక్ష, మొదలయిన మధుర కవితలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికీ పల్లీయులలో ప్రచలిస్తూ ప్రవర్తిల్లుతున్నాయి. 'అంతట రాముడు నాడు అంగన సీతనుగూడి' ఇత్యాది పాట కథలూ ఉన్నాయి.

"ఈ రాముని పేరేమి
ఊరు పేరేమి
తల్లిపురుషుల కన్న
తల్లి పేరేమి
ఈ తండ్రి దశరథుడు
ఊరు అయోధ్య
తల్లిపురుషుల కన్న
సాధ్వి కౌసల్య"

....

....

ఈ బాల, పామర, గేయాలు చిరకాలంగా వస్తున్నాయి. ఈ జానపద గీతలలో తెలుగు వారి సంస్కారం హృదయం అద్దంలోవలె నిర్దుష్టంగా దీపిస్తున్నది.

'రామ రామ రామ రామ రామ ఎలపలుకవు పలుకుమన్న, పలుకవూ పంచవన్నె చిలుకవు' అని పలికే పీనులో ప్రాయపు పొద్దు పనిమటికి తిరిగినారి హృదయం జాలిగా స్పందిస్తుంది. వదులుదా ఊటపెట్టు పడవ దాటించే పల్లెవారినోట వెలువడే పాటల్లోనూ రాముడే.

'రామయ్య కేనొప్పి నీ పాదములు కడిగి మరి పడవ ఎక్కించుకుంటా' అనే పాటలోని పదాలు ఇంకను తారాడ్కణం.

ఆంధ్రుల జీవితము రామనామ గానమై రామనామామృత పానమై రామనామ లీనమై ఉత్తమగతి నందినది. పుట్టిన నాటి నుండి గిట్టువరకు వారికి 'కనులందు రాముడే కలలోన రాముడే!'

ఉంగబటి ఏడ్చే పసిబాలకుని చిరాకుకు రామనామమే మందు.

"రామలాలి మేఘశ్యామలాలి
తామరస నయన దశరథ తనయలాలి,
ఎంతో ఎత్తు మరగినావు ఏమి చేతును
ఇంతుల చేతి కాకలకు ఎంతో కందేవు."

ఇత్యాది లాలి పాటలు తేనె తెనుగులోని భావమధురిమల ఊటలు.

యౌవనంలో పెళ్ళి వేళ

'అందమైన మా నందమాయె నీ మహి
రాముడు పెళ్ళికొడుకాయెనే మహి
సీతమ్మ పెళ్ళికూతురాయెనే' అనే

మంగళగీతం— రామనామాంకితమే. పవ్వళింపు వేళకూడా సీతారాముల ఆనర్మమే తెలుగువారి నుంగడలలో తొణికిసలాడుతుంది.

"పవ్వళింపు మీరామా పరిజానకితోడ
ప్రొద్దోయె జాగేలనూ—
ముక్కుపచ్చలారని ముద్దు బాలిక గాన
ఒకటాడకో తెమరోకటాడునో రామ"

సంజె వేళ దీపం పెట్టి ఇంటిదోగానే బాలగోపాలుని కళ్ళకద్దే పెద్దవాళ్లు

"రక్ష రక్ష
సంధ్యారక్ష
వాగ్రక్ష
దీప రక్ష
దివ్యారక్ష
చిన్ని నా అబ్బాయికి
శ్రీరామరక్ష!"

అని దివిస్తారు. నీళ్ళుపోసి, 'శ్రీరామరక్ష నూరేళ్ళాయుష్షు' అంటుంది అమ్మ. నుంచినా, చదుకున్నా 'శ్రీరామ' నామం నోటవెలువడుతుంది.

ఇక చందమామ పిలుపులు పాటపాటతో ఇంటింటా రఘురామగాలుని వెలయిస్తాయి.

"చిన్నమన్నరు శ్రీ రఘు కోటుమనకు
వెండి గిన్నెలో పాలు వెన్న పెట్టి
పసిడి గిన్నెలో పాలుపోసి
చాలతినిపించి పోగడే చందమామ"

అని పిలుస్తుంది అబ్బాయినికన్న అమ్మ.

ఇటువంటి ఆర్ద్రరస పాటలైన పాటలు తెలుగువారి ఎలపాటలు— వారి జీవనపు రాగబాటలు. తెలుగు గేస్తుకు ప్రాపంచిక విషయాసక్తి సన్నగిల్లినప్పుడిక కేవలము రాముడే శరణు.

'ఇంకా సంసారముతో పొందేలా
రఘురాముని దలపక' అనే ఆర్త

జీవనగంగ

(23-వ పేజీ తరువాయి)

ఆ ఫోటోలో తల్లి దేముడిముందు కూర్చొని ప్రార్థన చేసుకుంటోంది.

మళ్లీ బిజు దృష్టి ముందు వరండాలో చూరువైపు మళ్ళింది. తండ్రి ఉపయోగించే ఆయుధాలు రెండూ అంచులోంచి తొంగి చూస్తున్నాయి.

పార్వతమ్మగారు వారికేనులాంతర్లు బాగు చేస్తున్నారు. బంటిపిల వాడు పాలు తాగుతూ పక్క వేసుకుని ఉన్నాడు. దూరంగా వెన్నెనీడల్లో ఆడుకుంటున్న పిలలు మసగ్గా కనిపిస్తున్నారు.

అన్నీ ఏర్పాట్లు అయిపోయాయి.!!

అప్రాత్రి రెండు ఝాములయింది. ఆకాశం మేఘావృతమై వుంది. ఒక అకారణ పెద్ద ... నిశ్శబ్దంగా ... [illegible]యి బ్రాంచి ఎవరిలికవచ్చి నిశ్శబ్దంలో కలిసి పోవటం ఎవరూ గమనించలేదు.

5

అయినవాళ్ళూ ఆత్మీయులూ పరివారంల సమేతంగా తన ఇంట జరగబోయే శుభకార్యంలో పాల్గొనాలసిందిగా ఇంటింటికి వెళ్ళి మనిషి మనిషికీ చెప్పివచ్చారు లక్ష్మమ్మగారు. తోడుగా రాధను తీసుకుపోయింది. ఒకరినుద్దేశించి కుంకుమ దిద్ది అక్షత తనకి లేదు. కూతురు రాధమ్మ కుంకుమభరిణె పట్టుకుంటే ఆ తర్వాత చెప్పవలసిన మాటలన్నీ ఆమె చెప్పింది.

"నీ పిలుపూ, ఆదరణా కొత్తదా అమ్మా. తప్పకుండా వస్తాం. రాకపోతే నువ్వు వూరుకోవని మాకు తెలుసుగా" అన్నారంతా.

లక్ష్మమ్మగారు తృప్తిగా గర్వంగా నవ్వుకున్నారు.

మంగళవారం ఆయిలు చుట్టపక్కాలతో కలకలలాడింది. గడపలన్నీ పచ్చటి పసుపుతో, మామిడి తోరణాలతో వచ్చేవారిని ఆహ్వానిస్తున్నాయి. లక్ష్మమ్మగారు మనిషి మనిషినీ పలకరించి సంతృప్తి ప్రకటిస్తున్నారు. ఆవిడ ఆధ్వర్యంలో నిలబడి పురమాయింపులు చేస్తున్నారు.

రెండో కూతురు సుగుణమ్మ కొడుకుని కన్నది. పురిటిస్నానం అయిన మగవాడు బారసాల కూడా ఏర్పాటు చేసింది లక్ష్మమ్మగారు. కోడలు సుభద్రమ్మ ముభావంగా వుండటం ఆమె గమనించక పోలేదు. ఎవరి ముభావాలూ కోపతాపాలూ ఆమెని ఏమాత్రం స్పృశించవు. ఆమెకు కొన్ని నియమాలు, ఇష్టాలూ, అభిప్రాయాలూ వున్నాయి. ఒక పెద్ద కుటుంబంలో పుట్టి పెరిగి కలిగినింట కాపురానికి వచ్చి ఇంత జీవితం గడిపినా భర్త జీవించి వున్నంతవరకూ ఆమె ఎప్పుడూ చాలా పెద్దఫాయిలోనే సంసారం చేసింది. ఎన్నడూ ఎవరిముందూ చేతులు చాపింది లేదు. తనకిగాని, పిల్లలకిగాని ఏలోటూ జరగకూడదని ఆవిడ మహా తాపత్రయపడి ఆ యింటో ప్రతిముచ్చటా కన్నవాళ్ళంతా ఆశ్చర్యపోయే పద్ధతిలో, ప్రత్యేకతగా, అతి వైభవంగా జరిపిస్తూ వుంటుంది. "డబ్బుకి వెనకాడటం అన్నది నా జీవితంలో లేదు" అని ఆమె ఇప్పుడిప్పుడు అసంతృప్తిగా అంటూ వుంటుంది. "నిన్నగాక మొన్న కాపరానికి వచ్చిన కోడలికి ఇవన్నీ ఏం తెలుస్తాయి? భాగ్యమీద మోజుకొద్దీ ఈ పెద్దకొడుకు మధుసూధనం మటుకు ఎంతెంత మాటలన్నాడు?" లక్ష్మమ్మగారికి ముగ్గురు మొగపిల్లలూ, ముగ్గురు ఆడపిల్లలూను. ఆఖరిపిల్ల రాధ. పెళ్ళికెదిగివున్నా ప్రస్తుత పరిస్థితిలో అనువైన సంబంధాలు దొరక్క, దొరికినా కట్నాలు పొసగలేకా పెద్దన్నయ్య మధుసూధనం హృదయంలో ఎప్పుడూ మెరుస్తూంటేపిల్ల. బావమరిది సలహామీద ఆమెని చదివిస్తున్నాడు. స్కూలు ఫైనలు పరీక్షకు వెళ్ళింది. నెల నెలా ఆమె జీతం పెదబావమరదే పంపుతూంటాడు. ఆమెకు కావాల్సిన పుస్తకాలన్నీ అతనే కొనిపెడతాడు. అది ఒక పెద్ద సహాయంకింద భావిస్తాడు మధుసూధనం. పరిస్థితులల్లాంటివి.

లక్ష్మమ్మగారు చాటుగా కన్నీరు పెట్టుకున్నారు పక్కనున్నావిడతో "ఇలా కూతుళ్ళనీ మనవల్నీ చూసుకునే అదృష్టమే లేకపోయింది. ఎంత సంతోషించేవారో" పోయినభర్త తలపు ఆమెని కలతపెట్టింది.

పక్కనున్నవాళ్ళు సానుభూతి చూపించారు.

ఆ పిల్లవాడికి పేరుపెట్టాక తాతగారి పేరు పెట్టటానికి అంతా ఏకగీవంగా ఆమోదించారు. బియ్యంమీద 'నర్సారావు' అనే నాలుగు అక్షరాలూ రాయించారు.

అంతా ఒక్కమారు తోసుకున్నారు

"ఛా! పాడుపిల్లలు ఒకటే గోల. కూచో రాదుగ్రా"

'మరొయ్యాముని తలుపువైపునించి బాకా ఎత్తాడు ఓ కుర్రాడు."

"ఆ తలుపులోకి వెళ్ళి ఇరక్కపోతే ఇక తల ఏడవరాదూ?" తల్లి మొగోరెండు వడ్డించింది.

"ఆ తర్వాత చాలామంది పెద్దలకి ఆతల్లి మార్గదర్శకురాలయింది. కేకే బాజా బజంత్రీలో పనిలేకుండానే పిల్లల ఏడుపుల్లో ఆ యిల్లు మారు మ్రోగిపోయింది.

లక్ష్మమ్మగారి ముఖం చాటంత చేసుకుని "ఆ! యిప్పుడు ఇంటికి కళ వచ్చిందర్రా అబ్బాయిలూ. బాగా ఏడవండి. బాగుంది. సందడి" ఒకపలుకు విసిరి వెళ్ళిపోయింది. లక్ష్మమ్మగారు మనవడి మెళ్ళో కాసుబంగారపు గొలుసు మధుసూధనం పేరిట చదివించింది. అక్కడున్న వాళ్ళందరి ముఖాలు కోడలు సుభద్రమ్మవైపు తిరిగాయి. సుభద్రమ్మ తల వంచుకుంది.

లక్ష్మమ్మగారు నిర్లక్ష్యంగా ఓ చూపు విసిరి మనవడ్ని పొత్తిళ్ళలోకి తీసుకుంది. ఈ నామకరణంతో ఆ మనవడు ఇదివరకన్నా ఇప్పుడు మరింత సన్నిహితుడైనట్టుగా అనుభూతి చెందింది.

ఒకపూట భోజనంతో వచ్చిన బంధువులంతా గదుల్లోనూ, అరుగుల మీదాపడి దొర్లుతున్నారు. ఒకొక్కళ్ళు అరమోడ్పు తమలపాకులు నమిలి తిన్నాకండి ఎంతకీ [illegible]

ఆంధ్ర హృదయేశ్వరుడు శ్రీరాముడు

ప్రబోధం అప్పుడే అవసరమౌతుంది. అది వైరాగ్యమై — కేవల కేవలాలకి చేరినంది 'ఎక్కడికిపోతో ఈ దేహం' అనే తర్కవితర్కాలతో గోజాలు ప్రశ్నలైవచ్చి సమాధానాలే తరలిపోతాయి. చివరకు "ఉండేది రాముడొకడు తోడి వెడలోకు మనసా" అనే సమాధానంతో రామలీలగా గడచిన జీవితం రామలీనమై పోతుంది. రామనామ కీర్తనా భరితం తెలుగుజీవితం!

తెనందిని నిత్యజీవిత విధులలో రామనామం తెలుగువారికి ముఖ్యం. 'నానా జీవన నాటక కారణు'డైన శ్రీరాముడే తెలుగు గుండెలో వెలుగు. 'ఆదిమధ్యాంత రహితుడైన 'రాముడే' తెలుగు చరిత్ర సంగీతామృతం. తెలుగుజాతి పరిణతి. 'స్మిత పూర్వాభి భాషీచ పూర్వ భాషీ' అయిన రాఘవుడే తెలుగు యువతి ప్రియధున తారం. ఆయన సత్యపరాక్రమం - మానవత తెలుగువారు ఆరాధించే దైవం.

తెలుగు కుటుంబ జగత్తులో తాతగా, తండ్రిగా, కొడుకుగా, మనవడుగా మరల మరలి జన్మిస్తాడు రాముడు. 'అంతా రామమయం' అనిపిస్తాడు.

శ్రీరామనవమి తెలుగువారికి మహా పర్వదినం. 'శ్రీరాముడు ఆంధ్రహృదయేశ్వరుడు' అన్న సన్నిహితుల ప్రచారం అనుభవ సిద్ధం.

పలికే ప్రతి పలుకు, పలికించేదీ, పలికించబడేదీ, పలికేదీ, కూడా 'రాముడే' ★

—సుందర రామమూర్తి.

నికి రావటంలేదు కాబోలు మహాప్రాణం లక్ష్మమ్మగారు దగ్గరవుండి ములగాతెలా చెయ్యి పోయించి చేయించిన ఉపాహారం అంతా సగానికిసగం మిగిలిపోయింది.

వీధిలో పందులకు, కుక్కలకు కడుపు నిండా విందు.

"మిగిలిపోయిన పదార్థాలన్నీ ఏం చెయ్యాలి?" అన్న ప్రశ్న వచ్చింది.

మధుసూదనం అన్నాడు "రాత్రికి ఉపయోగిద్దాం" అని.

"టట్ వీలేదు. అలాంటి దౌర్భాగ్యపు పన్లు నే చెయ్యను. మడి, అచారం, నియమం వున్న పెద్దలుంటారు. అయినా ఇప్పుడు మిగిలిపోయిందేముంది. మనం ముందట అనుకున్న ప్రోగ్రాం ప్రకారం జరగవల్సిందే. ఈ మిగిలిపోయిన వాటిసంగతి నే చెబుతాను" అన్నారు లక్ష్మమ్మగారు.

"అదికాదమ్మా..."

మధుసూదనం మాట ముందుకు సాగనే వీల్లేకపోయింది. లక్ష్మమ్మగారు కాంకరించారు. నలుగుర్లోనూ మధుసూదనం చిన్నబుచ్చుకున్నాడు.

లక్ష్మమ్మగారు వంటబ్రాహ్మడితో చెప్పుకుపోతూంది. మధుసూదనం అక్కడ్నుంచి ఇవతలికి వచ్చేశాడు. సుభద్రమ్మ భర్త ఎదురుగా వచ్చి "ఆవిడ ఇష్టం వచ్చినట్టు ఆవిడ్ని చెయ్యనివ్వండి. మీరు చెప్పగలరా ఆవిడకి?" అంది.

మధుసూదనం మాట్లాడలేదు.

ఆ రాత్రికూడా విందు ఘనంగానే జరిగింది. అంతా ఎవరి ఇళ్ళకు వాళ్ళు తరలి వెళ్ళిపోయారు.

రెండో పూజామరిది అత్తవారు పీటల మీద ఇచ్చిన పంచ, కండువాతో అటూ ఇటూ పచార్లుచేస్తూన్నాడు. సుగుణమ్మ పిల్లవాడికి పాలిస్తూ ఆయన ఎదురుగా గోడవార కూర్చుంది.

లక్ష్మమ్మగారు మధ్యగదిలో తలుపుకు చారబడి హైరాన తీర్చుకుంటున్నారు.

మధుసూదనం పెరట్లో వంటసామగ్రి వంట వాళ్ళచేత ఒక పక్కకి చేర వేయిస్తున్నాడు. అక్కడంతా శుభ్రం చేసుకుని వాళ్ళకివ్వాల్సిందేదో లెక్కచూసి ఇచ్చి బయట పడేసరికి పన్నెండు దాటిపోయింది.

ఒక్క తల్లి తప్ప అంతా నిద్రలో వున్నారు. ఆవిడ ముంగిటకొచ్చి "తలుపులన్నీ వేసి వున్నాయిగా?" అన్నాడు మధుసూదనం.

"ఆఁ" అని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు లక్ష్మమ్మగారు.

ఆవిడ కోపంగా వుందని ఇక ఏమీ మాట్లాడకుండా అతను తన గదిలోకి వెళ్ళిపోయాడు.

సుభద్రమ్మ పక్క వేసుకోకుండా ఉత్తి చాపమీద పడుకునివుంది. తనపక్క మటుకు వేసిఉంచి. ఇద్దరు పిల్లలూ తల్లిమీద కాళ్ళు వవేసి అడ్డంగా తిరిగి నిద్రపోతున్నారు. సుభద్రమ్మకి మెలుకువవచ్చి "ఏమిటి?" అంది మత్తుగా.

"ఏమీ లేదు. తలకింద దిండు పెడుతున్నాను. పక్క వేసుకోకుండా పడుకున్నావేం?"

ఆమె మళ్ళీ నిద్రలో పడిందేమో సమాధానం ఇవ్వలేదు. అస్పష్టంగా ఏదో గొణిగింది.

పిల్లలు దొర్లి దొర్లి నేలమీదకు వచ్చేశారు. మధుసూదనం చాపమీద రెండు బొంతలుపరిచి వాళ్ళిద్దర్నీ పడుకోబెట్టి తను మంచంమీద కూర్చున్నాడు.

చాలా సేపు అలాగే కూర్చుండిపోయాడు. దూరంగా ఫాక్టరీ సైరను వినిపించింది. ఒంటి గంటన్నరయింది. ఆలోచనలని అంతటితో ఆపి కన్నుమూశాడు.

ఉదయం భార్య లేపేవరకూ అతనికి మెలకువ రాలేదు.

"ఇప్పుడు టైము ఎంతయిందో తెలుసా?"

"ఎంతవుతుంది. బహుశ ఏడు గంటలయిందేమో"

"తొమ్మిది దాటింది"

'అమ్మ బాబోయ్' అని కంగారుగా పెరట్లోకి పరుగుతీశాడు మధుసూదనం. సుభద్రమ్మ చిన్నగా నవ్వుకుంది. తండ్రిని చూస్తూ పిల్లలు పకపకా నవ్వేశారు.

ఇంకో అరగంట కాగానే లక్ష్మమ్మగారు "అబ్బాయీ వంటయింది. భోజనానికి లేవచ్చు" అంటూ కేకేసింది. ★

(ఇంకావుంది)

★ అందమైన జీవితం ★

(84-వ పేజీ తరువాయి)

ప్రణామం చేశాడు. సన్యాసి కళ్లు తెరిచాడు సెంతారో తన కథ, తన కల అంతా వినిపించాడు. సన్యాసి ఇలా అన్నాడు:

"నాయనా! జీవితేచ్ఛ, ప్రాణప్రీతి మానవులందరికీ సహజమే. కాని మనం ఎంతకాలం జీవించాలని నొసట రాసి ఉందో అంతకంటె ఎక్కువ జీవించాలని కోరగూడదు. సజ్జనులు వ్యర్థంగా ఎక్కువకాలం జీవించాలని కోరరు. మానవుడు అభిలషించవలసింది, దీర్ఘ జీవితం కాదు, మంచిజీవితం. మంచి పనులు చేస్తూ, తోటివారిని తనవలెనే ప్రేమిస్తూ, వివేకంతో కూడిన ప్రవర్తన కలిగిన జీవితం కొద్దికాలమైనా అదే అందమైన జీవితం! నీకు వచ్చిన స్వప్నంలోని సత్యం అదే! జ్ఞాపకం ఉంచుకో."

సెంతారో ఇంటికి తిరిగి వెళ్ళిపోయాడు. ఆ నాటినుండి అతను తినటం, తాగటం, తిందన్నాలాడటం మానివేశాడు. ఎన్నో దానధర్మాలు చేశాడు. ఎన్నో మంచి పనులు చేసాడు. అందరిచేత మంచివాడనిపించుకున్నాడు. చూడవచ్చినవారికి తన జీవితకథ వినిపిస్తూ అందమైన జీవితపు రహస్యం బోధించేవాడు. అతడు వృద్ధాప్యంలో చనిపోయిన రోజున జపానుదేశంలో కంట తడి పెట్టనివారు లేరు. (జపానుకథ) ★

సినిమా

కొత్తచిత్రాల సమీక్ష


ఆడంబర చిత్రం

"అపూర్వ చింతామణి"

తెలుగులో అపూర్వ సంపూర్ణ వర్ణచిత్రం (అలీబాబా 40 దొంగలు) సమర్పించిన సేలం మోడరన్ థియేటర్స్ వారి "సహస్ర శిరచ్ఛేద అపూర్వచింతామణి" పాత కొత్తల మేలు కలయిక చిత్రం.

కథ జానపదం. తమిళంలో ఒకసారి తీసినదే. నిర్మాతలు అనుభవజ్ఞులు. కొత్త దర్శకుడికి, సామాన్య ప్రేక్షకులకి కొత్త ఆశా లిచ్చి తక్కువ వినోదాన్ని విలువలతో (ప్రొడక్షన్ వాల్యూస్) దృష్ట్యా నిలబెట్టి ఎక్కువ వినోదమూ ఉల్లాసమూ ఇచ్చే చిత్రం తీశారు. ప్రత్యేకమైన సెట్టింగులు, అద్భుతమైన ట్రిక్ దృశ్యాలు (ట్రిక్ షాట్ సీనులు) కనువిందు కలిగించే కథానాయకులు, ఆద్యంతం ఉత్సుకత ప్రేరేపించే కథ, మధురమైన ద్వంద్వ గీతాలూ "చింతామణి" మణిహారం.


మూడు ఉపకథల కూడి అయిన ఈ చిత్రములో మాయాసర్పాన్ని పట్టుకొని మూడు కోట్ల అకృత్యాలు సాగించి, పరారై, ఆ మూడు ప్రశ్నల వీరులా తనకు శిష్యులూ అయిన వారూ బతికివున్నారో లేదో చింతామణి ద్వారా మూడు ప్రశ్నలు వేయించి గెలవాలని ప్రయత్నిస్తాడు. ఆ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోహపు మాటలతో చింతామణి (దేవిక) రింఛహాల కొలిచి కళాకారుల వీరులకు అప్రశ్నిస్తాడు. సమాధానం చెప్పలేని వారి తలలు నరికి వేయించేస్తాడు. 999 మంది తలనరికిన్న తర్వాత చింతామణి అపూర్వచింతామణిగా కీర్తి గడించి కీర్తి పాపం తీర్చుకొంటుంది. ఈ గాథలను తెలుసుకొన్న వీరుడు ప్రతాప్ (కాంతారావు) ఉజ్జయినికి వెళ్ళి ఆ మూడు మూడు ప్రశ్నలకు సమాధానం తెలుసుకొని



"అపూర్వచింతామణి"లో కాంతారావు.

సర్పాన్ని శిరస్సును ఇంకోసారి గాత ఖండించి చేయించి చింతామణికి 'పది కొంపరీల పోట్లాట' పూర్తి చేయిస్తాడు.

మాయాసర్పాన్ని స్త్రీ వ్యామోహంలో మూడు కోట్ల చేసిన ఘోర కాండ మూడు ఉపకథలుగా ఈ చిత్రంలో అతి ముఖ్యమై వుంది. మొదటి కథలో బోయవ మంత్రదండం సంగ్రహించి అతని పరాక్రమం గ్రహించిన చెంగళప్ప పాత్ర, రెండవ కథలో ఋషిమునులను సర్పాన్ని ధరించి ఒక తాపసి రక్షించిన గాథను అల్లు రామలింగయ్య నిర్వహించిన మునిపాత్ర చెప్పగా మూడవకథ అత్యద్భుతంగా తనంతట తానే చెప్పవలసి వుంటుంది ఒక రాజు (రాజనాల) వేటకు వెళ్ళగా రాణితో సర్పాన్ని సరస సల్లాపాలాడి రాజువచ్చే సమయానికి పరారౌతాడు. రాజు రాణీ ఏమైనారన్నది మూడవ ప్రశ్న. దానికి సమాధానమే మూడవ ఉపకథ. ఈ మూడింటిలోను మొదటి కథను చెప్పిన సందర్భంలో లంక సత్యం నటన అసదృశం. ఆ తరంవారి హాస్యనటులకు ఈ తరంవారి హాస్యనటులకు భేదం ఆ నుడి పట్టి



మోడరన్ థియేటర్సువారి "అపూర్వచింతామణి"లో ఓబయ్య పెళ్ళి ప్రశ్నకు రత్నం సమాధానం (పి కేటి, ఛాయాదేవి)

నలో కన్పించింది. ఈ తరంవారు చాలా మంది ఎంతసేపటికీ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకొని, మనం ఇలా అంటే నవ్వొస్తుంది అన్న కృత్రిమ అభినయంతో కొట్టవచ్చినట్టు నటిస్తారు. ఆ తరానికి చెందిన శ్రీ లంక సత్యం తనూ తనపాత్ర తప్ప తక్కినవాటినిగురించి [illegible]లో ప్రేక్షకు ఆ పాత్రను అక్కడ సాక్షాత్కరింపజేశారు. అంతే. ఆ గొప్పతనం చాలు. చిరకాలం నిలవగల హాస్య పాత్రాభినయంలో ఈ పది నిమిషాలలో ప్రపాత్ర ఒకటి.

రెండవ కథలో ఇతర అంశాలు ఎలా వున్నా మగవేషధారియై వున్న సుగుణ, మాయా సన్యాసితో జరిపిన కత్తియుద్ధాన్ని కెమెరాపుల కాంక్షితంగా చిత్రీకరించారు. ఇందులోనే ఆ సుగుణ మరొక యువకుతో కలిసి పాడిన "అనురాగానికి కనుకేనీ" అన్న పాట అన్ని విధాలా అతి మధురంగా వుంది.

మూడవ కథలో దర్శకుడు శ్రీ ఎస్. డి. లాల్ ప్రతిభ కన్పించింది. ఒక కథను ఒకరు "హరికథ"లానో "బుర్రకథ"లానో చెప్పకొనిపోవటం అంత గొప్ప కాదు. కథను సంఘటనలచేత చెప్పించగలిగినప్పుడే చలనచిత్రమన్న పేరూ, దర్శకుడన్న పేరూ సార్థకమౌతుంది. శ్రీ లాల్ దర్శకుడన్న పేరు ఆవిధంగానే సార్థకం చేసుకొన్నారు.

మరికొన్ని అంశాలు:

దర్శకత్వం అసలు కథా, అందులో మూడు ఉపకథలూ, అనేక పాత్రలూ, ఆ సెట్టింగ్ ఎన్ని వేషాలు ఇన్నింటిని ఒక చలనచిత్రహారంగా గుదిగుచ్చడమనేది కష్టమైన పని. అందులో 17 వేల అడుగుల [illegible]లలో ఈ కార్యాన్ని నిర్వహించడమనేది యింకా కష్టమైన కార్యం. దర్శకత్వంలో తొలి అనుభవమైనా శ్రీ ఎస్. డి. లాల్ ఈ కార్యభారాన్ని చాలావరకు సంతృప్తికరంగా నిర్వహించారు. ఒకయ్య పాత్రను తొలగించి, ప్రతాప్. కాశీ (రమణారెడ్డి) కొండలపై కూలి పని చేసిన సంఘటనను మినహాయించి, రెండు ఉపకథలలో నేరటివ్ (చెప్పడు) భాగాన్ని తగ్గించి అవిడివిడి సన్యాసి దుష్టచర్యలకు వినియోగిస్తే చిత్రానికి యింకా పుష్టి వచ్చేది. జలపాతదృశ్యాలు, కొండ మొనల పైదారాల దృశ్యాలు ఎంతో కష్టపడి చాలా బాగా చిత్రీకరించారు. పాటల, నృత్యాల చిత్రీకరణలో కూడా దర్శకుని పనితనం కన్పించింది. జలపాతంలో ప్రతాప్, కాశీ పడిపోయిన ఘట్టంలో వారిని కొందరు వెంట తరిమినట్లు చూపిస్తే ఇంకా రసవత్తరంగా వుండేది. చిట్టచివరి దృశ్యంలో ప్రతాప్ వీరప్రదర్శనకు విలువగా చిత్రం తీసివున్నట్లయితే ప్రతాప్ "కథల సంపాదకుడు"గా కాక నిజమైన వీరునిగా కథలో వీరత్వాన్ని పోషించి వుండేవాడు. ఎన్నో మెలికలుకల కథను భారీకోపూరిత చిత్రంగా తీర్చిదిద్దడంలో రూపొందించడమే ఒక విశేషం. ఈ పనిలో శ్రీ లాల్ విశిష్టంగా కృతకృత్యులైనారు.

సంభాషణలు, నటన: సంభాషణలు హెచ్చు ఉన్నతస్థాయిలో వుంది. పైగా వాక్యాలు పొడవు. పెక్కు సంభాషణలు సామాన్యులకు అర్థంకావు. అటువంటి సంభాషణలను చాలా పాత్రలు స్పష్టంగా చెప్పలేకపోయినవి. ఆత్రేయ పాటలు మధురంగానూ మాటలు మోహనంగానూ, అనేక పాత్రలూ, వాటికి తగ్గ

పై

> ## "గిలిగింత"
>
> వర్ధమానతార: తమ చేతిలో నాయ యోగం నాకు వుంటుందంటారా?
>
> డైరక్టర్: అమ్మాయీ! మా యీ పిక్చర్ పూర్తిచేసి రెండవ పిక్చర్ ప్రారంభించటం కి వచ్చే సంవత్సర ప్రణాళిక. అంతవరకూ నిలిచి కలిగితే అవ్వకాశ మనిపించవచ్చు.
>
> వర్ధమానతార: చిత్తం. ఇది నెల్లు మాయకదా. అప్పటికి ఎవరు ముందు ఎవరు నిలవవలసి వస్తుందో రెండు ఎత్తుడూ [illegible] [illegible] గానే వుంటాయా!!

మాయాసన్యాసి తన వలలో పడిన చింతామణికి కంటకం చేయమిస్తూవుండగా ఆమె హితురాలు కమల భీతిచెందుతున్నది "అపూర్వచింతామణి"లో గిరిజ, దేవిక, సుమిత్ర.





జగపతివారి "అన్నపూర్ణ"లో జమునపెట్టె బలం పరీక్షిస్తున్న రమణారెడ్డి

"అపూర్వ చింతామణి"

...మైన తోడ్పాటు వున్నందువల్ల ఎవరి నటన గురించి ప్రత్యేకించి చెప్పవలసినది లేదు. జిన్నంటిలో సున్నాడి, అంత సత్యం, రాజబాబు, రమణారెడ్డి, మిక్కిలి చేని విశిష్టంగా నటించారు. జీనికి తగిన ఉచ్చారణను కొంచెం నేర్చుకోవాలి. మధుసూదనం రూపొందించిన కొంతే ఉగ్ర శ్రీజి తోర తోగలదు. ఈ చిత్రంలో ఇంకా గోంతారావు, అతిథి నటులుగా తెరవాత్. మాధ్యవరాయల, గిరిజ, రాజశ్రీ, బి. ఎస్. సరోజ, ఛాయాదేవి, పేకేటి, దొరస్వామి నటించారు. కవిగారు ప్రేమఘట్టాలలో రాసిన మాటల ఫలితం మరి "బిలవ్‌లవ్" (మొరటు ప్రేమ) అంటున్నట్టుగా. ఆ దృశ్యాలలో కల్పనా చాతురి అదృశ్యమైంది.

ఛాయాగ్రహణం: ఇనడోర్ లో విశాలమై లాంగ్ షాట్స్ తప్పిపోతే మిగతావి ముఖ్యంగా ప్రకృతిలో చిత్రీకరణ మెప్పుదగింది.

శబ్దగ్రహణం: అసంతృప్తికరంగా వుంది. ఎడిటింగ్, లేబరేటరీ వర్క్: సంతృప్తికరం.

కొనుక్కొన్న ఇంత ఆడంబర చిత్రం కాలేదు. ఆ ఆడంబరం అందరినీ ముగ్ధులను చేస్తుంది.

జర్మను హాస్య చిత్రం "స్పెస్సార్ట్ ఇన్"

మద్రాసులోని పశ్చిమజర్మని వకాలాత్ కార్యాధికారి మార్చి 24 వ తేదీ రాత్రి ఓడియన్ థియేటర్ లో ప్రత్యేక ఆహూతులకు రెండు జర్మను ఆగ్ఫా వర్ణచిత్రాలను ప్రదర్శించారు.

మొదటిది యుద్ధానంతరం పశ్చిమజర్మని శాంతి స్థాపన కథను చిత్రించిన డాక్యుమెంటరీ చిత్రం. ఎన్నో వేలవేల అడుగుల నిడివివున్నా విసుగు కలిగించని విధంగా ఈ

పాల్ ముని తపస్సు

"గుడ్ ఎర్త్", "జుయారెజ్" వంటి హాలీవుడ్ చిత్రాలలో విశిష్టంగా నటించిన పాల్ ముని నాటక, సినిమా నటునిగా జీవితం ప్రారంభించి నేటికి 50 సంవత్సరాలైంది. 16 సంవత్సరాల క్రితం ఆయన సినిమారంగం విడిచి నాటకరంగానికి తిరిగి వెళ్ళారు. తిరిగి ఇప్పుడు "ది లాస్ట్ ఆంగ్రీ మాన్" (చివరి కోపిష్టి) The Last Angry Man లో విశిష్టంగా నటించి "ఆస్కార్ అవార్డు" అందుకోగలిగారు. 60 సంవత్సరాల క్రితం ఆస్ట్రియాలో జన్మించిన "మునివీజెన్ ఫ్రూండ్" (పాల్ ముని అసలు పేరు) తన ప్రతి పాత్రకు ఆ పాత్రను ఆవిష్కరించి చూపుతారు అని చెబుతారు. "స్కార్ ఫేస్"లో గని కార్మికుని పాత్రకు తయారయ్యేందుకు బొగ్గుగనులలో ఆరు వారాలు గడిపారు. "గుడ్ ఎర్త్"లో చైనీయునిగా నటించేముందు శాన్ ఫ్రాన్సిస్కో లోని చైనా వారి పేటలో నాలుగు వారాలు నివసించారు. "ది స్టోరీ ఆఫ్ లూయీ పాశ్చర్"లో ముఖ్యపాత్ర ధరించే ముందు వైద్యశాస్త్రం క్షుణ్ణంగా చదువుకున్నారు. "కౌన్సెలర్ ఎట్ లా" నాటకంలో న్యాయశాస్త్రకోవిదునిగా నటించే ముందు లా ఎగ్జామినేషన్ అడ్వకేట్ అంతగా చదివారు. అందుకే పాల్ మునిని "పర్ఫెక్షనిస్ట్" అంటారు.



"జనన్మహోత్సవ" లో హేమలత, డా॥ శివరామకృష్ణయ్య.

కథానాయిక. హాస్యరసభరిత చిత్రం రూపొందించారు. పశ్చిమజర్మనీలోని ఒక్కొక్క నగరం ఒక్కొక్క పారిశ్రామిక కేంద్రం తీసుకొని అక్కడి, అప్పటి జనజీవనాన్ని నేత్రోత్సవంగా చిత్రీకరించారు. ఆంగ్లంలో వ్యాఖ్యానం సాగింది.

రెండవది "స్పెస్సార్ట్ ఇన్" (స్పెస్సార్ట్ అడవులలోని సత్రం) ఆగ్ఫా వర్ణాలతో మిల్లి ఫీచర్ చిత్రం. ప్రసిద్ధ జర్మను కథకుడు విల్ హెల్మ్ హాఫ్ రచించిన ఒక కథ ఆధారంగా ప్రముఖ జర్మను దర్శకుడు కర్ట్ హాఫ్మన్ ప్రత్యేకశ్రద్ధగా, వినోదప్రధానంగా జర్మను భాషలో ఈ చిత్రం తీశారు. ఇంగ్లీషు సబ్ టైటిల్స్ జోడించారు.

19 వ శతాబ్ది ప్రథమార్ధంలో జర్మనీలోని స్పెస్సార్ట్ అటవీ ప్రాంతం దారిదోపిడీలకు ప్రసిద్ధికెక్కింది. తెలుసుకోవాలంటే ఈ కథ చెప్పాలంటే ఒక పెద్ద జమీందారు కుమార్తె అగ్రగామి ఆ ప్రాంతంలో ఒక దొంగల ముఠా చేతిక్కి, దొంగలలోని అసలు దొంగలను పరిమార్చి, దొంగల నాయకుడు (కొర్లస్ థాంప్సన్), మరి యుద్ధరంగ జీవనం ప్రారంభించడానికి తోడ్పడుతుంది. మిచ్చిన తీరింతే యిది.

ఈ మధ్యలో అదే గొడవతో జీవితం గోల చేసిన వారికి దొంగల నాయకుడు ఒకప్పుడు ఆమెగాడు. ఇప్పుడు దొంగల నాయకుడైనా, పేదల పాలిట దైవ స్వర్ణాభా

[illegible]

ఉత్తమ నటన గల "దినన్స్ స్టోరీ"

[illegible] The Nun's Story [illegible]

[illegible]

"కృష్ణ కుచేల"

శ్రీ [illegible]

[illegible] Low Key [illegible]

[illegible]

— బొమ్మకంటి సుబ్బారావు



సుశీలపాత్ర "శ్రీ కృష్ణకుచేల"లో రాజశ్రీ, నాగనాథ్.



సారథీవారి "కాళిదాసు"లో విలాసవతి రాజసులోచన.

సారథీ ప్రొడక్షన్స్ వారి

మహాకవి కాళిదాసు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

మహాకవి కాళిదాసు

నటులు: నాగేశ్వరరావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, టి. ఎస్. ఆర్. లింగమూర్తి, సూరిబాబు, కె. వి. ఎస్. శర్మ, శంకర, మాస్టర్ నాగరాజు, శ్రీరంజని, రాజసులోచన.

కథ మాటలు పాటలు: పింగళి నాగేంద్రరావు. సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు. కళ: మా. గోఖలే. నృత్యాలు: పసుమర్తి కృష్ణమూర్తి, వెంపటి సత్యం. ఛాయాగ్రహణ దర్శకత్వం: అన్నయ్య.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు, నిర్మాతలు: కె. నాగమణి, పి. సూరిబాబు.

మహాకవిగా ప్రఖ్యాతి అందుకొంటున్న వేళ, భార్య విద్యాధరి తనఎదట నిలిచినా గుర్తించలేడు. భార్యనే అన్యకన్యగా ఎంచి ప్రేమిస్తాడు. ఆ తరవాత వివాహిత అని ఎరిగి పరదార అని భ్రమించి నొచ్చుకుంటాడు. విద్యాధరి కూడా తనపతి పంతానే పరపతిగా మసలుతూ క్షోభపడుతుంది. మేఘసందేశం కుమారసంభవంవంటి కావ్యాలు ఈ వియోగావస్థలోనే సంభవిస్తాయి. భోజరాజు శాకుంతలం నాటకం వ్రాయమన్నాడు. దుష్యంతుడు భార్యను తిరస్కరించిన ధూర్తుడని కాళిదాసు తూలనాడతాడు. ఏ శాపంవల్లనో దేనివల్లనో శకుంతలను మరిచి ఉండవచ్చునని, అతురాలు అటువంటి అవస్థనే అనుభవిస్తున్న విద్యాధరి సూచించడంతో కాళిదాసు ఈ దృష్టితో శకుంతల కథను మార్చి నాటకం వ్రాస్తాడు. అంగుళీ ఉంగరంవల్ల దుష్యంతుడు శకుంతలను గుర్తించినట్టే కాళిదాసు జీవితంలో కూడా అతడు ధరించిన అవంతీ రాజముద్రిక ద్వారానే అతడు తన భార్యను గుర్తించగలుగుతాడు.

ప్రాశస్త్యమైన ఈ గాథనే దర్శకుడు కథనపు స్థాయికి తగ్గవిధంగా రసభరితంగా తెరమీద ఆవిష్కరించారు. కథ చిత్రణ అంతటా పూర్వాపరాలను చక్కగా సమన్వయించి భావస్ఫోరకంగా అనేక సన్నివేశాలను కట్టుకు వచ్చారు. ఆద్యంతం ఎక్కడా విసుగు పుట్టకుండా ఎక్కడికక్కడ ఉత్కంఠను రేపుతూ కథను నడిపారు. ఈ చిత్రం కామేశ్వరరావుగారికి తెలుగుదర్శకులలో గౌరవభాజనమైన స్థానాన్ని కల్పించింది.

నటీనటులంతా సమర్థంగా, పాత్రోచితంగా తమ బాధ్యతను నిర్వహించారు. కాళిదాసు పాత్రను నాగేశ్వరరావు అద్వితీయమనదగ్గ స్థాయిన నిర్వహించాడు. రచనలో నాగేంద్రరావుగారు మాటమాటకూ చూపిన శ్రద్ధను నటనలో నాగేశ్వరరావు దృశ్యదృశ్యానికీ భావాలన్నిటికీ చూపి చిత్రమంతటిపైనా ప్రభుత్వం నెరపాడు.

మాటలో, చేతలో, నవకాళికాభా, సాధ్వి కాళికాలా అయిన విదుర్నలను మనసుకు నాటుకునే నాటకీయంతో ప్రదర్శించారు. కాళిదాసు అర్ధాంగి విద్యాధరిగా శ్రీరంజని జూనియర్ అతి సమర్థంగా నటించింది.

రంగారావు భోజమహారాజు ముఖ్యంగా మెచ్చతగ్గ మరో పాత్ర. ఇతర నటులు కొందరు కొంత ద్విగుణీకృతమైన ప్రాముఖ్యం ప్రదర్శించడం, కొందరు ఉచ్చారణ నుంచి తగిన శ్రద్ధ వహించకపోవడంవంటి చిన్న లోపాలున్నప్పటికీ మొత్తంమీద నటన ఒక స్థాయిలో సాగింది. అలాగే కాళిదాసు కావ్యరచనాఘట్టాలు ఒకటి రెండింటిని మరికొంత తీరికగా అందంగా చిత్రించవచ్చు ననిపించింది. అన్ని కావ్యాలను 'ఓహో' అన్న ఒక్క ఉత్సాహవచనంతో క్షణంలో తలపెట్టి వ్రాసినట్లు చూపకపోవడం కూడా బాగుండేదనిపించింది. ఈ కథకు ప్రాతిపదిక, ప్రాణతుల్యము అయిన 'శాకుంతలం' నాటకరచనకు ఉపక్రమించాలని కాళిదాసు నిర్ణయించుకునే సన్నివేశం ఒకటి ఈ విధానంలేకనే ఉండతగినంత నిండుగా లేదనిపించింది. అలాగే శాకుంతలం నాటకప్రదర్శనం కూడా ఈ చిత్రం మిగతా అన్ని భాగాలూ వున్నస్థాయి అందుకోలేదు.

టి. ఎస్. ఆర్. ధరించిన కవిరాక్షసుడి పాత్ర, రేలంగి ధరించిన సూత్రధారిపాత్ర కథకు సునిశితమైన హాస్యంతో, విమర్శతో అలంకరించాయి.

చిత్రం ఆద్యంతం హృదయానికి విందుగా, ఇందులోని సంభాషణలవలె రసభరితంగా వినిపించినది పెండ్యాల సమకూర్చిన సంగీతం. పాటలు, నేపథ్యసంగీతం కూడా చాలా బాగున్నాయి. ప్రతి స్వరం సార్థకంగా పలికింది. కళాదర్శకుడు గోఖలే అలంకరణ నేత్రపర్వంగా వుంటుంది. యీ సంగీతా స్వరాలంకరణ కర్ణపర్వంగా భాసించి తృప్తిని కలిగించింది.

నృత్యాలలో, రాజనర్తకి రాజసులోచన జావళి నృత్యం. దానికి అలంబనమైన పాట చాలా బాగున్నాయి. చిత్రకారుడుగా నాగేశ్వరరావు ప్రదర్శించిన ప్రత్యక్ష రామాయణం రాజసభలో కొలువుదీరి పండితుడుగా ప్రతిష్ఠించే సన్నివేశం ఈ చిత్రానికి విశేషాకర్షణలు.

బాక్సాఫీసు సూత్రాలా, పరిశ్రమలో బాధకాలా బలవత్తరమైపోయిన యీ కాలంలో ఇంత ఉదాత్తమైన కథ తీసుకోవడమే సాహసం. తీసికొని బాధ్యతాయుతంగా ఇంతటి గౌరవప్రపత్తులతో దానిని గంభీర చిత్రంగా తెనిగించడం, పరిభాష ప్రకారం దుస్సాహసం. దీనిని ఇంతటి స్థాయిలో సాధించిన నిర్మాతలు, నాగమణి సూరిబాబు గారలు అభినందనీయులు. ★

ఉత్తమ చిత్రాలు నటులు

ఫిలిం ఫాన్స్ సంఘం ఎన్నిక

1959లో విడుదల అయిన దక్షిణ భారత చిత్రాలలో ఉత్తమ చిత్రాలను, ఉత్తమప్రమాణాలనూ ఎన్నిక చేయడానికై మద్రాసు చలనచిత్రాభిమానుల సంఘం, మద్రాసు ప్రిన్సిపాల్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ అలగిరిస్వామి అధ్యక్షులుగా నెలకొల్పిన ప్రత్యేక సంఘం తన నిర్ణయాలను ప్రకటించింది. వివరాలు:

ఉత్తమ చిత్రాలు: కల్యాణ పరిసు (తమిళం), భాగపిరివనై అనే మరో తమిళ చిత్రానికి ప్రత్యేక బహుమతి ఇస్తారు, మాయింటి మహాలక్ష్మి (తెలుగు), మహిషాసురమర్దిని (కన్నడ), చతురంగం (మలయాళం).

ఉత్తమ కథారచయితలు: శ్రీ ఎం. ఎస్. సోలైమలై (తమిళ చిత్రం భాగపిరివనైకు), శ్రీ సదాశివ బ్రహ్మం (ఇల్లరికం చిత్రానికి).

ఉత్తమ నటీనటులు: శ్రీయుతులు శివాజీ గణేశన్ (భాగపిరివినై) అక్కినేని నాగేశ్వరరావు (ఇల్లరికం) రాజకుమార్ (మహిషాసురమర్దిని) టి. ఎస్. ముత్తయ్య (చతురంగం—మలయాళం); శ్రీమతులు పద్మిని (తంగప్పదుమై) జమున (మాయింటి మహాలక్ష్మి), జానకి (కన్నడచిత్రం మహిషాసురమర్దిని), అంబిక (నాడోడిగళ్).

ఉత్తమ సహాయనటులు: శ్రీయుతులు టి. ఎస్. బాలయ్య (భాగపిరివినై), గుమ్మడి వెంకటేశ్వరరావు (జయభేరి), శ్రీమతులు: ఎ. ఆర్. విజయలక్ష్మి (కల్యాణ పరిసు), పి. శాంతకుమారి (జయభేరి).

ఉత్తమ హాస్యనటులు: శ్రీయుతులు కె. ఎ. తంగవేలు (మంజల్ మహిమై), రేలంగి వెంకటరామయ్య (మాంగల్య బలం).

కల్యాణపరిసు తీసిన శ్రీ సి. శ్రీధర్ ఉత్తమదర్శకుడుగానూ, ఆ చిత్రానికి సంగీతం సమకూర్చిన శ్రీ ఎ. ఎం. రాజా ఉత్తమసంగీతదర్శకుడుగానూ ఎన్నికయ్యారు.

'వీరపాండ్య కట్టబొమ్మన్' చిత్రానికి ఛాయాగ్రహణ దర్శకత్వం నిర్వహించిన శ్రీ డబ్ల్యు. ఆర్. సుబ్బారావును తమిళచిత్రాలలో ఉత్తమ ఛాయాగ్రహణ దర్శకుడుగా ఎన్నికచేశారు. ★

★ ఉత్తరాలు ★

(2-వ పేజీ తరువాయి)

యుక్తముగా ఉండగలదని తలుస్తాను.

రావిపల్లి వెంకటరావు, రావిపల్లి.

* * *

విద్యుచ్ఛక్తి కేంద్రాలు

ఆంధ్ర పత్రిక వారపత్రికలో ప్రకటించిన "మన విద్యుచ్ఛక్తి కేంద్రాలు" వ్యాసము చదివి చాలా సంతోషించాను. ఈ వ్యాసము వలన విద్యుచ్ఛక్తి కేంద్రాలలో పనిచేసే పనివారలకు, విద్యుచ్ఛక్తిని గూర్చి చదివే విద్యార్థులకు ఎన్నో విషయాలు తెలియగలవు. ఇకమీదట మీ వారపత్రికలో ఇట్లా విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగపడే వ్యాసాలు ప్రచురిస్తారని ఆశిస్తున్నాను.

జి. ఉమామహేశ్వరరావు (ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు), నిడదవోలు.

* * *

వారం వారం ఆంధ్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా తయారు అవుతూంది. చదవని వాళ్లు కూడా అడిగి చదువుతున్నారు. కొనని వారు కొంటున్నారు. యువకులకంటే పత్రిక స్త్రీలే ఎక్కువగా కొంటున్నారు. కారణం వనితా లోకం వ్యాసాలు, ఉత్తరాల శీర్షిక, సరళ సలహాలు బాగుంటున్నవి అని

మిస్ ఇందిరా, అమలాపురము.

* * *

వనితాలోకం

28 8 60 వారపత్రికలో ప్రచురింపబడిన శంకర సుజాత గారి సూటీపోటీ మాటల ఘాటూ గోటూ చాలా నిక్కమైనవి. ఈ సూటిమాటలు ప్రత్యక్షముగానో, పరోక్షముగానో ఎందరినో బాధపెట్టుచున్నవి. నా అనుభవంలో నేను సుతరాం సూటిపోటీలు పడలేక ఎంతో విరక్తి చెందడం కూడా జరుగుతోంది. ఈ వ్యాసాన్ని ఆయన తల్లిగారిచేత చదివించినప్పుడు ఆమె చాలా శ్రద్ధగా వ్యాసం చదివి సూటిపోటీగా తయారైతిని కూడా ఎన్నో అన్నారు.

'ఒక సోదరి'

* * *

యీ వారం వనితాలోకం వ్యాసం శంకర సుజాత గారి "సూటిపోటీ మాటల ఘాటూ గోటూ" చాలా బాగుంది. సూటిపోటీమాటలు అని మనస్సుకు బాధపెట్టే అమ్మలక్కలకు యీ వ్యాసం కనువిప్పు కలిగేలా చేస్తుంది. నా అనుభవంలో నాకు మా అమ్మగారిలాంటి వాళ్ళేకాక యీరోజుల్లో చిన్నవాళ్ళు, ముసలివాళ్ళుకూడా సూటిపోటీమాటలు విసురుతున్నారు. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే ఈ వ్యాసం అలాంటివాళ్ళకు గుణపాఠం నేర్పుతుంది.

వ్యాసం రాసిన సుజాత గార్కి ఈ ద్వారా నా ధాంక్సు!

బి. ముంతాజ్ బేగం
అమలాపురము.

* * *

సరళ సలహా సరళమే!

భలే చెప్పారండీ సరళ గారూ! విలువైన పెళ్ళిచూపుల సమయంలో వధూవరులు పరస్పరం చూసుకుంటున్నప్పుడు పరాయి వాళ్ళు వచ్చి వాళ్ళని తనిఖీ చేయడం ఎంత సబబు? అది మీ శైలి? మాకూ నచ్చలేదు!

ఇక పోతే, పరస్పరం మనోభావాలను తెలుసుకోటానికి అవకాశం కల్పించే విషయం అంటారా! అది ఇంతవరకు జరగనిది సనాతన సంప్రదాయ విరుద్ధం. కాని కాలాలు మారాయి కాబట్టి యికముందు మీ లాంటి వారి కృషి వలన జరిగితే సంతోషమే!

ఆ అవకాశం అవసరమా? కాదా? అనే విషయం చర్చిస్తే అనుకూలించే పక్షంలో అందితే అత్యవసరమే లేకుంటే అనవసరమే! (అందని పండ్లు పుల్లనివి). వధూవరులు నూతనభావాలు, ఉన్నత ఆశయాలు, విశాల హృదయాలు, అభ్యుదయపు భావాలు, ఆధునిక ఆదర్శాలు కలవారైతే వారి తల్లిదండ్రులు అనుమతించరు అంటున్న, కలికాలపు పోకడలు. సహజప్రణయాగారం, తెలిసినవారైతే, వారి కుటుంబం నిత్యకల్యాణం పచ్చతోరణంగా వుండాలంటే, ఆ అవకాశాన్ని ఆధునిక ఆచారంగా అమలు జరపడం అవసరమే! అది నాకు సమ్మతమే!

ఎద్దనపూడి సామ్రాజ్యలక్ష్మి,
పల్నపటు.

సినిమా బ్యాలట్

ముఖ్య గమనిక

మహాకవి కాళిదాసు, సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి చిత్రాలు రెండింటి విడుదల వాయిదాపడింది. అవి ఈ గడిలోగా (28 వ తేదీ) విడుదల కాకుంటేగనక కాబట్టి ఫలం బ్యాలట్ లో వాటిని చేర్చడం జరగదు. పాఠకులు ఈ విషయం గమనించి ఆ రెండు చిత్రాలకూ ఓట్లు వేయవద్దని కోరుతున్నాము.

చిత్రాల జాబితాలో 'బండరాముడు' అనే చిత్రానికి సంగీత దర్శకుడు పెండ్యాల అని పడింది. అది పొరపాటు, ఆ చిత్రానికి సంగీతం సమకూర్చినవారు ఎస్. దక్షిణామూర్తి అని గ్రహించ ప్రార్థన.

సామాన్యుడి చావకథ

రూములు చేరుకుంటావ్. తెల్లారితే భువనా ర్థం.

శ్రీ ఈ రకరకాల మనుష్యులు నీకు తగలటం కన్నా స్వార్థం కన్పిస్తూ కపట నవ్వులు నవ్వుతూ వాళ్ళ వాళ్ళ పనులు పూర్తిచేసుకోవడం. అవసరం ఉందనో, ఉంటుంది ముందుకనో నీవంటే యిష్టంలేని వాళ్ళుకూడ ముఖప్రీతి సంభాషణలు మొదలు పెట్టడం మనుష్యులని అవసరార్థం ఉపయోగించుకోడం మొదలుగాగల యీ ప్రపంచంలో ఉంటేవాడికంటే ఊడినవాడే ధన్యుడనే ఉద్దేశంతో—

కమల.

మహారాజశ్రీ శేఖరం గారికి

మీరు పాఠకుల మాపించిన ఆదరాభిమానాలకి నేను కృతజ్ఞత చూపకుండానే వెళ్ళిపోతున్నందుకు మన్నించండి. నా మనస్సెప్పుడూ మీపట్ల కృతజ్ఞతతో నిండి ఉంటేది.

కమలాకరం.

* * *

శ్రీ శేషశాస్త్రి గారికి,

మీరు స్తోత్రపాఠాలు, వ్యాకరణాలు కంఠ మెందరికో నన్నీ నూరిపోస్తూనుంటారు. మహాకిగుండు పేల్చినా 90 ఏళ్ళ వరకు బ్రతకన్నారు. ఇరవై అయిదో ఏటనే మహాకి గుండు ఆఖర్లోనే నేను చనిపోతున్నాను.

కమలాకరరావు.

* * *

ఈ ఉత్తరాలన్నీ కవర్లలో పెట్టి ఎడ్రసులురాసి పోస్టుడబ్బాలో వేసి హోటలుకు పోయి భోజనంచేసి తిరిగి రూముకు చేరుకున్నాడు కమలాకరం. పెట్టెతీసి తెల్లటి పొంటూ షరూ తీశాడు. చక్కగాటక్ చేసి బయలుదేరాడు. ఇంక ఈ కథలో కొంత మొగిల్లు మొదలైన పేచీ లేవు.

వీధిలో వీళ్ళదగ్గరగా గిలబడ్డ కమలాకరం గారికి వెనకోతల పాము బుసలాంటిది వినబడింది. వెనుదిరిగిచూస్తే శంకరంగాడు నవ్వుతున్నాడు.

'ఏం యిలా వచ్చావ్"

"ఏడిశావ్ ఇంటికి పద"

"అసలేం జరిగింది"

"ఇంకో తమాషాలు చేస్తావు. నీకేం తెలుసు! ఇక్కడే వచ్చి మనుష్యుల్ని చంపడానికి"

"ఇవంతా నీకెలా తెలుసు"

"ఎలా తెలిసిందేమిటి. పిచ్చి వెధవ్వి! నీకు చావడంకూడా చేతగాదు. నీ ఉత్తరాల చిత్రపటాల్ని అక్కడే ఉంచేవ్. అసలు ఎప్పుడూ ఎవరికి ఉత్తరాలు రాయని వాడివి, అందులో సాయంత్రం యింటిదగ్గర ఉండని వాడివి ఏం చేస్తున్నట్టా అని అప్పుడే అనుకున్నాను. పద పద."


"అరెరె! మరెలాగిప్పుడు. ఉత్తరాలన్నీ పోస్టుచేసేశాను"

"ఉత్తరాలన్నీ పోస్టుచేస్తే చావాలని ఉందిట్రా. ఆ చావేదో రేపు పోస్టుడబ్బా దగ్గరవాళ్ళు పొద్దుటే ఏడున్నరకి టపా తీసే వేళ—"

మర్నాడు సాయంత్రానికి కమలాకరం తండ్రి రావడం, వాడిచేత ఓ నెల్రోజులు సెలవు పెట్టించి వాణ్ణి తీసుకుపోవడం జరిగింది. మరో పదిహేనురోజులకి శాస్త్రికొకటీ శంకరంగాడికొకటి కమలాకరం దగ్గరనుంచి ఉత్తరాలొచ్చాయి.

"దట్స్ గ్రాండ్!" అంటూ మొదలైన ఆ ఉత్తరాలతో పాటు కమలాకరం పెళ్ళి ఆహ్వాన పత్రికలు జతపరచి ఉన్నాయి. ★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 22



అడ్డం :

1. ఇది పూర్తిచేయ్యటమే సులభం.
2. చివర మొదట చివర కలిగిన అప్సరస
4. గాలి మా చప్పుడు.
6. కదలక మతము వేణువుని పూర్చున్న జలచరం.
7. నిత్యాగాజు.
8. ఆమ్రేడితమైన తమకము.
9. కానులి పింఛం చివరలో ముడి పడ్యంది.
10. తలక్రిందులుగా పడిన ముద్ర.
11. ఇక కనుడు అని చెప్పిన సూర్యాస్త.
12. మోసగాడు చిక్కుపడ్డాడు.
14. సంతోషించిన స్త్రీ.
15. ఒక్కొక్క సారి వరుసగా త్రిప్పితే కొంచెం దక్కుతుంది.

నిలువు

1. రహారవి.
3. పొట్టలో చుక్క పడకుండా ఉంటే కొంత డబ్బు దక్కుతుంది.
5. ఒక రాజమాత, శివుడు కలిసి విష్ణుమూర్తి.
6. పొలంలో పీకివేయవలసినది.
11. ఇసుకలో ఒక అక్షరం తలకలిపితే ఒక లోహం వస్తుంది.
13. పందిరిపై పువ్వులలో శత్రువుదాక్కున్నాడు! ★

గతవారం గొలుసు కట్టుకు

జవాబులు

1. మిళిత 2. తోలుచు 3. డోలు 4. గాండీవము 5. గా 6. విను 7 శ్రమ 8. కెలు 9. నన 10. వనఫలము 11. తినయు 12. జీవనది 13. గిడ్డ 14 వగ 15 తినవని 16. నిల్లు 17. దానవుడు 18. సైగము 19. పరదా 20. పడి 21. నన్నయ.

ఈమాటలతో ఏర్పడిన పద్యం విరాట పర్వం, చతుర్థాశ్వాసము లోనిది.

తొలుత నీవు నన్ను డిగిన దొడ్డవిల్లు
గాండీవము ఫల్గునుని కేదు గడియుసరియు
సమరమున దేవదానవ సమితి సైన
గెలువ శ్రమము దానివలన నతడు"

రాజధాని కబుర్లు

(4-వ పేజీ తరువాయి)

సర్వే వహమానేకానికి, వీరంతా ఎలా ఉంటారో చూడాలి.

'మధ్యలో మనదో మాట'

ప్రఖ్యాతాంగ్ల వ్యాసకర్త శ్రీ ఈ. వి. లూకాస్. "మంకీస్ పా" అనే నాటిక వ్రాశారా? ఇదో ప్రశ్న. రవీంద్రుడు వ్యాపింపజేసిన సాంస్కృతిక భావాలకు కాని, ఆంధ్రుల సంస్కృతికి కాని వేళ్ళు అమెరికన్ జీవిత విధానంలో ఉన్నాయా? ఇది మరో ప్రశ్న. ఈ ప్రశ్నలు ఈ వారం రాజధానిలో ఉద్భవించాయి. వచ్చేవారం పరిశీలించాలి.

అనర్థ లేఖావళి

స్వామి అనర్థానందులు ఇలా వ్రాస్తున్నారు:

"ప్రవీణునికి: ఆశీర్వచనములు. మీరు వ్రాసిన లేఖల ప్రచురింప జేసినందుకు మేమెంతయు కృతజ్ఞులము. పూర్వాశ్రమమున పత్రికా రచయితలమైన మాకు కూడ పత్రికా ముఖమున మా నామము తిలకింపుట వలన మేము పులకించెడిని. కాని సన్యాసుల మగు మాకు నీ భౌతిక ప్రపంచముతో బంధములుండుట తగదు. అనతి కాలములోనే మా లేఖినిని దాచిపెట్టి, లేఖలు వ్రాయుట మానుకొందుము.

"సాధుజనులమగు మేము బాటల వెంబడి తిరిగి బిచ్చమెత్తుకొని జీవించుటకు యోగ్యత కలదు. అడవులబడి కందమూల ఫలములతో తృప్తి పొందుటకును అర్హత కలదు. కాని మా మధ్యప్రదేశమును; రాజధానివాసుల గుర దృష్టిమేయనుము; ఈ రెండును ఒకేసారి చేయుటకు వీలు కలిగినది. రాజధానియందు బిచ్చగాళ్ళ ధర లెక్కువాయెనే. సాధుల బిచ్చ మడిగి, మేమును వారితో పాటు గడకలుచు చున్నాము. రహ్రిముఖ పశువులు కొన్ని ప్రాంతముల గడ్డికై అలచుచున్న పటుగదా?

"మేమీ వారం బిచ్చమునకై పోవ, అది పనిపై తిరుగాడెడి ...ంసారులు కొంద రక్షించిరి. పూర్వాశ్రమపు వాసనలు పోలేదుగా మేమును. బిచ్చము మాని పరిశోధన ప్రారంభించితిమి. అబీద్ బస్సు స్టాండువద్ద నిలబడ్డ ప్రయాణీకులెందరో, కట్టడ స్థిరనివాస మేర్పరచుకొన్న బిచ్చగాండ్రు అబీద్ ప్రాంతమునందే గాదు; నగరమున గరీబుల కన్న భయంకరముగా చున్నారనిపించెడిని. భిక్షకులందరును గరీబులు కారు గదా? ప్రభుత్వమున విన్నపములున్నవి; ఏ భిక్షుకు మన నగరమును శోభాయమానము జేయు కోర్కె లేదా?

"మా శిష్యులు విచారించుచున్నారు; త్యాగలో సమాలోచి సంఘములు యాచక గృహములు స్థాపింతురని, ప్రభుత్వము సహాయము జేయునని. అది యెన్నడో? ప్రభుత్వాధికారులు తెలిందరున్నారు; కారులలో నిటు నటు తిరిగెదరు. బస్సుస్టాండుల వద్ద నిరంతరము నిలబడి ప్రయాణీకులను బాధించు వీరికి ఉపాధి కల్పింప జాలరన్నారా? అబీద్ ప్రాంతమున గల రక్షక భటాధికారులు నిద్రమేల్కొనరా? ఈ సమస్యను సంవత్సరముల తరబడి పరిష్కరింపకుండుట యన్యాయమని యేల గ్రహింపరధికారులు? తాత్కాలిక పరిష్కార మార్గములైనను గానని దుర్భాగ్యస్థితి యందున్నదా ప్రభుత్వము?" ★

సవరణ

28-8-60 సంచికలో "ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కేంద్రాలు" వ్రాసిన వారు వి. సూర్యనారాయణమూర్తి అని సవరింప ప్రార్థన.

చప్పున చెప్పుకోండి!

1. ద్వీపం. (2) లూయీ 14 చక్రవర్తికి మంత్రి (3) ఒక ఉద్యమం (4) బసవపురాణం, బసవోదాహరణం, పండితారాధ్య చరిత్ర; ఈ మూడూనూ (5) బ్రహ్మ. (6) ఫిలిప్పైన్స్ రాజధాని.

Printed and Published for NageswaraRao Estates Private Ltd, by S. Radha Krishna at The Andhra Patrika Press, 8 & 7 Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad